# త్వరిత గతిన స్కాలర్‌షిప్‌లు అందేలా చొరవ చూపాలి

-టెలీ కాన్ఫరెన్స్‌లో గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీ శరత్



8వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శుక్రవారం 31, జనవరి 2025 16 పేజీలు



# సిగ్గు..సిగ్గు

## పాత్రికేయ రంగానికే కళంకం



-ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడి ముసుగులో గంజాయి స్మగ్లింగ్

-కన్నెర్ర చేసిన జర్నలిస్టు సంఘాలు

-ప్రెస్‌క్లబ్ నుంచి బహిష్కరించిన సభ్యులు

16వ పేజీలో...

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

జర్నలిజం అంటే ఒక నిబద్ధత, ఒక హుందాతనం, ఒక నిక్కచ్చి, కుటుంబాలను సైతం పక్కన పెట్టి సమయపాలన లేకుండా అలుపెరగని పోరాటం చేసే శ్రమజీవులు అంటూ ప్రజలు కొనియాడుతుంటారు. అదేవిధంగా జర్నలిజం అంటే సమాభివృద్ధికి నాలుగవ స్థంభంలా అభివర్ణిస్తారు. అటువంటి రంగాన్ని కొందరు అక్రమార్కులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఎంచుకుని అడ్డదార్లు తొక్కతూ తమ పత్రికలు, జర్నలిస్టుల పరువును పణంగా పెడుతున్నారడానికి నిలువెత్తు నిదర్శనం ఈ చేదు ఘటన. ఇరువురు ప్రబుద్ధులు జర్నలిజాన్ని అడ్డం పెట్టుకుని అక్రమాలకు తెరలేపారు. ఇరువురిలో ఒక సభ్యుడు పేరుపొందిన ప్రెస్‌క్లబ్‌కు అధ్యక్షుడిగా సైతం ఎదిగాడు. కానీ అతని వంకర బుద్ధి మారకపోవడంతో మొత్తం పాత్రికేయ లోకమే సిగ్గు పడేలా చేశారు. వివరాలలోకి వెళితే ... బూర్గంపహాడ్ మండలంలో ప్రముఖ పెస్‌క్లబ్‌కు అధ్యక్షుడి హోదాలో ఉన్న ఒక వ్యక్తి గురువారం ఉదయం కారులో గంజాయి తరలిస్తూ హైద్రాబాద్‌లోని నార్కోటిక్స్ శాఖ అధికారులకు భద్రాచలం పట్టణంలోని గోదావరి బ్రిడ్జి వద్ద గల అంతరాష్ట్ర చెక్‌పోస్టు వద్ద పట్టుబడ్డ సంఘటన మండలంలో కలకలం రేపింది.

# పతనమవుతున్న.. మిర్చి ధరలు



ఆందోళనలో మిర్చి రైతులు

మార్కెట్‌కు పోటెత్తిన ఎర్ర బంగారం

2వ పేజీలో...

మిర్చి రైతుల పరిస్థితి ఈ సంవత్సరం కొనబోతే కొరివి అమ్మబోతే అడవి అన్న చందంగా తయారైంది. చీడపీడలు కల్తీ విత్తనాల దెబ్బకు కొన్ని ప్రాంతాల్లో మిర్చి దిగుబడులు కూడా తగ్గాయి. దానికి తోడు మార్కెట్లో మిర్చి ధర 9 వేల నుంచి 14 వేల మధ్యనే కొనుగోళ్లు జరుగుతుండడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిర్చి పంట చేతికి రాకముందు దాదాపు 17వేల నుంచి 25 వేల వరకు పలికింది. ఆ సమయంలో రైతుల వద్ద మిర్చి లేదు బడా రైతులు కొంతమంది ఏసీ గోడౌన్ లో స్టాక్ పెట్టుకున్న కొంతమందికి మాత్రమే ఆధార లభించింది. అప్పట్లో బడా వ్యాపారులు మిర్చిని అంతకుముందు తక్కువ ధరలకు కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకొని ఆ సమయంలో అమ్ముకున్న వారికి భారీ లాభాలు వచ్చాయి. అదే ధరలు దాదాపు కొనసాగుతాయని ఆశతో ఎక్కువ విస్తీర్ణంలో మిర్చి పంట సాగు చేస్తున్న రైతులకు మాత్రం ఇప్పుడు ఆ ధరలో సగం కూడా లభించడం లేదు. రైతులకు గిట్టుబాటు ధరల లభించే విధంగా

ఖమ్మం ప్రభాతవార్త, ప్రత్యేక ప్రతినిధి

మిర్చి ధరలు రోజురోజుకూ పతనమవుతున్నాయి. ఇటీవల క్వింటా ఎండుమిర్చి ధర 16000 లేదా 15000, అలా పలుకుతుంది. కాగా గురువారం ఎండుమిర్చి నంబర్ వన్ క్వాలిటీ ధర క్వింటా 14 వేలకు పడిపోయింది. ఇది నంబర్ వన్ జండా పాటలో గరిష్టంగా పలికిన ధర. ఆ తరువాత 12 వేల నుంచి చివరకు తొమ్మిది, ఎనిమిది వేలకు కూడా మిర్చి వ్యాపారులు, కొనుగోలుకు సిద్ధం కావడం మిర్చి రైతులకు ఆందోళన కలిగించింది. ఇది ఇలా ఉంటే గురువారం ఖమ్మం మార్కెట్ కు దాదాపు 50 వేల బస్తాల మిర్చి పోటెత్తింది. పంట అధిక స్థాయిలో మార్కెట్‌కు వచ్చిన ప్రతి సందర్భంలోనూ హఠాత్తుగా ధరలు తగ్గిపోవడం రైతులకు శాపంగా మారింది. ధరలు తగ్గటం పెరగడం వెనుక అనేక కారణాలు ఉండొచ్చు కానీ తగ్గినప్పుడు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పెట్టుబడులు కూడా రావడం లేదంటూ వాపోతున్నారు.

# పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఖమ్మం టూరిజంకు బ్రాండింగ్ వచ్చేలా నూతన లోగో, ట్యాగ్ లైన్ తయారి
- జమలాపురం వద్ద అటవీ పార్క్ కాటేజ పనులు పూర్తి చేయాలి
- పాలేరు లేక్ వద్ద పర్యాటకులు పెరిగేలా చర్యలు చేపట్టాలి
- పర్యాటక ప్రదేశాల అభివృద్ధిపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, జనవరి 30, ప్రభాతవార్త :

జిల్లాలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో



2వ పేజీలో...

# ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి

- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

కొత్తగూడెం క్రైం, జనవరి 30 – ప్రభాతవార్త:

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రకాశం స్టేడియంలో వాహనదారులకు అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ సూచనలతో సబ్ డివిజన్ పోలీసులు



3వ పేజీలో...

# పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లాలోని పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై సంబంధిత అధికారులతో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి సమీక్షించారు.నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు లేక్, ఖమ్మం ఖిల్లా, పులిగుండాల ప్రాజెక్ట్, వెలుగుమట్ల అర్బన్ పార్క్ వంటి పలు పర్యాటక ప్రాంతాల అభివృద్ధి ప్రణాళికల గురించి, ఎకో టూరిజంపై సమీక్షలో సుదీర్ఘంగా చర్చించారు. జిల్లాలోని పలు పర్యాటక ప్రాంతాల వద్ద తలపెట్టిన అభివృద్ధి పనులు, ప్రస్తుత స్థితిగతులను వివరిస్తూ జిల్లా అటవీ అధికారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. పర్యాటకంగా జిల్లా అభివృద్ధికి, ప్రత్యేకంగా ఖమ్మం జిల్లాలో ఎకో టూరిజం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు.వెలుగుమట్ల అర్బన్ పార్క్ వద్ద 40 ఫీట్ల రోడ్డు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. పార్కింగ్ ఏరియా ఉండాలని, లోపల ఎటువంటి ప్లాస్టిక్ అనుమతించడానికి వీలులేదని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను ప్లాస్టిక్ ఫ్రీ చేయాలని, లోపల క్యాంటీన్ లో కూడా ప్లాస్టిక్ ఉండవద్దని అన్నారు. వెలుగు మట్ల అర్బన్ పార్క్ లో చిన్న పిల్లల ప్లే ఏరియా, బోటింగ్ ఏరియా అభివృద్ధికి చర్యలు చేపట్టాలని అన్నారు. పార్క్ లోపల రోడ్డు నిర్మాణం చేయాలని అన్నారు. పులిగొండలో క్యాంప్ సైట్ క్రియేట్ చేసుకునే విధంగా పనులు పూర్తి చేసి ఏకో టూరిజం ట్రిప్ నిర్వహించాలని కలెక్టర్ అన్నారు.వెలుగుమట్ల అర్బన్ పార్క్, పులిగొండ పర్యాటక ప్రాంతాల వద్ద సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, వీటికి వచ్చే మార్గాలను వివరిస్తూ కూడా బోర్డులు ఏర్పాటు చేయాలని, విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ఖమ్మం జిల్లా పర్యాటక ప్రాంతాలు, ఎకో టూరిజం కు బ్రాండింగ్ వచ్చేలా నూతన లోగో, ట్యాగ్ లైన్ తయారు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జమలాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద అటవీ పార్క్, కాటేజీ అభివృద్ధి పనులు డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.పాలేరు లేక్ వద్ద పిక్నిక్ స్పాట్ అభివృద్ధి చేయాలని, ఇక్కడ ప్రజలు అధికంగా వచ్చేలా జాతీయ రహదారి దగ్గర ప్రచార హోర్డింగులు ఏర్పాటు కావాలని అన్నారు. పాలేరు లేక్ వద్ద బోటింగ్, క్యాంటీన్, పిక్నిక్ స్పాట్, పిల్లలు ఆడుకునేందుకు ప్లే ఏరియా, బర్డ్ వాచింగ్ సౌకర్యం సిద్ధం చేయాలని, దీని నిర్వహణకు పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. ప్రతి పర్యాటక ప్రాంతం వద్ద టాయిలెట్స్ శుభ్రంగా మెయింటేన్ చేయాలని అన్నారు. పురావస్తు శాఖ పరిధిలో ప్రదేశాలు శుభ్రంగా ఉంచుకోవాలని, అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలని, సెల్ఫీ పాయింట్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఖమ్మం ఖిల్లా వద్ద రోప్ వే నిర్మాణ పనులకు ప్రజలతో చర్చించి, చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రోప్ వే కు 500 కిలోమీటర్ల దూరంలో పార్కింగ్ ఏరియాను గుర్తించాలని అన్నారు.ఖమ్మం ఖిల్లా వద్ద పురావస్తు శాఖ సమన్వయంతో ముందుగా అవసరమైన మరమత్తులు చేపట్టి పర్యాటకులను ఆకర్షించాలని, స్కూల్ విద్యార్థులు, జర్నలిస్టులు, జిల్లా అధికారులతో ఖిల్లాకు హిస్టరీ వాక్ ప్లాన్ చేసుకోవాలని, జాఫర్ బావి వద్ద మార్చి నెలలో సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించేలా ప్లాన్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్వో సన్యాసయ్య, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, టూరిజం జిల్లా అధికారి సుమన్ చక్రవర్తి, ఇరిగేషన్, దేవాదాయ, అటవీ, రెవిన్యూ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# సిగ్గు సిగ్గు

(మొదటి పేజీ తరువాయి..)

గురువారం ఉదయం భద్రాచలంలోని అంతరాష్ట్ర చెక్‌పోస్టు వద్ద వాహన తనిఖీలు నిర్వహించగా ఏపీ 37బీయూ 5216 అనే నెంబర్ గల హుండాయ్ గ్రాండ్ ఐటెం ఆస్తా కారు అనుమానాస్పదంగా కనిపించగా, తనిఖీ చేశారు. అందులో గంజాయి ఉండటాన్ని గమనించి వాహనాన్ని, అందులోని ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన గంజాయి 81.950 కేజీల ఉందని నిర్ధారించారు. కారులో ఉన్న వ్యక్తులను విచారించగా ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లాకు చెందిన మడవి నంద, భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని బూర్గంపహాడ్ మండలం సోంపల్లి గ్రామానికి చెందిన పండగ వెంకటేశ్వర్లు (వృత్తి : తెలంగాణ కేసరి పత్రిక రిపోర్టర్), బూర్గంపహాడ్ మండలం సోంపల్లి గ్రామానికి చెందిన పండుగ రాములు (వృత్తి : సూర్య పత్రిక రిపోర్టర్)లుగా విచారణలో తేలిందని వెల్లడించారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.20,25,000లు ఉంటుందని నిర్ధారించారు. పట్టుబడిన గంజాయిని, వ్యక్తులను తదుపరి విచారణ నిమిత్తం భద్రాచలం పట్టణ పోలీసు స్టేషన్‌లో అప్పగించడం జరిగిందని నార్కోటిక్స్ అధికారులు తెలియజేశారు.

ఈ ఘటనతో బూర్గంపహాడ్ మండలానికి చెందిన జర్నలిస్టులే కాకుండా భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని జర్నలిస్టులందరూ విస్మయానికి గురయ్యారు. ఎలాంటి రంగంలో ఉండి ఎలాంటి పనులు చేస్తున్నారని నిప్పులు చెరిగారు. ఇటువంటి వారికి సరైన బుద్ది చెప్పాలని పోలీసు శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా నిందితులు ఉన్న ప్రెస్‌క్లబ్ నుంచి ప్రెస్‌సభ్యులు బహిష్కరించారు.

# నగరంలో దంపతుల ఆత్మ హత్యాయత్నం

**భర్త అక్కడికక్కడే మృతి**

**భార్య ఆసుపత్రిలో చికిత్స**

**కుటుంబంలో గొడవలే కారణం?**

క్రైమ్ ఖమ్మం జనవరి 30 ప్రభాతవార్త

నగరంలోని ఓ ప్రైవేటు జూనియర్ కళాశాలలో లెక్చరర్గా పనిచేస్తున్న రాజరత్నం దంపతులు గురువారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని నేతాజీ నగర్ లో ఈ సంఘటన చోటుచేసుకుంది భార్యాభర్తల ఘర్షణ నేపథ్యంలో భర్త రాజరత్నం వారు నివసిస్తున్న ఇంట్లోని ఫ్యాన్ కు ఉరివేసుకొని మృతి చెందాడు భర్త మృతుని తట్టుకోలేక భార్య భద్రాజి కూడా ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది ఇంట్లో ఇరువురికి జరిగిన ఘర్షణ నేపధ్యంలో భార్య పిల్లలను ఇంటి నుండి తీసుకొని లకారం ట్యాంక్‌బండ్ వైపు వెళ్లినట్లు సమాచారం ఆ సమయంలో ఇంట్లో ఒక్కడే ఉన్న భర్త రాజరత్నం ఉరి వేసుకుని ఈ ఘాతకానికి పాల్పడినట్లు తెలుస్తుంది కొద్దిసేపటి తర్వాత ఇల్లు చేరుకున్న భార్య ఇంట్లోనికి వెళ్లి భర్త ఉరివేసుకొని వేలాడుతున్న పరిస్థితిని చూసిన ఆమె కూడా ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించింది చుట్టుపక్కల వారు తలుపులు పగలగొట్టి భార్యను సమీపంలోని ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం ఈ ఘటన గల కారణాలు పరిశీలిస్తే కుటుంబ తగాదాల కారణమని తెలుస్తుంది ఈ ఘటనపై పోలీసులకు ఎలాంటి సమాచారం ఫిర్యాదు కానీ అందలేదని తెలిసింది

# పతనమవుతున్న మిర్చి ధరలు...!

(మొదటి పేజీ తరువాయి..)



చర్యలు తీసుకునేందుకు ధరల స్థిరీకరణకు సంబంధించి ప్రభుత్వాలు ఏ రకమైన కార్యాచరణ తీసుకోవడం లేదని రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి. లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి మిర్చి పండించిన రైతులు ప్రస్తుత ధరల్లో కనీస పెట్టుబడుల కు సరిపడ సొమ్ములు రావడం లేదని ఆవేదన చెందుతున్నారు. ధరలు తక్కువగా ఉన్నప్పుడు రైతులు మిర్చిని వెంటనే అమ్ముకోకుండా స్టాక్ పెట్టుకోవాలని అందుకు అవసరమైన గోడౌన్లో సౌకర్యం ఏర్పాటు చేశామని ప్రభుత్వం సూచన చేస్తున్నప్పటికీ, అప్పులు చేసి వ్యవసాయం చేసిన రైతులు మాత్రం పంటను స్టాకు చేసుకునేందుకు అవకాశం లేక అలువ సులువులకు తమ సరుకును అమ్ముకోక తప్పడం లేదని అంటున్నారు. గురువారం మార్కెట్లో కుప్పలు తెప్పలుగా మిర్చి బస్తాలు కనిపించాయి దాదాపు 50 వేల బస్తాలు మార్కెట్కు వచ్చినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు. రైతుల పంటలకు ధరల స్థిరీకరణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# డయల్ 100 ద్వారా వచ్చే ఫిర్యాదులపై వేగంగా స్పందించాలి

**ఆర్గనైజేషన్ మరియు హోంగార్డ్స్ అడిషనల్ డీజీపీ స్వాతి లాక్రా**





వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త:

డయల్ 100 నుండి వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకోవాలని ఆర్గనైజేషన్ మరియు హోంగార్డ్స్ అడిషనల్ డీజీపీ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ తనిఖీకై గురువారం ఉదయం పోలీస్ అతిధి గృహానికి చేరుకున్న అడిషనల్ డీజీపీకి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పుష్పాగుచ్చాలు అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు గౌరవవందనం చేసారు. ఈ తనిఖీలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన పోలీస్ అధికారులతో సమావేశమయిన అడిషనల్ డీజీపీ ముందుగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ విభాగం పనీతీరును,శాంతి భద్రత నియంత్రణలో భాగంగా తీసుకుంటున్న ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అడిషనల్ డీజీపీ వివరించారు. ఈ సందర్బంగా పోలీస్ డీజీపీ మాట్లాడుతూ మహిళలకు సంబంధించి ఫిర్యాదులకు అధిక ప్రధాన్యత ఇవ్వాల్సి వుంటుందని. మహిళ రక్షణకై ఏర్పాటుయిన షీ టీం పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, షీ టీంలో ఇచ్చే ఫిర్యాదుల విషయం అధికారులు సున్నితం వ్యవహారించాల్సి వుంటుందని. బాధితులకు న్యాయం కల్పించడంతో పాటు నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, సైబర్ నేరాలకు సంబంధించి వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు తప్పక కేసు నమోదు చేయాలని, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, స్టేషన్ అధికారులకు భరోసా కేంద్రం పనితీరు తెలిసే విధంగా భరోసా కేంద్రాన్ని సందర్శించి కేంద్రం కార్యాకలపాలను తెలుసుకోవాలని, ప్రధానంగా విద్యార్థుల్లో ట్రాఫిక్, మత్తుపదార్థాలు , సైబర్ నేరాలు, ర్యాగింగ్‌పై అవగాహన కల్పించేందుకు ప్రతి కళాశాల్లో సేఫ్టీ వుమెన్, యాంటీ డ్రగ్స్, సేఫ్టీ ట్రాఫిక్, యాంటీ ర్యాగింగ్ క్లబ్స్‌ను ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని, వీటిపై పోలీసు జాగృతి కళాబృందం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించే విధంగా సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించాలని, బాలకార్మికుల వ్యవస్థ నిర్మూలకోసం నిరంతరం తనిఖీలు కొనసాగించాలని అడిషనల్ డీజీపీ తెలిపారు. అనంతరం కమిషనరేట్ కార్యాలయములోని డాగ్ స్క్వాడ్, ఆర్మ్‌డ్ రిజర్వ్‌లోని ఆయుధగారంతో పాటు నూతనంగా నిర్మిస్తున్న కమిషనరేట్ భవనాన్ని పరిశీలిం చారు. ఈ కార్యక్రమములో డిసిపిలు షేక్ సలీమా, రవీందర్, రాజామహేంద్రనాయక్, ఏ.ఎస్పీలు చేతన్, మనాన్ భట్, అదనపు డిసిపిలు రవి, సురేష్‌కుమార్‌తో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి

## - సుమారు 2 వేల మందితో అవగాహన సదస్సు

కొత్తగూడెం క్రైం, - (ప్రభాతవార్త): జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో రాష్ట్రంలోనే ఇప్పటి వరకు ఎక్కడా నిర్వహించని విధంగా వాహనదారులకు అతిపెద్ద అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది, తొలిసారిగా స్టేజీపై ఎల్ఈడీ స్క్రీన్ను ఏర్పాటు చేసి వచ్చిన ఆటో డ్రైవర్లు, ప్రజలు, విద్యార్థులకు పూర్తిస్థాయిలో వివరణాత్మకంగా అవగాహన









కల్పించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పి రెహామాన్ సూచనలతో సబ్ డివిజన్ పోలీసులు వాహనదారులకు, విద్యార్థినీ, విద్యార్థులకు ముఖ్యంగా ఆటోడ్రైవర్లకు జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా భారీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సుమారు 2000 మందికి పైగా పాల్గొన్నారు. ఎస్పీతో పాటు కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ఇల్లందు డిఎస్పీ చంద్రభాను, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, కొత్తగూడెం మున్సిపల్ కమీషనర్ శేషాంజనేయ స్వామి, జిల్లా రవాణాధికారి వెంకట రమణలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ... ఇంత మందిని ఒకే వేదిక వద్ద చూడటం చాలా సంతోషంగా ఉందని, రాష్ట్రంలో ఇప్పటి వరకు ఏ జిల్లాలో కూడా ఇలాంటి పెద్ద కార్యక్రమం నిర్వహించలేదని అన్నారు. అందరినీ ఒకే వేదిక వద్దకు తీసుకొచ్చేందుకు కష్టపడిన పోలీసులు, ట్రాఫిక్ పోలీసులను ఆయన సభాముఖంగా అభినందించారు. భారీగా ఆటోలతో ప్రకాశం స్టేడియంకు తరలి రావడంతో స్టేడియం మొత్తం నిండిపోయింది. ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ముందుగా విద్యార్థులతో కలిసి అక్కడ రోడ్డు భద్రతా నియమాలను సూచిస్తూ ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం ద్వారా దేశంలో నిత్యం రోడ్డు ప్రమాదాలు సంభవించి చాలామంది తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. వాహనదారులందరూ హెల్మెట్, సీట్ బెల్ట్ లు ధరించి వాహనాలను నడపాలని కోరారు. ర్యాష్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం, ఓవర్ లోడ్, రాంగ్ రూట్లో ప్రయాణించడం లాంటి తప్పిదాలతో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 500కు పైగా ఆటో డ్రైవర్లు తమ వాహనాలతో సహ హాజరయ్యారు. ఆటో డ్రైవర్ సోదరులు కూడా ఖాకీ యూనిఫామ్ ధరించి ఈ కార్యక్రమానికి హాజరవడంతో ప్రకాశం స్టేడియం ప్రాంగణమంతా ఖాకీమయమైందని అన్నారు. ఆటోలు నడుపుకుంటూ జీవనం సాగించే ప్రతి ఒక్కరూ కూడా ప్రభుత్వ ఇన్సూరెన్స్ పథకాలను ఉపయోగించుకోవాలని సూచించారు. పోలీస్ శాఖతో పాటు ప్రజలతో నిరంతరం ప్రత్యక్షంగా సంబంధం కలిగి ఉండేది ఆటో డ్రైవర్లు మాత్రమే అని అన్నారు. పోలీసులు సూచించిన నియమాలను పాటించి ఆటో డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు మరియు అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించి బాధ్యత గల పౌరులుగా కూడా మెలగాలని కోరారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా ఎనిమిది వేల ఆటోలకు సంబంధించి పోలీస్ శాఖ తరపున తయారుచేసిన స్టిక్కర్లను ఎస్పీ ఆవిష్కరించారు. ఆటో డ్రైవర్ల అందరూ కూడా తమ సమాచారంతో కూడిన స్టిక్కర్లను కచ్చితంగా అమర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం, జిల్లా పౌరసంబంధాల శాఖ కళాకారుల చేత ట్రాఫిక్ అవగాహనపై పాటల రూపంలో సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేసిన కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ట్రాఫిక్ ఎస్ఐలు నరేష్, మదార్, పట్టణ సీఐలు కరుణాకర్, రమేష్, శివ ప్రసాద్, జూలూరుపాడు సీఐ ఇంద్రసేనారెడ్డి లను శాలువాలతో ఎస్పీ సత్కరించారు.

# జాతరకు ముస్తాబవుతున్న సత్తెమ్మ తల్లి ఆలయం

## చైర్మన్ అప్పారావు ఆధ్వర్యంలో జోరుగా పనులు..

సత్తుపల్లి జనవరి 30 ప్రభాత వా ర్త: సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామ సమీపంలో ఏం చేసి ఉన్న శ్రీ సత్యమ్మ తల్లి దేవాలయంలో ప్రతి సంవత్సరం జరుగుతున్న జాతర ఉత్సవాలు ఈ ఏడాది వచ్చే నెల 10,11, 12, తేదీలలో మూడు రోజులు ఆలయ కమిటీ నిర్వహించ తల పెట్టడంతో ఆలయ చైర్మన్ నరుకుల్ల అప్పారావు ఆధ్వర్యంలో ముమ్మరంగా పనులు జరుగుతున్నాయి. మండలంలోని కిష్టారం చెరుకుపల్లి గ్రామాల మధ్యలో దట్టమైన అటవీ ప్రాంతంలో ఆహ్లాదకర వాతావరణంలో నెలకొని ఉన్న అమ్మవారు భక్తుల కోరిన కోరికలు తీర్చే తల్లిగా వెలుగు గొందు తున్నారు. ఈ ఆలయంలో జాతర మహోత్సవాలు ఈ ఏడాది పెద్ద ఎత్తున నిర్వహించ దానికి ఆలయ చైర్మన్ నరుకుల్లా అప్పారావు నడుం బిగించి పనులు యాగవంతంగా చేయిస్తున్నారు. గ్రామానికి చెందిన దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయ సహకారాలు అందించడంతో ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దే పనిలో నిమగ్నం అయ్యారు. మూడు రోజులపాటు జరిగే జాతర ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఏ విధమైనటువంటి అసౌకర్యాలు ఇబ్బందులు కలగకుండాఉండే దుకుగాను ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు చైర్మన్ నరుకుల్లా అప్పారావు గురువారం ప్రభాతవార్తకు చెప్పారు. అమ్మవారి ఆలయాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దడానికి ఈ దిగువ తెలిపిన దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేయడంతో ఈ పనులు వేగవంతంగా చేపడుతు న్నట్లు చెప్పారు. ఉడతనేని భాను కిరణ్ లక్ష యాభై వేల రూపాయల ఆర్థిక సహాయంతో వంట షెడ్ నిర్మాణం, చాగంటి పెద్ద నరసింహారావు లక్ష 20 వేలు రూపాయలు ఆర్థిక సహాయంతోమండపానికి గ్రిల్స్, చాగంటి ప్రసాద రావు 40 వేల రూపాయలు ఆర్థిక సహాయంతో భోజనాల షెడ్ కుగ్రిల్స్ ఏర్పాటు, రావి నాగేశ్వరావు ఆధ్వర్యంలో 80 వేల రూపాయల ఆర్థిక సహాయంతో ఆలయంలో గ్రానైట్ టైల్స్ ఏర్పాటు, మాజీ ఆలయ చైర్మన్ జువ్వాజి అప్పారావు 25,000 రూపాయలు ఆర్థిక సహాయంతో అమ్మవారి ఆలయంలో శాశ్వతంగా ఉండేందుకు మైకు ఏర్పాటు, అలాగే గర్భగుడి మండపానికి నరుకుల్ల శ్రీధర్ బాబు 70 వేల రూపాయలు ఆర్థిక సహాయంతో టైల్స్ ఏర్పాటు చేయుటకు పై దాతలుఅమ్మవారి సన్నిధిలో నిర్మా ణా లకు ఆర్థిక సహాయం చేయుటకు ముందు కు వచ్చారని సహాయ సహకారాలతో అమ్మవారి దేవాలయాన్ని సుందరంగా తీర్చిదిద్దుతు న్నానని చైర్మన్ అప్పారావు తెలిపారు.

## తల్లాడలో బీఆర్ఎస్ ధర్నా

తల్లాడ, జనవరి 30, ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని ఆరోపి స్తూ గురువారం తల్లాడ రింగ్ రోడ్ లో ధర్నా అనంతరం గాంధి విగ్రహానికి నివాళులర్పించారు. మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రెడ్డెం వీరమోహ న్రెడ్డి, మాజీ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రోజుకువాగ్దానాలతో ప్రజలను మభ్యపెడుతూ మోసాలకు పాల్పడుతుందని, రబీ సీజన్ వచ్చిన రైతు భరోసా రైతుల ఖాతాలో జమ చేయలేదని, ఇందిరమ్మ ఇళ్ళను కూడా స్థానిక సంస్థల నోటిఫికేషన్ అంటూ దాట వేత వైఖరి అవలంభిస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో దగ్గుల శ్రీనివా సరెడ్డి, డి. వెంకటలాల్, దిరిశాల దాసూరావు, కేతినేని చలపతి, కాంపల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.






## వెంకన్న కుటుంబానికి రూ . 10వేల ఆర్థిక సహాయం

ఇల్లెందు అర్బన్, (ప్రభాతవార్త): ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పోలారం గ్రామానికి చెందిన తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జటంగి వెంకన్న కుటుంబానికి యూనియన్ ఆధ్వర్యంలో గురువారం 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొక్కు సారంగపాణి, జే. సీతారామయ్య, రాష్ట్ర నాయకులు డి. ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు తోడేటి నాగేశ్వరరావు తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి తోగర సామెల్, ఐఎఫ్టియు ఇల్లెందు ఏరియా కమిటీ అధ్యక్షులు డి. మోహన్ రావు, జిల్లా నాయకులు పందిరిపల్లి వీరన్న, నాయకులు భీముడు, లింగమ్మ, యాకస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ ఎన్నికల్లో ఐఎన్టీయూసీ నేత గౌస్..

ఇల్లందు, జనవరి 20, ప్రభాతవార్త: ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి షీలా దీక్షిత్ కుమారుడు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సందీప్ దీక్షిత్ తరపున ఇల్లెందుకు చెందిన ఐ ఎన్ టి సి సెంట్రల్ కమిటీ కార్యదర్శి ఖాజా గౌస్ మోహినుద్దీన్ గురువారం ఢిల్లీలో ప్రచారం నిర్వహించారు. ఢిల్లీలో ఇంటింటి ప్రచార నిర్వహించిన అనంతరం మాట్లాడారు. దేశం కోసం కాంగ్రెస్ పార్టీ అనేక త్యాగాలు చేసిన విషయం అందరికీ తెలిసిందేనని ఆయన తెలిపారు. ఢిల్లీ ప్రజలు ఆలోచించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

## బోడు గ్రామ సమీపంలో మునగ మొక్కల సాగు..

టేకులపల్లి ,(ప్రభాతవార్త): మండలంలో వ్యవసాయ శాఖ , గ్రామీణ ఉపాధి హామి, పంచాయతీ రాజ్ శాఖల సంయుక్త సహకారంతో ,బోడు ,మోదుల గూడెం గ్రామ రైతు కేద్రం. నర్సయ్య 6.00 ఎకరాల లోమునగ సాగుకోసం, మొక్కల నాటే కార్య క్రమంచే పట్టడం జరిగినదని గురువారం వ్యవసాయ అధికారులు తెలిపారు. వ్యవసాయ సంచాలకులు (ఇల్లందుడి విజన్) జి. లాల్ చంద్, మండల వ్యవసాయ అధికారి ఎన్. అన్న పూర్ణ, ఎపిఒ పి. రమేష్, ఇజిఎస్. టిఎ. శ్యామ్, బోడు సెక్రెటరీ లక్ష్మణ్ లు మాట్లాడారు. మండలంలోని రైతులకు మునగసాగుచేపట్టినట్లయితే ,గణనీయమైన లాభాలు పొందే అవకాశం ఉందన్నారు .సన్న, చిన్నకారు రైతులు, ఉపాధి హామి కార్డు ఉన్న రైతులకు, ఈ పథకం క్రింద ఎకరాకు సుమారు 120,000/ రూపాయల సబ్సిడీ పొందే అవకాశం ఉందని తెలిపారు. నీటి ఆవకాశం వున్న ప్రతిరైతు ఈ అవకాగాన్ని వినియోగించుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకొరకు సంబంధిత అధికారులను సంప్రదించవలసినదిగా కోరారు.

## ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి

టేకులపల్లి, (ప్రభాతవార్త): టేకులపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో భారత దేశ జాతిపిత మహాత్మాగాంధీ బాపూజీ వర్ధంతి సందర్భంగా టేకులపల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘన నివాళి అర్పించి నట్లు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా బేతంపూడి సొసైటీ అధ్యక్షుడు లక్కీ సురేందర్ రావు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం , 6 గ్యారంటీ లను అమలు పరచే విషయంలో ప్రజలను మోసం చేశారని విమర్శించారు. మహాత్మాగాంధీ కి మెమోరాండం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొమ్మెర వరప్రసాద్ ప్రధాన కార్యదర్శి బోడ బాలు ,భీమల సత్యనారాయణ, కుమ్మరి కిరణ్, ఎం.పూల్ సింగ్, ఎ. లక్ష్మతి, వి. వెంకన్న, జి. లక్ష్మ నాయక్, బల్లెం సురేష్, ఎం. రవి, కె. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పది విద్యార్థినీ విద్యార్థులకు అల్పాహారం

తల్లాడ, జనవరి 30, ప్రభాతవార్త



తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పాత మిట్టపల్లి జడ్పీహెచ్ స్కూల్ నందు గురువారం పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు అల్పాహారం వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు బెల్లంకొండ ఆంజనేయులు మాట్లాడుతూ తల్లాడ లయన్స్ క్లబ్ తరపున విద్యార్థులు స్టడీ అవర్లో మంచిగా చదువుకోవాలని అల్పాహారం అందజేసినట్లు తెలిపారు. విద్యార్థులు మంచిగా చదువుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిసి వేమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి, లయన్స్ క్లబ్ సెక్రటరీ కటిక వెంకటేశ్వరరావు, ట్రెజరర్ శీలం వెంకటరెడ్డి, లయన్స్ సభ్యులు ఎస్.కె. మైబుపాషా, హెచ్ఎం, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**-మహాత్మా గాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ నాయకుల వినతి**

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :

జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పాత మార్కెట్ సెంటర్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ అమలు చేయాలని అధికారంలోకి వచ్చేందుకు ప్రజలకు మాయమాటలు చెప్పి హామీలు ఇచ్చి



అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఈ రోజుకి 420 రోజులు పూర్తి అయినా ఏ ఒక్క హామీ అయిన పూర్తిగా చేసిందా అని ప్రశ్నించారు. మహాత్మా గాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, కోకన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మానె రామకృష్ణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు కోలా రాజు, కొల్లం జయ ప్రేమ్ కుమార్, బత్తుల నరసింహులు, గుంజ ఏడుకొండలు, అయినాల రామకృష్ణ, అంబటి కర్ర కృష్ణ, చిట్టిమల్ల అనిల్ కుమార్ ,యువజన నాయకులు డానియల్ ప్రదీప్, కొలిపాక శివ, కీసర యువరాజు, గిరిజన నాయకులు కల్లూరి శ్రీరాములు, బాడిస నాగరాజు, రావూరి రవి కిరణ్, మహిళా విభాగం నాయకులు కావూరి సీతామహాలక్ష్మి, పూజల లక్ష్మి, ప్రియాంక, తెల్లం రాణి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రకృతిపై అవగాహన పెంచుకోవాలి

**-విజయవంతంగా ముగిసిన నేచర్ క్యాంపు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



విద్యార్థులు ప్రకృతిపై అవగాహన పెంచుకుని భావి తరాలకు పర్యావరణాన్ని పరిరక్షించి ఆదర్శవంతంగా నిలవాలని నేచర్ క్యాంపు జిల్లా సైన్స్ అధికారి ఎస్.చలపతిరాజు అన్నారు. నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినిలకు క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించి పర్యావరణ పరిరక్షణ, ప్రకృతిపై అవగాహనను కల్పించారు. గురువారం పర్యటన ముగింపు సందర్భంగా దుమ్ముగూడెం గ్రామంలోని జరిగిన కార్యక్రమంలో ఎస్.చలపతిరాజు మాట్లాడుతూ .. ప్రకృతిని పరిశీలించడం ద్వారా అనేక కొత్త విషయాలు వెలుగులోకి వస్తాయని, ప్రకృతిని అవగాహన చేసుకుని ఎలాంటి ఆటంకం కలుగ చేయకుండా ప్రస్తుతం ఉన్న ప్రకృతిని తరతరాలుగా అందించాలని, తాము నేర్చుకున్న విషయాలు పాఠశాలలకు వెళ్ళి మిగిలిన విద్యార్థులకు అవగాహన కల్పించాలని, ఈ పర్యటనలో పాల్గొన్న విద్యార్థినిలకు ఆయన తెలిపారు. దుమ్ముగూడెం గ్రామంలోని పరిసర ప్రాంతాలు, ఐడెల్ ప్రాజెక్టు, గోదావరి జలాలు, తదితర అంశాలపై క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జీసీ రాష్ట్ర రిసోర్స్ పర్సన్ ఎన్.రాజశేఖర్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ శోభారాణి, గైడ్ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఛలో హైద్రాబాద్ విజయవంతం చేయండి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మహాజన సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న ఛలో హైద్రాబాద్ కార్యక్రమంపై గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని రేగుబల్లి గ్రామం నుంచి నర్సాపురం గ్రామం వరకు ర్యాలీగా వెళ్ళి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకుడు దుమ్ముగూడెం మండల ఇంచార్జ్ కొప్పుల తిరుపతి మాట్లాడుతూ .. ఫిబ్రవరి 7న హైద్రాబాద్‌లో వేలగొంతుకులు, లక్ష డప్పులు, సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా ఛలో హైద్రాబాద్‌ను విజయవంతం చేయాలని, ఎస్సీల ఏబీసీడీ వర్గీకరణ లక్ష్య సాధన మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపుతో హైద్రాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆ పార్టీ నాయకులు కనుకు సాగర్, కనుకు ముత్తయ్య, కనుకు వెంకటరామయ్య, ఈటె వీరాజు, బోదయ్య, సీతారత్నం, గంగమ్మ, లక్ష్మి, సావిత్రి, దుర్గమ్మ, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మగాంధీ వర్ధంతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని మహాత్మగాంధీ 77వ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులు అర్పించారు. అలాగే దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి పలువురు నాయకులు నివాళులు అర్పించారు. ఆ పార్టీ నాయకులు లంకా శ్రీనివాసరావు, కుంజా శ్రీనివాసరావు, పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల కొరకు గాంధీ విగ్రహానికి వినతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



జాతిపిత మహాత్మగాంధీ 77వ వర్ధంతి సందర్భంగా దుమ్ముగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కొరకు గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ... ఎన్నికల ముందు ప్రజలకు అమలు కానీ వాగ్దానాలు ఇచ్చి ప్రభుత్వం వచ్చిన తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ఈ సందర్భంగా నాయకులు దుయ్యబట్టారు. ఆ పార్టీ మండల కన్వీనర్ కణితి రాముడు, కో.కన్వీనర్ ఎం.డి.జానిపాషా, మాజీ ఎంపీపీ రేసులక్ష్మి, బొల్లి వెంకటరావు, కాలువ పూర్ణయ్య, కొత్తూరు సీతారామారావు, తునికి కామేష్, లంకా శివ, జైసింహ, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



నేడు ఉదయం 11గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్ తిరుపతి గురువారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఆర్టీసీలోని సమస్యల పై మాట్లాడదలచిన వారు ఫోన్ నెంబర్ 9959225960 ఉదయం 11గంటల నుండి 12 గంటల వరకు సంప్రదించవచ్చునని తెలిపారు.

## మహత్మగాంధీకు కాంగ్రెస్ నేతల ఘననివాళి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :




భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల నాయకులు ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, నర్రా రాము, చుక్కా సుధాకర్, భీమవరపు వెంకటరెడ్డి, చేగొండి శ్రీను, పుల్లగిరి నాగేంద్ర, చాట్ల రవి, నాగేంద్ర, ఒగ్గే రమణ, దుమ్ముగూడెం మండల నాయకులు అన్నెం సత్యాలు, కుంజా శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గాడి విజయ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆకుల వెంకట్, ప్రధాన కార్యదర్శి మాచినేని భాను, గాడి. రాజేష్, జమీర్ తదితరులు పాల్గొన్నారు.

## పరధ్యానంతో డ్రైవింగ్ చేయకు ప్రమాదానికి గురికాకు

**-రహదారి భద్రత పై ఎంపీవో పుల్లయ్య అవగాహన**

భద్రాచలంక్రైం,జనవరి 30, ప్రభాతవార్త :



రోడ్డు భద్రత మాసోత్స వాలను పురస్కరించుకొని గురువారం రవాణా శాఖ యూనిట్ ఆఫీస్ భద్రాచలం కార్యాలయంలో లెర్నర్ లైసెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, మోటార్ సైకిల్ రిజిస్ట్రేషన్, ఆటో రిజిస్ట్రేషన్ , ఫిట్నెస్ కు వచ్చిన వాహన దారులకు, భద్రాచలం రామాలయం ఆటో యూనియన్, బస్టాండ్ ఇన్ గెట్ ఆటో యూనియన్, ట్యాక్సీ స్టాండ్ యూనియన్ రోడ్ సేఫ్టీ భద్రత నియమాలు, పాటించవలసిన జాగ్రత్తలపై 30 వ రోజు అయినందువలన రవాణా శాఖ అధికారి సంఘం వెంకట పుల్లయ్య ద్విచక్ర వాహనదారులకు, కార్ డ్రైవర్లకు, ఆటో డ్రైవర్లకు, లారీ డ్రైవర్లకు, బస్సు డ్రైవర్లకు, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రహదారి భద్రత పై అవగాహన సదస్సు, వాహనాలు వినియోగించడం, ట్రాఫిక్ రూల్స్ అనుసరించడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, సీటు బెల్ట్ డ్రైవింగ్, రోడ్డు ప్రమాదాల నివారణకు ఇవి పాటించవలసిన అంశాలపై వివరించారు. ఈ క్రమంలో కార్యాలయం కు వచ్చిన వారితో నియమ నిబంధనలు తప్పకుండా పాటిస్తాను అనే ప్రతిజ్ఞ కూడా ప్రతి ఒక్కరితో చేయించారు.

## భద్రాచలం డిటిగా డీ.వెంకటేశ్వర్లు

భద్రాచలం, ప్రభాతవార్త :



భద్రాచలం డిప్యూటీ తహసిల్దార్‌గా ధనియాల వెంకటేశ్వర్లు గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో బూర్గంపాడు తాసిల్దార్ కార్యాలయంలో యుడిసిగా, కలెక్టర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేసి ప్రస్తుతం పదోన్నతిపై డిప్యూటీ తహసిల్దార్ పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అనారోగ్య బాధితుడికి ఆర్థిక సహాయం

చర్ల, ప్రభాతవార్త :

చర్ల మండలంలోని దానవాయిపేట గ్రామానికి చెందిన పూజారి సాంబయ్యకు షుగర్ కారణంగా రెండు కాళ్లు చచ్చుపడిపోయాయి. ఏ పని చెయ్యలేక అనేక ఆర్థిక అవస్థలు పడుతున్న తరుణంలో విషయం తెలుసుకున్న మీ కోసం మేమున్నాం టీం ఫండ్ రైజింగ్ పోస్టు పెట్టి రూ.10వేలు సేకరించి బాధితుడైన సాంబయ్య కుటుంబసభ్యులకు గురువారం ఆ సంస్థ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో గుడూరు కృష్ణమూర్తి, సుంకరి భగవాన్, కవ్వాల రాము, శిరిపురపు శివ, పాశికంటి సంతోష్, బూహ్యవరపు ప్రతాప్, గూబ సురేష్, ఎంఎల్ఎన్ రెడ్డి, కణితి భాను ప్రకాష్, దొడ్డి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి

**– జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



*కొత్తగూడెం, జనవరి 30 - ప్రభాతవార్త:* ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌ను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఎన్నికల ప్రవర్తన నియమావళిపై అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఆర్డీవోలు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలల ప్రిన్సిపల్‌లు, మునిసిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... బుధవారం కేంద్ర ఎన్నికల సంఘం ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి మనలోకి వచ్చిందని ఆయన తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం రాష్ట్రంలో మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ స్థానాలతో పాటు వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న జారీకానుండగా ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ దాఖలు చేసేందుకు అవకాశం కల్పించారని, ఫిబ్రవరి 11న నామినేషన్ల పరిశీలన, నామినేషన్ల ఉపసంహరణకు ఫిబ్రవరి 13వ తేదీ వరకు గడువు విధించారని తెలిపారు. ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, మార్చి మూడవ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నియమనిబంధనలు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో రాజకీయ నాయకులకు సంబంధించిన ఫొటోలు, ప్రకటనలు, పోస్టర్లు, బ్యానర్లు తొలగించాలని, బస్టాండ్, పబ్లిక్ పార్ వంటి ప్రాంతాల్లో ఉన్న హోర్డింగులు, బ్యానర్లు, స్టికర్లు తొలగించాలని ఆదేశించారు. ప్రజలను ప్రభావితం చేసేలా గోడలపై ఉన్న రాతలను చెరిపివేయాలని, దేశ, రాష్ట్ర, స్థానిక రాజకీయ నాయకులకు సంబంధించిన విగ్రహాలను కవర్ చేయాలన్నారు.

# 420 మాటల కాదు హామీలు అమలు చేయాలి..

**కాంగ్రెస్ ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించాలని గాంధీ విగ్రహానికి వినతి**





*కొత్తగూడెం, జనవరి 30 - ప్రభాతవార్త:* కాంగ్రెస్ పార్టీ 420 మాటలు బంద్ చేసి హామీలు అమలు చేయాలని, అధికారంలోకి వచ్చి 420 రోజులు అవుతున్నా ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని బిఆర్ఎస్ నాయకురాలు, కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ విమర్శించారు. గాంధీ వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావు సూచనల మేరకు సూపర్ బజార్ సెంటర్ లోని గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు అమలు చేయకుండా మోసం చేయడాన్ని నిరసిస్తూ గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... హామీల పేరుతో, గ్యారంటీల పేరుతో 420 బూటకపు హామీలను ఇచ్చిందని, అందులో ఏ ఒక్కటీ పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. గ్రామ సభల పేరుతో ప్రజలను మభ్య పెడుతూ... ప్రశ్నించిన ప్రజలను, బిఆర్ఎస్ పార్టీ నాయకులపై దాడులు చేయడం, కేసులు పెట్టడం దుర్మార్గమన్నారు. 420 హామీలను నమ్మి ఓటేసిన పాపానికి గొంతుకోసిన ఈ అసమర్ధ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇప్పటికైనా మంచి బుద్ధి ప్రసాదించాలని గాంధీని వేడుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తొగరు రాజశేఖర్, అనుదీప్, హుస్సేన్, మాధవిలత, శివ, మైనుద్దీన్, ఖాజా, షరీఫ్, షమ్మీ, మోరే చాణిక్య, శ్రీకాంత్, పూర్ణ చందర్ రావు, సింధు తపస్వి, అక్బర్, ఐలయ్య, జాహీద్, పీటర్, రాజేష్, సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 420 హామీలపై బీఆర్ఎస్ నేతల నిరసన



*లక్ష్మీదేవిపల్లి, జనవరి 30 - ప్రభాతవార్త:* బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి ఆదేశానుసారం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, కొత్తగూడెం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వర రావు సూచనల మేరకు లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలు ఇచ్చి నేటికి 420 రోజులు అయిన సందర్భంగా ఇప్పటికీ హామీలు నెరవేర్చనందున హామీలను నెరవేర్చాలని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మంచి బుద్ధి ప్రసాదించి 420 హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ లక్ష్మీదేవిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహాత్మా గాంధీ చిత్రపటానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉర్దూగర్ చైర్మన్ అన్వర్ పాషా, మాజీ మైనార్టీ అధ్యక్షులు ఇక్బాల్ పాషా, ప్రశాంతి నగర్ మాజీ వార్డు సభ్యులు పొదిలి వెంకటాచలం, శ్రీకాంత్ నాయక్, మాజీ సర్పంచ్ తాడూరి రజాక్, మెరుపు రమేష్, గోనె సురేష్, మహబూబ్ పాషా, ఎర్రబడి శీను,రసూల్, కోటా రాంబాబు, యమహా నాగబాబు, గడ్డి గుట్ట వెంకటేష్ ,జి. బద్రు, బి. బాలు, పి శివ ,ఎస్ రాము వాంకుడోత్ శీను, కొంపల్లి వెంకన్న, పరిపూర్ణాచారి, లౌడియా పూర్ణ, లౌడియా రామకోటి, రాజవరపు మురళి మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గాంధీజీ అహింసా సిద్ధాంతమే దేశప్రజలకు శ్రీరామరక్ష



*పాల్వంచ టౌన్, ప్రభాతవార్త:* గాంధీజీ అహింస సిద్ధాంతం ద్వారానే భారతదేశానికి స్వతంత్రం తీసుకొచ్చారని, ఆయన సిద్ధాంతాలే దేశ ప్రజలకు శ్రీరామరక్ష అని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మహాత్మ, జాతిపిత గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం పాల్వంచ మార్కెట్‌లోని మహాత్మా గాంధీ విగ్రహానికి సకలజనుల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పట్టణానికి చెందిన వర్తక సంఘం, వ్యాపారస్తులు, వివిధ రాజకీయ పక్షాలు, హమాలీలు ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొత్వాల ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ... అహింస వాదంతో ఎంతటి కఠిన లక్ష్యాలనైనా సాధించవచ్చని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి గాంధీజీ అన్నారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా ప్రతి భారతీయుడు ఆయన అడుగుజాడల్లో నడవాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, బ్యాంకు చారి, కొప్పరపు రాము, పసుమర్తి నాగేశ్వరరావు, కుమార్ సార్, మీసా లింగయ్య, సందు ప్రభాకర్, బొల్లంకొండ వాసుదేవరావు, దోర్నాల సతీష్, సునీల్, పెండ్యాల రాము, శేషాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## కలెక్టరేట్‌లో గాంధీ వర్ధంతి, అమరవీరుల స్మారక దినోత్సవం





*కొత్తగూడెం, జనవరి 30 - ప్రభాతవార్త:* స్థానిక ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో గాంధీ వర్ధంతిని, అమరవీరుల స్మారక దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాల్గొని గాందీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అధికారులతో కలిసి కలెక్టర్ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యకమ్రంలో అదనపు కలెక్టర్‌లు వేణుగోపాల్, విద్యాచందన, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డీఎంహెచ్‌వో కార్యాలయంలో అమరవీరుల దినోత్సవం



*కొత్తగూడెం, జనవరి 30 - ప్రభాతవార్త:* అమరవీరుల దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ డీఎంహెచ్‌వో కార్యాలయంలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్ నాయక్ మాట్లాడుతూ.. వారి త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజలందరికీ వైద్య, ఆరోగ్య సేవలను అందించాలని, నిర్దేశించిన లక్ష్యాలను సాధించి దేశ పురోగతిలో తమవంతు పాత్ర నిర్వర్తించాలని సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో సుకృత, డాక్టర్ బాలాజీ, సూపరింటెండెంట్లు సుదర్శన్, చిన్గోజి తదితరులు పాల్గొన్నారు.

## లెప్రసీ కాలనీలో అవగాహన కల్పించిన డీఎంహెచ్‌వో



*లక్ష్మీదేవిపల్లి, జనవరి 30 - ప్రభాతవార్త:* మండలంలోని హేమచంద్రాపురం పంచాయతీ పరిధిలో ఉన్న లెప్రసీ కాలనీలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్‌నాయక్ పాల్గొని మాట్లాడారు. యాంటీ లెప్రసీపై అవగాహన కల్పించారు. ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బాలాజీ నాయక్, డాక్టర్ హరీష్, డీపీఎంవో సంధ్య, నోడల్ వ్యక్తి రాంచందర్, రామచంద్రు, వి.రామచంద్రు పాల్గొన్నారు. లెప్రసీ డిఫార్మిటీ కేసులకు పండ్లు పంపిణీ చేశారు.

# కుష్టి వ్యాధి పై అవగాహన పెంచుకోవాలి



చంద్రుగొండ/అన్నపురెడ్డి పల్లి ప్రభాతవార్త

మండలములో గురువారం ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వీప ప్రియాంక శ్రీబీళీ ఉన్నత పాఠశాల నందు కుష్టు వ్యాధి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు మహాత్మా గాంధీ గారి వర్ధంతి సందర్భంగా ప్రతి సంవత్సరం తెలంగాణ ప్రభుత్వం మరియు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్పర్శ లెప్రసీ అవేర్నెస్ క్యాంపియన్( శీలితిది ) 15 రోజుల పాటు కుష్టి వ్యాధి పై అవగాహన కల్పించడం తో పాటు కుష్టి వ్యాధిగ్రస్తులను గుర్తించడం, తెలియజేశారు కుష్టు వ్యాధి మైక్రో బ్యాక్టీరియం లేప్రే అనే బ్యాక్టీరియా వలన వచ్చే సామాన్యమైన వ్యాధి అని కుష్టు వ్యాధి ముఖ్యంగా చర్మానికి నరాలకు సోకుతుంది అని కుష్టు వ్యాధి చాలా నెమ్మదిగా పెరిగి వ్యాధి లక్షణములు బైరుగతం కావడానికి సగటున మూడు సంవత్సరాల కాలం పడుతుందని కుష్టు వ్యాధి ఎవరికైనా రావచ్చు అని దీనికి వయసుతో కానీ లింగ భేదం లేదని కుష్టు వ్యాధి వంశపారపర్యం కాదని శాపం అంతకన్నా కాదని తెలియజేశారు కుష్టు వ్యాధికి అత్యంత ప్రభావితం గల లీదీగి బహుళ ఔషధ చికిత్స విధానంతో ఆరు నెలల నుండి 12 నెలల లోపు పూర్తిగా కుష్టు రోగులు పూర్తి సామాజిక జీవితం గడపవచ్చని తెలియజేశారు కుష్టు వ్యాధి మచ్చలు సహజ చర్మపురంగు కంటే తక్కువ లేదా ఎరుపు లేదా రాగి రంగు కలిగి ఉంటాయి మచ్చపై స్పర్శ ఉండదు నొప్పి ఉండదు దేహంలో ఏ ప్రదేశంలోనైనా రావచ్చును శరీరంపై ఎటువంటి మచ్చలు ఉన్న దగ్గర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంప్రదించవచ్చని అన్ని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కుష్టు వ్యాధి మందులు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు ప్రేమ లత జ్యోతి స్కూల్ టీచర్లు పాల్గొన్నారు

# టిటిఎఫ్ మండల అధ్యక్షుడిగా రామకృష్ణ

చంద్రుగొండ ప్రభాతవార్త

చంద్రుగొండ మండల కేంద్రంలోని యూ పీఎస్ గానుగపాడు ప్రాథమికోన్నత పాఠశాల నందు గురువారం గిళీగిగినీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు భూక్య మోహన్ రాథోడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన గిళీగిగినీ నూతన మండల కమిటీ ఎన్నిక నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు రాములు నాయక్ హాజరైనారు ఈ సందర్భంగా రాములు నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పిఆర్సి నివేదికను తెప్పించుకొని ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఆర్సిని ప్రకటించాలని కోరడం జరిగింది బి.పీ.లీళీ విపీ. 317 బాధితులను న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సపావత్ బాలకృష్ణ చౌహాన్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ఎన్నికల హామీల లో భాగంగా ప్రభుత్వ ఉద్యోగుల తల్లిదండ్రులకు కూడా పెన్షన్ సౌకర్యం కల్పించాలని అదేవిధంగా సమగ్ర శిక్ష ఉద్యోగులకు ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమానంగా వేతనాలు గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా బాబూలాల్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు నగదు రహిత చికిత్సను అందించాలని, ఉద్యోగుల భాగస్వామ్యంతో ఒక హెల్త్ బోర్డు ను కూడా ఏర్పాటు చేసి ఆ బోర్డు ద్వారా ఉద్యోగ ఉపాధ్యాయులకు అవసరమైన చికిత్సలను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు గిళీగిగినీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు భూక్య మోహన్ రాథోడ్ చంద్రుగొండ నూతన మండల కమిటీని ప్రకటించడం జరిగింది.




మండల అధ్యక్షుడిగా వాంకుడోత్ రామకృష్ణ మండల ప్రధాన కార్యదర్శిగా భూఖ్య రవి గారిని, కోశాధికారిగా భానోత్ భద్రు , మండల గౌరవ అధ్యక్షుడిగా లకావత్ సూర్యం ని, మండల మహిళా అధ్యక్షురాలుగా ధరావత్ భారతి ని, కార్యదర్శిగా భానోత్ సునీత , మండల ఉపాధ్యక్షులుగా బానోత్ అంబాజీరావు, భదావత్ రవీందర్ బాబు. కార్యదర్శులుగా భూక్య శ్రీను, ఇస్లావత్ రమేష్ ,జరుపుల రాందాస్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బర్మావత్ శ్రీనివాస్, నరసింహారావు , నరేష్, ధరావత్ రంజిత్, వీరభద్రం తదితరులు పాల్గొనడం జరిగింది.

# 420 హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## కాంగ్రెస్ కు కనువిప్పు కలగాలని గాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ వినతి

చంద్రుగొండ ప్రభాతవార్త

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల పేరుతో 420 హామీలు ఇచ్చి వంద రోజులు పూర్తి చేస్తానని మాట ఇచ్చి గెలుపొందిన తర్వాత ఇచ్చిన మాట తప్పి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని. జిల్లా పరిషత్ మాజీ స్టాండింగ్ కమిటీ మాజీ జెడ్పిటిసి కొడకండ్ల వెంకటరెడ్డి ఆరోపించారు. గురువారం గాంధీజీ వర్ధంతిని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు, ఆదేశాల మేరకు బస్టాండ్ సెంటర్ లో ఉన్న గాంధీజీ విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి రెండు నిమిషాలు మోనం పాటించి నివాళులర్పించారు. అనంతరం



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 420 హామీలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి నేటికి సరిగ్గా 420 రోజులు గడుస్తున్న కూడా ఇంతవరకు అమలు చేయకపోవడంతో, గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ధారా వెంకటేశ్వరావు, మాజీ వైస్ ఎంపిపి నరుకుల్ల సత్యనారాయణ, జిల్లా నాయకులు మాజీ సొసైటీ చైర్మన్ మేడా మోహన్ రావు, టౌన్ అధ్యక్షులు సూర వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్ ఉన్నం నాగరాజు, మాజీ సర్పంచ్లు పూసం వెంకటేశ్వర్లు, పాండ్ల అంజనరావు, భూపతి రమేష్, కోదుమూరి జనార్దన్, నరుకుల్ల అప్పాజీ, యూవజన నాయకులు బడికల శ్రవణ్ కుమార్, తలారి నాగరాజు, సయ్యద్ బాద్షా, కళ్లెం వెంకటేశ్వర్లు, గద్దల విజయ్, జంపుల రాంబాబు, సయ్యద్ యాకుబ్, కొండ్రు రాజు, పోతురాజు రాజా, దాసరి వెంకటేష్, యలమందల కిట్టు, కుంచపు కన్నయ్య, మల్లెం వెంకటేశ్వర్లు, మాజీ ఉప సర్పంచ్ బానోత్ బాలు, జానకి రాములు, అంచ శ్రీను, నందునూరి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# చెక్కు బౌన్స్ కేసులో వ్యక్తికి జైలు శిక్ష...

కొత్తగూడెం లీగల్, - ప్రభాతవార్త:

చెక్కు బౌన్స్ కేసులో వ్యక్తి కి జైలు శిక్ష విధిస్తూ మొదటి అదనపు జ్యుడిస్యల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఏ.సుచరిత గురువారం తీర్పు చెప్పారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరంకు చెందిన కంభంపాటి కోటేశ్వరరావు వద్ద 2018 ఏప్రిల్ 22న సన్యాసి బస్తి కి చెందిన కొడాలి నరసింహారావు 5 లక్షల రూపాయలు అప్పుగా తీసుకొని ప్రామిసరి నోటు వ్రాయించి ఇచ్చాడు. డబ్బులు ఎన్నిసార్లు డిమాండ్ చేసినప్పటికిని డబ్బులు ఇవ్వకుండా 2019 ఏప్రిల్ 15న కొడాలి నరసింహారావు తన ఖాతా నుండి చెక్కు నాలుగు లక్షల 50 వేల రూపాయలకు ఇచ్చాడని అట్టి చెక్కును ఫిర్యాదు దారు తన బ్యాంకు ఐటిబి కొత్తగూడెం బ్రాంచ్లో జమ చేయుటకు వేయగా అట్టి చెక్కు బౌన్స్ అయినదని లాయర్ నోటీసు ఇచ్చినప్పటికిని ఎలాంటి స్పందన లేనందున కోర్టులో ప్రైవేటు ఫిర్యాదు దాఖలు చేశారు. కోర్టులో ఇద్దరు సాక్షుల విచారణ అనంతరము కొడాలి నరసింహారావు పై నేరం రుజువు కాగా, ఒక సంవత్సరం జైలు శిక్ష, ఐదు లక్షల రూపాయల నష్టపరిహారం కోటేశ్వరరావుకు చెల్లించాలని తీర్పునిచ్చారు. ఫిర్యాదు దారు కంబంపాటి కోటేశ్వరరావు తరఫున న్యాయవాదులు జీ.వీ.ప్రసాద్ జియా హుల్ హస్సన్, సవిత వాదించారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి



చంద్రుగొం డ ప్రభాత వార్త

జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని చంద్రుగొండ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం బస్టాండ్ సెంటర్ లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి వాసవి క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్యులు, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... మహాత్మా గాంధీ జాతిపిత స్వతంత్ర ఉద్యమంలో శాంతి మార్గంలో ఉద్యమాన్ని చేపట్టి స్వాతంత్రం తెచ్చుకోవడం జరిగిందన్నారు. అదే స్ఫూర్తితో తమ హక్కుల కోసం శాంతియుత మార్గంలో నిరసనలు తెలిపి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు పసుమర్తి శేషగిరిరావు, ఉపాధ్యక్షులు లగడపాటి రంగారావు, ప్రధాన కార్యదర్శి కుదుమూరి జనార్దన్, వాసవి క్లబ్ అధ్యక్షుడు పద్మనాభుని కృష్ణారావు, ఆర్యవైశ్యులు ధారా వెంకటేశ్వరరావు, మోటమర్రి కాంతారావు, కుక్కడపు నిఖిల్ సాయి, సుగ్గల బాబు, దారా రంజిత్, కుక్కడపు నరేష్, వనమా శ్రీను, చిట్లూరి నాగేశ్వరరావు, నేరేళ్ల లక్ష్మణరావు, నేరేళ్ల నాగేశ్వరరావు, నాళ్ళ హరి, పద్మనాభుని నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిపై మచ్చలు ఉంటే ఆసుపత్రిలో సంప్రదించండి



చంద్రుగొండ ప్రభాతవార్త

లెప్రోసి కుష్టి వ్యాధి పై చంద్రుగొండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ కనకం తనూజా, వెంకట ప్రకాష్, లు గురువారం మండల పరిధిలో ఉన్న అన్ని పాఠశాలల్లో కుష్టు వ్యాధి పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహాత్మా గాంధీ వర్ధంతి రోజున ప్రతి సంవత్సరం తెలంగాణ ప్రభుత్వం మరియు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్పర్శ లెప్రోసీ అవేర్నెస్ క్యాంపియన్ 15 రోజుల పాటు కుష్టి వ్యాధి పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ 15 రోజుల్లో కుష్టి వ్యాధిగ్రస్తులను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. కుష్టు వ్యాధి మైక్రో బ్యాక్టీరియం లేప్రే అనే బ్యాక్టీరియా వలన వచ్చే సామాన్యమైన వ్యాధి అని. కుష్టు వ్యాధి ముఖ్యంగా చర్మానికి, నరాలకు, సోకుతుందన్నారు. కుష్టు వ్యాధి చాలా నెమ్మదిగా పెరిగి వ్యాధి లక్షణాలు బహిర్గతం కావడానికి సగటున మూడు సంవత్సరాలు పడుతుందన్నారు. కుష్టు వ్యాధికి అత్యంత ప్రభావితం గల ఎమ్.డి.టి బహుళ ఔషధ చికిత్స విధానంతో ఆరు నెలల నుండి 12 నెలల లోపు నయమవుతుందని దీనితో వారు పూర్తిగా సామాజిక జీవితం గడపవచ్చని తెలిపారు. కుష్టు వ్యాధి లక్షణాలు మచ్చలు, సహజ చర్మపురంగు కంటే తక్కువ లేదా ఎరుపు, రాగి రంగు, కలిగి ఉంటాయి. మచ్చలపై స్పర్శ ఉండదు, నొప్పి ఉండదు, దేహంలో ఏ ప్రదేశంలోనైనా వ్యాధి రావచ్చు అన్నారు. శరీరంపై ఎటువంటి మచ్చలు ఉన్న వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించాలన్నారు. అన్ని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కుష్టు వ్యాధి మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎం సత్యనారాయణ, సూపర్వైజర్స్ సుమతి, పూర్ణ, బుజ్జమ్మ, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పోలీసులపై అసత్య ఆరోపణలు తగదు

## కేశవ్ ఆత్మహత్య కేసు దర్యాప్తు కొనసాగుతుంది

*ప్రభాతవార్త ముదిగొండ.*

మండల పరిధిలోని ముత్తారం గ్రామంలో 25 డిసెంబర్ 2024 తేదీన రాత్రి గొల్లమూడి కేశవ్ (21) శ్రీ/o వీరబాబు ఇంట్లో ఎవరూ లేని సమయంలో చున్ని తో ఫ్యానుకు ఉరితో చనిపోయినట్లు 26 తేదీన ఉదయం సమాచారం తెలియడంతో పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకునేలోపే వారి బంధువులు ఉరిని తీసివేసి మృతి దేహాన్ని కిందికి దించడం జరిగింది. సంఘటన స్థలాన్ని పరిశీలించి కేశవ్ మృద్దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. మృతుడు కేశవ్ అక్క స్వప్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాము. ఫిర్యాదులో అనుమానితులుగా ఉన్న ఓ మైనర్ బాలికతో పాటు మరో ఇద్దరిని విచారించడం జరిగింది. మృతుడు కేశవ్ మొబైల్ ఫోన్ తో పాటు వారి ఫోన్లను సీజ్ చేసి సైబర్ ల్యాబ్ కు పంపి సమాచారాన్ని పరిశీలించిన విధేయతమే ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో వారి ఫోన్లు వారికి అప్పగించడం జరిగింది. ఆసుపత్రిలో పోస్టుమార్టం సమయంలో మృతుడు కేశవ్ .మృతి దేహాన్ని ఫోటోలు తీయడంతో పాటు, అండర్ వీడియో టేకింగ్ తో పోస్టుమార్టం నిర్వహించడం జరిగింది. పోస్టుమార్టం రిపోర్టులో కేశవ్ ఉరివేసుకుని మరణించాడు తప్ప మృతదేహంపై ఎలాంటి ఆనవాళ్లు లేవని రిపోర్ట్ లో తేలింది. కేశవ్ మృతిచెందిన రోజు కరెంటు తీసి చంపారని కుటుంబ సభ్యులు అభియోగం చేయడంతో. కేశవ్ మృతి చెందిన రోజు రాత్రి విద్యుత్ సరఫరా నిలిచిపోయిందా లేదా అని సబ్ స్టేషన్ లో రికార్డులను పరిశీలించగా మృతుడు చనిపోయిన రాత్రి విద్యుత్ సరఫరా నిలిచిపోలేదని తేలింది. మృతుడు కేశవ్ కేసుకు సంబంధించిన ఎఫ్ ఐ ఆర్, పోస్టుమార్టం రిపోర్ట్ పత్రాలను సంబంధిత కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరిగింది. కాని బుధవారం రోజున ఖమ్మం లో మృతుడు కేశవ్ అక్క ,తల్లి తోపాటు మరికొందరితో కలిసి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో పోలీసులు ఈ కేసు విషయంలో పట్టించుకోలేదని రాత్రివేళ కరెంటు తీసివేసి తన తమ్ముడిని చంపి ఉరివేశారని అట్టి వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, తమకు న్యాయం చేయలేదంటు, అసత్య ప్రచారంతో పలు ఆరోపణలు చేయడం తగదని, కేశవ్ మృతిపై ఇంకా కేసు దర్యాప్తు కొనసాగుతుంది. ముదిగొండ సిఐ మురళి ఓ ప్రకటనలో తెలిపారు.

# లక్షలాదిగా హైదరాబాద్ తరలి రండి

## వేల గొంతులు లక్షల డప్పుల మాదిగల మహా సంస్కృతిక ప్రదర్శనను విజయవంతం చేయాలి

*బోనకల్. ప్రభాతవార్త :*



మందా కృష్ణ మాది ఆదేశాల మేరకు వేల గొంతుల లక్షల డబ్బుల మహా ప్రదర్శన విజయవంతం చేయాలని కోరుతూ సన్నాహక సదస్సు తూటికుంట్ల గ్రామ మాదిగలు సన్నాహక సదస్సు నిర్వహించగా గ్రామ అధ్యక్షుడు కంచర్ల ప్రభాకర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు రిజర్వేషన్ వలన ప్రభుత్వ ఉద్యోగాలు ఎక్కువగా పొందటానికి ఎస్సీ వర్గీకరణ బలోపేతం చేయాలని వారు అన్నారు. మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారాన్ని ప్రకటించటం చాలా సంతోషకరమని అందుకుగాను తూటికుంట్ల గ్రామ ప్రజలందరూ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి ఆనందం వ్యక్తం చేయటం జరిగిందని. ఎస్సీ వర్గీకరణ పై అనేక కమిషన్ల రిపోర్ట్లు అనుకూలంగా వచ్చిన సుప్రీంకోర్టు తీర్పు వర్గీకరణకు అనుకూలంగా వచ్చిన సమాజంలో ఉండబడి అన్ని వర్గాలు ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా నిలిచిన కొంతమంది రాజ్యాంగ ద్రోహులు వర్గీకరణ వ్యతిరేకిస్తున్నారని వర్గీకరణ వ్యతిరేకులకు వేల గొంతులతో లక్షల డప్పుల హైదరాబాద్ కేంద్రంగా చావు డప్పు కొడతామని అంతిమంగా ధర్మమే గెలుస్తుందని హైదరాబాద్ ఫిబ్రవరి 7న జరిగే సభకు తూటికుంట్ల గ్రామం నుంచి అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొల్లి రాంబాబు, ఊటుకూరి గోపి, వంగూరి సతీష్ కుమార్, తుంగ బలరామ్, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, కంచర్ల కిషోర్, కంచర్ల వెంకటేశ్వర్లు, కంచర్ల చంటి, కంచర్ల నాగేశ్వరరావు మాదిగలు ఉద్యోగస్తులు విద్యార్థులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రామయ్య సేవలు అభినందనీయం....

## 38 ఏళ్లు సుదీర్ఘ పరిపాలన అందించిన ఘనుడు ...

*చింతకాని జనవరి 30 ప్రభాతవార్త*



38 ఏళ్ల పాటు పంచాయతీరాజ్ వ్యవస్థలో సుదీర్ఘంగా ఎటువంటి మచ్చలేకుండా ప్రజా పరిపాలన సేవలు అందించిన రామయ్య సేవలు అభినందనీయమని జిల్లా పరిషత్ సీఈవో దీక్షారైన కొనియాడారు స్థానిక చింతకాని రైతు వేదికలో ఎంపీడీవో రేబల్లె రామయ్య ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థలో టైపిస్టు దగ్గర నుంచి ఎంపీడీవో వరకు ఉన్నతమైన సేవలు అందించడం ఎంతో హర్షించిదగిన విషయం అన్నారు ఉద్యోగంలో ఒత్తిడి ఉన్నప్పటికీ ఆయా రాజకీయ పార్టీలను సమన్యాయం చేస్తూ నిరంతరం నిరుపేదలైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించినటువంటి ఘనత రామయ్యకి దక్కుతుందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేశారు అనంతరం ఎంపీడీవో రామయ్య దంపతులను సన్మానించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో , డిఆర్డిఏ పిడి ఆర్ సన్నాసయ్య, మండల పరిషత్ ప్రత్యేక అధికారి శ్రీ కె చందన్ కుమార్ , ఎంఈఓ వీరపనేని శ్రీనివాసరావు, కొనిజర్ల ఎంపీడీవో, మాజీ ఎంపీపీ కోపూరు పూర్ణయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్, కాంగ్రెస్ యువజన అధ్యక్షులు కంచుమర్తి రామకృష్ణ, కూరపాటి కిషోర్ ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలి



*మధిరరూరల్, జనవరి 30, ప్రభాతవార్త:*

కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ వీరబాబు సూచించారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా బుధవారం నుంచి వచ్చేనెల 13వతేదీ వరకు అన్ని గ్రామాల్లో కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందని పేర్కొన్నారు. కుష్టు వ్యాధి మైకో బ్యాక్టీరియామ్ లెప్రే అనే బ్యాక్టీరియా వల్ల వస్తుందన్నారు. శరీరంపై స్పర్శలేని మచ్చలు, చర్మంపై రాగి రంగుమచ్చలు, లావుగా మారిన, నొప్పితో కూడిన నరములు, కాళ్ల లేదా చేతుల కండరాల్లో బలహీనత, కళ్ల పూర్తిగా మూసుకుపోవడం వంటి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది శరత్‌బాబు, నిర్మలజ్యోతి, ఏఎన్ఎంలు, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## మిషన్ భగీరథ నీళ్లు వృధా పట్టించుకోని అధికారులు

*బోనకల్. ప్రభాతవార్త,,*



మండల పరిధిలో గార్లపాడు గ్రామంలోని కృష్ణుడి గుడి దగ్గర వాగులో గత మూడు నెలల నుండి నిత్యం మిషన్ భగీరథ వాటర్ పైపు పగిలి రోడ్డుపైకి ప్రెజర్ వస్తుంది, అవే నీళ్ల ఆగిపోయినప్పుడు, వాగులో ఉండటం వలన, వెనక్కు మురికి నీరు లాగేస్తుంది, అవే నీరు ట్యాంకులు నిలువ చేసి గ్రామాల్లో వదిలినప్పుడు ప్రజలు అవే నీళ్ల తాగుతున్నారు ఆ నీరు వలన అనారోగ్య బారిన పడే అవకాశం లేకపోలేదు, మిషన్ భగీరథ అధికారులకు తెలియజేసిన ఇంతవరకు పట్టించుకున్న వారే లేరు, డి ఈ శ్రీనివాసరావు , నిత్యం ఈ దారి ఉంటే వెళ్తున్న పట్టించుకోవట్లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## అంగన్వాడిలో అన్నప్రాసన

*బోనకల్. ప్రభాతవార్త,,*



మండల పరిధిలో చిన్నబీరవల్లి గ్రామపంచాయతీ నందు అంగన్వాడి 2 సెంటర్ నందు సెంటర్ ఈవెంట్ గా అన్న ప్రాసన నిర్వహించినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం.సుజాత తెలిపారు అంగన్వాడీలో పటిష్టం చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన సెంటర్ ఈవెంట్ కార్యక్రమాలను అంగన్వాడి అన్ని సెంటర్లో చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల టీచర్ సునీత అంగన్వాడీ టీచర్ మర్సకట్ల మరియ మ్మ, ఆయా ఎం పద్మ, అంగన్వాడి వన్ సెంటర్ టీచర్ ఏ నాగలక్ష్మి, బోనకల్ మండల కలకోట సెక్టార్ అంగనవాడి టీచర్స్ పాల్గొన్నారు

## ఆరోగ్య మందిర్ కేంద్రాన్ని సందర్శించిన డిప్యూటీ డీఎంహెచ్‌వో

*మధిరరూరల్, జనవరి 30, ప్రభాతవార్త:*



వ ా ట ు ా ు ే ప ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సిరిపురం గ్రామంలోని ఆయూష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రాన్ని గురువారం డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సైదులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య ఉపకేంద్రంలో అందుతున్న సేవల గురించి వాకబు చేశారు. గర్భిణీస్త్రీల నమోదు, పరీక్షలు, ఎన్సీడి స్క్రీనింగ్, ఫాలో అప్, అబక్రియేషన్, ఓపీ గురించి తెలుసుకొని సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ నిర్మలజ్యోతి, వైద్యసిబ్బంది ప్రదీప్, సుజాత, ఝాన్సీ, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

# త్వరిత గతిన స్కాలర్‌షిప్‌లు అందేలా చొరవ చూపాలి

**-గురుకుల విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి**

**-సంత్ సేవలాల్ మహారాజ్ జయంతికు ఏర్పాట్లు ప్రారంభించండి**

**-సోలార్ ప్యానల్ ఏర్పాటు కొరకు భూముల వివరాలు పంపండి**

**-టెలీ కాన్ఫరెన్స్‌లో గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీ శరత్**



*భద్రాచలం, ప్రభాతవార్త :*

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న పోస్ట్మెట్రిక్ స్కాలర్షిప్‌లకు సంబంధించిన పూర్తిస్థాయి డాటా సంబంధిత కాలేజీల నుంచి తెప్పించుకొని సోమవారం వరకు కాలేజీలకు మరియు విద్యార్థిని విద్యార్థులకు అందే విధంగా సంబంధిత డిడి ట్రైబల్ వెల్ఫేర్ డిటిడివోలు ప్రత్యేక చొరవ చూపాలని తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీ శరత్ సంబంధిత డిడి ట్రైబల్ వెల్ఫేర్ డిటిడివోలకు ఆదేశించారు. గురువారం హైదరాబాద్ గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ లు పంపిణీ కానీ జిల్లాలలో వెంటనే కాలేజీకి సంబంధించిన పూర్తి డేటా తెప్పించుకొని వెంటనే వారికి అందేలా చొరవ తీసుకొని కళాశాల ప్రిన్సిపాల్ నుండి న్యూ డ్యూ సర్టిఫికెట్ తీసుకోవాలని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఇన్స్టిట్యూషన్ లో పనిచేయుచున్న డైలీ వేజ్ వర్కర్లు, పిఎంహెచ్ వర్కర్లు, ఏఎన్ఎం సిఆర్టిలకు వేతనాలకు సంబంధించిన బడ్జెట్ రిలీజ్ చేసినందున వారికి సంబంధించిన బిల్లులు వెంటనే పాస్ చేసి వారికి వేతనాలు వందేల చూడాలని, పాఠశాలలకు, వసతిగృహాలకు సరఫరా చేసే కాస్మోటిక్స్ మరియు నిత్యవసర సరుకులు సకాలంలో అందే విధంగా చూడాలని, వచ్చిన సరుకులను క్షుణ్ణంగా పరిశీలించి మంచిగా ఉన్నవి మాత్రమే తీసుకోవాలని, డేట్ అయిపోయిన వాటిని వెంటనే రిటర్న్ చేయాలని అన్నారు. వచ్చే నెలలో జరిగే సంత్ సేవలాల్ మహారాజ్ జయంతి నిర్వహణ కొరకు సంబంధిత జిల్లా కలెక్టర్ కు దానికి సంబంధించిన నిధులు విడుదల చేయడం జరుగుతుందని, నియోజకవర్గం ఎమ్మెల్యే సూచించిన ప్రకారం ఆ నియోజకవర్గంలో జయంతిని నిర్వహించాలని అన్నారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులపై సంబంధిత గిరిజన సంక్షేమ ప్రధానోపాధ్యాయులు, గురుకులం కళాశాల ప్రిన్సిపాల్ లు బాధ్యత వహించి పిల్లలకు సక్రమంగా స్టడీ అవర్స్ నిర్వహించాలని, ప్రతి ఇన్స్టిట్యూషన్లో తప్పకుండా 10/10 రిజల్ట్ వచ్చేలా చూడాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించే ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్, రెగ్యులర్ ఉపాధ్యాయులు, సబ్జెక్ట్ టీచర్లు, సిఆర్టిలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అలాగే పోడు పట్టాలు అందించిన గిరిజన రైతులకు సబ్ స్టేషన్ దగ్గరగా ఉన్న రైతులను గుర్తించి వాటికి సంబంధించిన వివరాలు త్వరిత గతిన పంపించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పి వి టి జి గ్రామాలలో మంచినీటి సమస్య తలెత్తకుండా హాబిటేషన్ల వారిగా వివరాలు సేకరించాలని, ఐటీడీఏ ఆధ్వర్యంలో నడపబడుతున్న యూత్ ట్రైనింగ్ సెంటర్లలో వివిధ రకాల శిక్షణలు అందిస్తున్నందున వృత్యంతర శిక్షణాలే కాక స్కిల్ యూనివర్సిటీ వారు జిల్లా కేంద్రాలలో పిఈటిసి శాఖ తరపున స్టడీ సర్కిల్ సెంటర్ ను ఏర్పాటు కొరకు సూచించినందున గ్రూప్స్ మరియు ఐఏఎస్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ నిర్వహణ కొరకు ప్రభుత్వ భవనాలు గాని ప్రైవేటు భవనాలు ఉంటే వాటికి సంబంధించిన వివరాలు పంపించాలని అన్నారు. సంబంధిత ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులు ప్రత్యేక బాధ్యతలు తీసు కోవాలని ఆయన అన్నారు. తమరి సూచనలు ప్రకారము స్కాలర్షిప్, కాస్మోటిక్స్, డైలీ వేజ్ వర్కర్ల వేతనాలు మరియు సంత సేవాలాల్ మహారాజ్ జయంతి, సోలార్ ప్యానల్ ఏర్పాటు కొరకు భూముల వివరాలు, స్టడీ సర్కిల్ సెంటర్ కొరకు భవనాలకు సంబంధించిన వివరాలు సేకరించి ప్రతిపాదనలు సమర్పిస్తామని పిఓ తెలిపారు. డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఆర్సిఓ గురుకులం నాగార్జున రావు, డి ఎం జి సి సి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోనేరాల నియంత్రణకు విజిబుల్ పోలీసింగ్

**నిఘా వ్యవస్థను పటిష్ట పరచాలి**

**చోరీ సొత్తు రికవరీకి ప్రత్యేక బృందాలు**

**పెండింగ్ కేసుల్లో విచారణ వేగవంతం చేయాలి**

**నేర సమీక్షలో పోలీస్ కమిషనర్**

**కమిషనర్ సునీల్ దత్ సమీక్ష**



*క్రైమ్ ఖమ్మం జనవరి 30 ప్రభాతవార్త :*

జిల్లాలో నేర నియంత్రణకు విజు బుల్ పోలీసింగ్ నిఘా పటిష్టపరచాలని జిల్లా పోలీసు కమిషనర్ సునీల్ దత్తు ఆదేశించారు గురువారం రాత్రి పోలీస్ కమిషనరేట్ లోని పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ చోరీ కేసుల్లో నిందితుల కట్టడానికి సారీ సొత్తు రికవరీ ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలన్నారు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ ఫోక్సో పెండింగ్ కేసుల్లో విచారణ వేగవంతం చేయాలన్నారు పోలీస్ స్టేషన్లో బాధితులకు సత్వర న్యాయం జరగాలంటే కేసుల దర్యాప్తులో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు ప్రతి సందర్భంలో నేరం జరిగిన స్థల పరిశీలన సాక్షదారాలు సేకరణ కేసు నమోదులో కీలకంగా వ్యవహరించాలన్నారు నిందితుల అరెస్టు దర్యాప్తు దాతలు కోర్టు ట్రావెల్స్ వరకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లాలని కోరారు దొంగతనాల నియంత్రణ చోరీ సొత్తు రికవరీ పాత నేరస్థుల పోలీసు అధికారులు దృష్టి సారించి గ్రామాల్లో పట్టణాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు అదేవిధంగా బస్టాండ్ లో ప్రజల రద్దీగా ఉండే ప్రదేశాల్లో విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలని వివరించారు దర్యాప్తు పూర్తయిన కేసుల్లో చార్జి సీట్లు ఏ విధమైన ఆలస్యం లేకుండా ఫైల్ చేసి కోర్టు నందు విచారణ ప్రారంభం అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు అలవాటుగా నేరాలు చేసే నేరస్థులపై హిస్టరీ షీట్లను పక్క సరిహద్దు జిల్లాల పోలీస్ స్టేషన్ అధికారులతో నిరంతరం సమాచారం పంచుకుంటూ వారి కదలికలపై నిగా ఉంచి భవిష్యత్తులో ఎటువంటి నేరాలు జరగకుండా నివారించాలన్నారు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలను సందర్శించి సైబర్ నేరాలు సీసీ కెమెరాలు ఉపయోగి ంచాలని కలిగి అనర్థాలు ఆర్థికపరమైన మోసాలపై అవగాహన కల్పించాలన్నారు రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనాల వేగాన్ని నియంత్రించి రోడ్డుపై భారీ గేట్స్ కోన్నను ఏర్పాటు చేయాలన్నారు ప్రతినిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ల టెస్టులు వాహనాలు తనిఖీలు నిర్వహించి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అందిన అర్జీలపై విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలన్నారు పెండింగ్ అట్రాసిటీ కేసులు మహిళలకు సంబంధించిన కేసులు గ్రేవ్ నాన్గ్రేవ్ మిస్సింగ్ కేసులపై సత్వర పరిష్కారం సక్రమ విచారణ కోసం సంబంధిత దర్యాప్తు అధికారులను కోరారు ఈ సమీక్ష సమావేశంలో అదనపు డీసీపీలు ఏ నరేష్ కుమార్ జి ప్రసాదరావు శిక్షణ ఐపిఎస్ అధికారి రుత్విక్ సాయి ఏసీబీలో ఎస్వి రమణమూర్తి తిరుపతి రెడ్డి రెహమాన్ రవి బాణాల శ్రీనివాసులు సర్వర్ రవీందర్ రెడ్డి నగరంలోని సిఐలు దోమల రమేష్ రడం భాను ప్రకాష్ బొమ్మెర బాలకృష్ణ వడ్డే ఉదయ్ కుమార్ తుమ్మలపల్లి శ్రీహరి ఉస్మాన్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు

## స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో ముందుకు సాగుదాం

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను, పోరాటాలను స్ఫూర్తిగా తీసుకోని మనమందరం ముందుకు పోవాలని, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఐటీడీఏ కార్యాలయంలోని యూనిట్ అధికారులకు, సిబ్బందికి సూచించారు. గురువారం ఐటీడీఏ సమావేశం మందిరంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఐటీడీఏ అన్ని శాఖల యూనిట్ అధికారులు, లాయర్లు సిబ్బందితో కలిసి అమరుల సంస్మరణార్థం రెండు నిమిషాలు మోనం పాటించారు. ఈ సందర్భంగా



పిఓ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుల పోరాటాలను, ప్రాణ త్యాగాల స్ఫూర్తితో ఆదివాసి గిరిజన ప్రజలకు సేవలు అందిం చాలని అన్నారు. స్వాతంత్ర్య సాధనలో మహాత్మా గాంధీ ప్రత్యేక పాత్ర పోషించారని, స్వేచ్ఛ కోసం సత్యం, అహింస మార్గాన్ని ఎంచుకొని పలు ఉద్యమాలు చేశారన్నారు. స్వాతంత్ర్య సమర యోధుల పోరాటాలు, ప్రాణ త్యాగాలు వెలకట్టలేనివని అన్నారు. అలాంటి మహనీయుల ఆశయాలు, విలువల స్ఫూర్తితో నేటి తరం గిరిజన యువత మరియు మనం ముందుకు సాగాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎస్ డి సి రవీంద్రనాథ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, ఎస్ ఓ భాస్కర్, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, పి వి టి జి అధికారి మనిధర్, జేడీఎం హరికృష్ణ వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల ఎదుట లొంగిపోయిన హార్డ్‌కోర్ నక్సల్స్

**-రూ.52లక్షల రివారును విడుదల చేసిన సీజీ ప్రభుత్వం**

*చర్ల, ప్రభాతవార్త :*




ఛత్తీస్ఘడ్ రాష్ట్రం సుక్మా జిల్లాలోని అటవీ ప్రాంతంలో గల సీఆర్‌పీఎఫ్ బెటాలియన్ నంబర్ 01లో చురుకుగా ఉన్న 02 నక్సలైట్ జంటలతో సహా 09 మంది హార్డ్‌కోర్ నక్సలైట్ల లొంగిపోయారు. లొంగిపోయిన నక్సలైట్లపై ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం మొత్తం రూ.52 లక్షల రివార్డును ప్రకటించింది. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం యొక్క "ఛత్తీస్‌గఢ్ నక్సలిజం నిర్మూలన మరియు పునరావాస విధానం" మరియు "నియాద్ నెల్లానా పథకం" మరియు అంతర్గత ప్రాంతాలలో నిరంతరం కొత్త భద్రతా శిబిరాలను ఏర్పాటు చేయడం ద్వారా పోలీసుల ప్రభావం పెరుగుతుండటం వలన, లొంగిపోవడం జరిగిందని జరిగిందని నక్సల్స్ తెలియజేశారు. లొంగిపోయిన 2 పురుషులు, 4 మహిళా నక్సలైట్లపై ఒక్కొక్కరికి రూ. 8 లక్షలు, 1 మహిళపై రూ. 2 లక్షలు, 2 మహిళా నక్సలైట్లపై రూ. 1 లక్ష చొప్పున మొత్తం రూ. 52 లక్షలు రివార్డు ప్రకటించారు. నక్సలైట్లను లొంగిపోయేలా ప్రోత్సహించడంలో డీఆర్‌జీ, నక్సల్ సెల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ టీ. పోలీస్ స్టేషన్ చింతగుపా, 02 బెటాలియన్ సీఆర్‌పీఎఫ్, 204 కోబ్రా బెటాలియన్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ ప్రత్యేక పాత్ర పోషించి సఫలీకృతం అవుతున్నట్లు పోలీసు అధికారులు వెల్లడించారు.



# అల్లీపురంలో మున్సిపల్ రెవెన్యూ క్యాంప్

**ఖమ్మం కార్పొరేషన్ జనవరి 30 ప్రభాతవార్త**

ఖమ్మం కార్పొరేషన్ లో 15వ డివిజన్ అల్లిపురం రైతు వేదిక నందు ఇంటి పన్ను పన్ను లేని వారి కోసం శివీ రెవెన్యూ ఆఫీసర్ మరియు రెవెన్యూ సిబ్బంది ప్రత్యేక క్యాంపర్ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ రెవెన్యూ క్యాంపులో విశేష స్పందన వచ్చింది ఈ రెవెన్యూ క్యాంపు లో ఇంటి నెంబర్ కోసం. 220 డబ్బులు అసెస్మెంట్ .9 పంపు దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. వీటిని కమిషనర్ గారు ఫీల్ ఎంక్వయిరీ చేసి తదుపరి చర్యలు తీసుకోవడం కోసం అధికారులను ఆదేశించడం జరిగింది అలాగే ఖమ్మం నగర పాలక సంస్థలోని ప్రజలందరూ వారి ఇంటి పన్ను పంపు పన్ను చెల్లించి ఖమ్మం పట్టణ అభివృద్ధి కోసం దోహదపడాలని అన్నారు.

# ట్రాన్జిట్ క్యాంప్‌కు భూమిని కేటాయిస్తూ కలెక్టర్ ఉత్తర్వుల జారీ

**ఖమ్మం జనవరి 30, ప్రభాతవార్త:**

రఘునాథపాలెంలో ట్రాన్జిట్ క్యాంప్ కొరకు 1.5 ఎకరాల భూమిని కేటాయిస్తూ జారీ చేసిన ఉత్తర్వుల కాపీని గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో 141 బెటాలియన్ సి.ఆర్.పి.ఎఫ్. కమాండెంట్ నితీష్ ఠాకూర్ కు అందించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, సీఆర్పీఎఫ్ అధికారులు తదితరులు ఉన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలు మరింత మెరుగ్గా నిర్వహించాలి



## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ

## గర్భిణుల ఆరోగ్యాన్ని రెగ్యులర్ గా మానిటర్ చేయాలి

## ప్రీ స్కూల్ లో పిల్లలకు బోధన పకడ్బందీగా జరగాలి

## మహిళా శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం, జనవరి 30, ప్రభాత వార్త :**

జిల్లాలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను మరింత మెరుగ్గా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో మహిళా, శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ పనితీరుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. పోషణ అభియాన్, ప్రీ స్కూల్ నిర్వహణ, అంగన్వాడీ కేంద్రాల పనితీరు, అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు, లబ్ధిదారుల వివరాలు, అనీమియా నివారణ మొదలగు వివరాలను అదనపు కలెక్టర్ తెలుసుకొని ఖమ్మం అర్బన్, రూరల్, తిరుమలాయపాలెం, మధిర, కామేపల్లి, కల్లూరు, సత్తుపల్లి సిడిపిఓలు, సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో సంక్షేమ శాఖ పరిధిలో తక్కువ పని తీరు ఉన్న మండలాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అంగన్వాడీ టీచర్ల హాజరు, పనితీరును రెగ్యులర్ గా మానిటర్ చేయాలని అన్నారు. గర్భిణీ మహిళలు పౌష్టికాహారం తీసుకుంటున్నారా లేదా ఐరన్ మాత్రలు వేసుకుంటున్నారా అనే అంశంపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని, గర్భిణీ



మహిళలకు సంబంధించి ప్రతి అంశాన్ని ట్రాక్ చేసుకునేలా అంగన్వాడీ కేంద్రాల వద్ద వ్యవస్థ ఏర్పాటు చేయాలని, గర్భిణుల ఏఎన్సీ రిజిస్ట్రేషన్, చెక్ అప్ సకాలంలో జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రీ స్కూల్లో పిల్లల అటెండెన్స్ తగ్గకుండా చూసుకోవాలని, పిల్లల ఎదుగుదలను వంద శాతం మానిటరింగ్ చేయాలని, పోషణ లోపంతో బాధపడే పిల్లలను గుర్తించి వారికి బాలామృతం ప్లస్ సరఫరా అయ్యే విధంగా చూడాలని, గుడ్లు, బాలామృతం ప్లస్ కు ఎటువంటి లోటు రాకుండా చూసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పోషణ లోపంతో ఎత్తు తక్కువ, బరువు తక్కువ గల పిల్లలను గుర్తించాలని, వారి కోసం నిర్దేశించిన సూపర్వైవైజ్డ్ సప్లిమెంట్ ఫీడింగ్ చేస్తూ, ఆ కార్యక్రమాన్ని బలోపేతం చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలను సకాలంలో ఓపెన్ చేయాలని, న్యూట్రిషన్, పిల్లలకు సంబంధించి వాస్తవిక పరిస్థితులు రిపోర్ట్ చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో నూతనంగా మంజూరు చేసిన టాయిలెట్స్, ఇతర మౌళిక వసతుల కల్పన, మరమ్మత్తు పనులు వెంటనే పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, సీడీపీఓ లు, ఏసిడీపీఓలు, డిఎంసి డిహెచ్ఇడబ్ల్యు ఎస్డీ. సమ్రిన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్లరల్, ఖమ్మం రూరల్



# కాంగ్రెస్ పార్టీలో చేరిన 19వ డివిజన్ కార్పొరేటర్ చామకూరి

**ఖమ్మం కార్పొరేషన్ జనవరి 30 ప్రభాత వార్త**

ఖమ్మం నగరంలోని 19 వ డివిజన్ దిశ। కార్పొరేటర్ చామకూరి వెంకట్ నారాయణ శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దుర్గ ప్రసాద్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అక్కడ నుంచి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగేందర్ ను మంత్రి కార్యాలను కలవడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ చామకూరి వెంకట్ నారాయణ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ రాష్టంలో చేపడుతున్న అభివృద్ధి చూసి, అలాగే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులు తనను పార్టీలో చేరేందుకు ఎంతగానో దోహద పడ్డాయని ఆయన అన్నారు. మంచి తుమ్మల నాగేశ్వరరావు విజన్ ఉన్న నాయకుడని ఆయన అభివృద్ధికి మారుపేరని ఆయన చేసిన పనులను కొనియాడారు. 19వ డివిజన్ నుంచి భారీ ఎత్తున కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వడ్డేబోయిన నరసింహారావు, పాలకుర్తి నాగేశ్వరరావు, దొడ్డ మాజీ కౌన్సిలర్ అశోక్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా

**ఖమ్మం కార్పొరేషన్ జనవరి 30 ప్రభాత వార్త**



మున్సిపల్ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ప్రావిడెంట్ ఫండ్ ఈఎస్ఐ సక్రమంగా అమలు చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (గిగీది। అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి రామయ్య డిమాండ్ చేశారు. గురువారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కమిషనర్ కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జి.రామయ్య మాట్లాడుతూ.. ధరలు పెరిగిపోతున్న కార్మికుల జీతాలు మాత్రం పెరగటం లేదని దీనివల్ల కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఒకే రకమైన పనికి ఎక్కువ తక్కువ జీతాలు ఇవ్వరాదని 2016 లోని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని దీన్ని అమలు చేయటంలో రాష్ట్ర పాలకులు విఫలమయ్యారని వారు ఆరోపించారు. కావున పట్టణాలు శుభ్రం చేస్తున్న మున్సిపల్ కార్మికులకు వేతనాలు రక్షణ పరికరాలు వెంటనే ఏర్పాటు చేయాలని వారి డిమాండ్ చేశారు. రక్షణ పరికరాలు వెంటనే ఇవ్వాలని కమిషనర్ ని కోరారు వేతనాల చెల్లింపు చట్టప్రకారం ప్రతినెల 10వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని వేతనాలు ఆలస్యం అవ్వడం చట్ట వ్యతిరేకమని కావున ప్రతినెల సక్రమంగా వేతనాలు చెల్లించాలని వారు కోరారు మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను కూడా వారికి కూడా ఇవ్వాలని వాడు కోరారు.. ఈ ధర్నా కార్యక్రమంలో టి యు సి ఐ నగర కార్యదర్శి కే శ్రీనివాస్ నగర్ నాయకులు బి రమేష్ తెలంగాణ మున్సిపల్ వర్కర్ యూనియన్ నాయకులు దున్న గురవయ్య నారాయణ పార్థు గడ్డం ఎంకన్న యుగంధర్ దేవా సావిత్రి కృష్ణ నందిని కుమారి స్వప్న వీరబాబు చారి బాబు తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి కార్యాలయంలో గాంధీ వర్ధంతి

## నివాళులర్పించిన డిసిసి అధ్యక్షులు దుర్గా ప్రసాద్

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో గురువారం జాతి పిత మహాత్మా గాంధీ 77 వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్, జిల్లా ఐ ఎన్ టి యు సి అద్యక్షులు కొత్తా సీతారాములు ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు. అనంతరం జిల్లా



కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్‌లు మాట్లాడుతూ..గాంధీ సిద్ధాంతం నేటికీ స్ఫూర్తి దాయకం అని అన్నారు. అనంతరం ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు చాగంటి కృష్ణమూర్తి గారు వందేమాతర గీతం ఆలపించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు తీపిసిసి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, రాష్ట్ర ఓ బి సి సెల్ ఉపాద్యక్షులు వడ్డేబోయిన నరసింహరావు, రాష్ట్ర మైనారిటీ నాయకులు బి యచ్ రబ్బానీ, జిల్లా మహిళా, కిసాన్, మైనారిటీ అద్యక్షులు దొబ్బల సౌజన్య, మొక్క శేఖర్ గౌడ్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొడ్డా అశోక్, మద్దినేని రమేష్, నగర కాంగ్రెస్ కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, నగర ఓ బి సి సెల్ మైనారిటీ అద్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ భేగ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల అంజనీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# మహాత్ముని అడుగుజాడల్లో నడవాలి

**- వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ దోసపాటి వెంకటేశ్వరరావు**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 30 :* ప్రతిఒక్కరు మహాత్ముని అడుగుజాడల్లో నడవాలని వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ దోసపాటి వెంకటేశ్వరరావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండల కేంద్రంలోని వాసవీనగర్ వద్ద నిర్వహించిన మహాత్మాగాంధీ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. భారతదేశానికి స్వాతంత్య్రం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు మహాత్మాగాంధీ అని



పేర్కొన్నారు. తొలుత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రముఖ కవి, రచయిత బొమ్మరాత ఎల్లయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవీక్లబ్ అధ్యక్షులు మిట్టపల్లి శ్యామ్, బండారు నర్సింహారావు, కడివెండి విశ్వనాధగుప్త, చిత్తూరి శేషబాబు, కంకటాల సాయి, చిత్తలూరి ఉమ, కత్తి రాము, రమేష్‌బాబు, వందనపు వాసు, చిట్టూరి మణి, కేసా రాజేంద్రప్రసాద్, రంగా శ్రీను, వడియాల ప్రభాకర్‌రావు, బొగ్గవరపు మురహరి తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా డీజీఎం(పర్సనల్)ను సన్మానించిన సేవా సభ్యులు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 30 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఉత్తమ అధికారిగా సంస్థ సీఅండ్ఎండీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న డీజీఎం(పర్సనల్) సలగల రమేష్‌ను ఏరియా సింగరేణి వైఫ్స్ అసోసియేషన్(సేవా) సభ్యులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిజాయితీగా సంస్థ పట్ల అంకితభావంతో పాటు బాధ్యతగల అధికారిగా మణుగూరు ఏరియాలో యాజమాన్యానికి, కార్మిక సంఘాలకు, కార్మికులకు మధ్య వారధిగా పనిచేస్తూ అందరి అభిమానాన్ని పొంది, సింగరేణి ఉన్నతాధికారుల ప్రశంసలు, అభినందనలు అందుకోవడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటింగ్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, ఏరియా సేవాసమితి కార్యదర్శి షేక్ షాకీరా, సభ్యులు సంధ్య, మాధవి, శోభ, కతార్, రమా, రేణుక, ఎం.సత్య, హేమ, బి.సత్య, కనకలక్ష్మి, రాయుడు సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## మహాత్ముని విగ్రహాలకు వినతిపత్రాలు అందజేసిన బీఆర్ఎస్ నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 30 :*



మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపుమేరకు గురువారం మండల బీఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుచేయాలని డిమాండ్ చేస్తూ గాంధీజీ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేశారు. అనంతరం వారు మట్లాడుతూ..ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన 420 హామీలు అమలుచేయలేమని ఒప్పుకొని ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్‌పార్టీ మణుగూరు మండల నాయకులు బొలిశెట్టి నవీన్, అక్కి నర్సింహారావు, ఏనిక ప్రసాద్, ఉప్పుతల రామారావు, మడి వీరన్న, బర్ల సురేష్, మేకల రవి, ప్రభుదాస్, దారావత్ రమా, వంక సూరయ్య, తెగుళ్ల శ్రీను, రేగులగడ్డ సుజాత, వివిధ గ్రామపంచాయతీల ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో లెప్రసీపై అవగాహన

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 30 :*



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం జాతీయ కుష్టి వ్యాధి నిర్మూలనలో భాగంగా శివలింగాపురం ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో లెప్రసీపై అవగాహన కల్పించారు. తొలుత ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం డాక్టర్ శివకుమార్ మాట్లాడుతూ కుష్టి రహిత సమాజాన్ని సాధిద్దామన్నారు. ఈ నెల 30 నుండి వచ్చే నెల 13 వరకు అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. డాక్టర్ సునీల్, డాక్టర్ నిశాంత్‌రావు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా స్కూల్ క్రికెట్ టోర్నమెంట్

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 30 :*



మణుగూరు మండల కేంద్రంలోని పీవీకాలనీ భద్రాద్రి స్టేడియం నందు స్కూల్ క్రికెట్ టోర్నమెంట్ మణుగూరుయూత్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. సీఎస్‌కే కప్ సీజన్-1 స్కూల్‌స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో మణుగూరు, పినపాక మండలాలకు చెందిన 12స్కూల్స్ టీమ్‌లు పాల్గొంటున్నాయి. గురువారం 2వరోజు 4మ్యాచ్‌లు నిర్వహించగా విద్యార్థులు హోరాహోరీగా తలపడ్డారు. తొలుత ఈ టోర్నమెంట్‌ను మణుగూరు ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు పిండిగ వెంకట్, సెక్రెటరీ మార్తి శ్రీనివాసరావులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు యూత్ సభ్యులు, టోర్నమెంట్ నిర్వాహకులు ముజ్జు, అమూల్ శ్రీను, సాయి, మధు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు రెగ్యులర్ చేయాలి

**- మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికుల ధర్నా**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 30 :*



మున్సిపల్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనే సుప్రీం కోర్టు తీర్పును అమలుచేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్(టీయూ సీఐ) ఆధ్వర్యంలో గురువారం మణుగూరు మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్(టీయూ సీఐ) జిల్లా అధ్యక్షులు ఎం.రాజేందర్ పాల్గొని మాట్లాడుతూ.. పీఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా అమలుచేయాలన్నారు. యూనియన్ రాష్ట్రకమిటీ పిలుపులో భాగంగా ధర్నా నిర్వహించి కమిషనర్‌కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, నర్సింహారావు, నాగేశ్వరరావు, నరేందర్, లక్ష్మినారాయణ, రాజు, గురవయ్య, సతీష్, సరస్వతి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## యువగర్జన కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే పాయం

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 30 :*



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు గురువారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా మాదిగ విద్యార్థి యువగర్జన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ జిల్లా జనరల్ సెక్రెటరీ దేవంగి వెంకటరమణ, జిల్లా ప్రచార కార్యదర్శి తోకల శ్రీను, మణుగూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు పీర్నాకి నవీన్, పట్టణ అధ్యక్షులు శివసైదులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు అక్షరాభ్యాస మహోత్సవం

**- మణుగూరు పట్టణ పురోహితులు వి.శేషగిరిశర్మ**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 30 :*



మణుగూరు మండల కేంద్రంలోని ఆర్టీసీడిపో ప్రాంగణంలో గల శ్రీకనకదుర్గ అమ్మవారి ఆలయంలో సనాతన హైందవధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో వచ్చే నెల 3న చిన్నారులకు ఉచిత అక్షరాభ్యాస మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు మణుగూరు పురోహితులు విస్సావజ్జుల శేషగిరిశర్మ తెలిపారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. శ్రీబాసర జ్ఞానసరస్వతి అమ్మవారి అనుగ్రహంతో చిన్నారులకు ఉచిత అక్షరాభ్యాస మహోత్సవం నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి, తహశీల్దార్ రాఘవరెడ్డి, డిపో మేనేజర్ శ్యాంసుందర్‌లు హాజరవుతారన్నారు. పూర్తి వివరాలకు, పేర్లు నమోదు చేయించుకునేందుకు 9440447450 నెంబరును సంప్రదించాలని ఆయన తెలిపారు.

## మహాత్మునికి ఘన నివాళి

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 30 :*



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో గురువారం జాతిపిత మహాత్మగాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మహాత్మగాంధీ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్ముని ఆశయాలు కొనసాగించాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివసైదులు, యూత్‌కాంగ్రెస్ పినపాక నియోజకవర్గ అధ్యక్షులు తరుణ్‌రెడ్డి, నీలకంఠేశ్వరస్వామి ఆలయ చైర్మన్ కూచిపూడి బాబు, దొబ్బల వెంకటప్పయ్య, పోలమూరి రాజు, గణేష్‌రెడ్డి, గాండ్ల సురేష్, త్రిమూర్తులు, కటుకూరి శ్రీను, మానస, కృష్ణవేణి పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ వర్ధంతి

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 30 :*



మణుగూరు ప్రథమశ్రేణి జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మహాత్మాగాంధీ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెజిస్ట్రేట్ కె.సూరిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. మహాత్మాగాంధీ త్యాగం, సత్యం, అహింసా మార్గాలను స్మరించుకోవాలన్నారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో గాంధీపాత్ర అమోఘమన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు దాసరి కవిత, కందిమల్ల నర్సింహారావు, కూర్మ విజయారావు, సావిత్రి, పోశం భాస్కర్, రుద్ర వెంకట్, నాగార్జునరెడ్డి, సరస్వతి, సునీత, కోర్టు సిబ్బంది సిద్ధార్థ, శంకర్, నాగేంద్ర, శ్రీకర్, రేఖ, ప్రసన్న, రవళి, యూసీ్ఫ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను నాణ్యతతో చేపట్టాలి



గుండాల, ప్రభాతవార్త: ప్రజల కోసం నిర్మించే అభివృద్ధి పనులు పలుకాలలో పాటు ఉండేలా నాణ్యతతో చేపట్టాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం గుండాల మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. సాయన పల్లి పంచాయతీ పరిధిలోని చిన్న వెంకటాపురం, జిన్నెల గుంపు, భీముని పల్లి, సాయనపల్లి, గుండాల మండల కేంద్రం తోపాటు, జగ్గాయిగూడెం గూడెం లో పలు సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని అన్నారు. అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో పాటు నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని అధికారులకు, గుత్తేదారులకు సూచించారు. పొలంలో నాణ్యత లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవు అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఇమ్మానియేల్ ,ఎంపీడీవో సత్యనారాయణ, మాజీ ఎంపీపీ చాట్ల పద్మ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోడెం ముత్యమాచారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొంబోయిన ముత్తయ్య, సాయనపల్లి మాజీ ఎంపీటీసీ కల్తి కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ మండల కోఆర్డినేటర్ ఖదీర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దారా అశోక్, ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చిన బిఆర్ ఎస్..



ఇల్లందు, జనవరి 30, ప్రభాతవార్త: గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేయడాన్ని నిరసిస్తూ గురువారం అంబజార్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, పార్టీ రాష్ట్ర నాయకులు దిండిగల రాజేందర్ మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్నారన్నదన్నారు. వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి 400 రోజులైనా అమలు చేయకుండా కుంటి సాకులు చెబుతూ పథకాల్లో కొర్రీలు పెడుతున్నారన్నారు. రాష్ట్రంలో 421 మంది రైతులు, 30 మంది ఆటో డ్రైవర్లు, గురుకులాల్లోని 55 మంది విద్యార్థులు మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. హామీలను అమలు చేయాలని ప్రభుత్వానికి చెప్పినప్పటికీ ఎలాంటి చలనం లేకపోవడంతో విగ్రహాలకు వినతి పత్రాలను ఇవ్వాల్సి వస్తుందన్నారు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వచ్చిన పనులకే నేడు మరోసారి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నారని ఆరోపించారు. నియోజకవర్గానికి ఇప్పటివరకు ఒక్క రూపాయి నిధులు తెచ్చిన దాఖలు లేవన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేనిపక్షంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తిరగబడి తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవిలాల్, ఎస్. రంగనాథ్, వరుచారి వెంకటేశ్వర్లు, జెకె శ్రీను, శీలం రమేష్, బావ్ సింగ్, రేణుక, నబి, జబ్బార్, గిన్నారపు రాజేష్, హరికృష్ణ తదితరులు ఉన్నారు.

# మహాసభలో భవిష్యత్తు ఉద్యమాల పోరాటాలకు రూపకల్ప న

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ టియుసి ఐ, రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఇల్లందు ఎల్లన్న భవనంలో జరుగు మహాసభలో చర్చించి భవిష్యత్ పోరాటలకు రూప కల్పన జరుగుతుందన్నారు. ఈ మహాసభ ప్రచారం కోసం గురువారం ఇల్లందు సింగరేణి, జెకె సివిల్ ఆఫీస్ కాంట్రాక్టు కార్మికుల మస్టర్ అడ్డా వద్ద సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి, పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు ఒక్కొక్కటిగా పేరుకుపోయి ఉన్నాయన్నారు. డ్యూటీకి రాకపోతే ఆబ్సెంట్ గా పరిగణించాలి, కానీ కార్మికులకు పెనాల్టీలను వేస్తున్నారని ఇది ఎక్కడ ప్రపంచంలో లేదన్నారు ఈ విధానాన్ని రద్దు చేయాలన్నారు. సింగరేణిలో ఏడు సంవత్సరాలుగా వేతనాలు పెరగకుండా కార్మికులను శ్రమదోపిడికి గురి చేస్తున్నారన్నారు. కార్మికులకు పండగ జాతీయ పండుగ సెలవులు కూడా లేవని యాజమాన్యం పట్టించుకుంట లేదన్నారు. ఇట్లాంటి సమయంలో ఈ మహాసభ జరుపుకుంటున్నామని ఈ మహాసభను జయప్రదం చేయాల్సిందిగా ఇల్లందులో ఉన్న సింగరేణి కాంట్రాక్టర్ కార్మికులందరికీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు డిపార్ట్మెంట్ అధ్యక్ష కార్యదర్శులు విజయ రాజేశ్వరి, సైదా మంజు ఫాతిమా ప్రణయ్, జగదీష్ తరుణ్ చారి, బాబురావు, దుర్గా లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలి



ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త: మున్సిపల్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనే సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని, సకాలంలో వేతనాలు చెల్లించాలని, పిఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా అమలు చేయాలని టియుసిఐ అనుబంధ తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వేముల గురునాథం, ఇల్లందు బ్రాంచి అధ్యక్షులు, నాయిని కృష్ణ, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం ఇల్లందు మున్సిపల్ మేనేజర్ అంకుషావలి, అకౌంటెంట్ శ్రీనివాసరెడ్డి కు వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో 17 మున్సిపల్ కార్పొరేషన్ లు ,129 మున్సిపాలిటీలలో సుమారు 60 వేల మంది కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ వర్కర్స్ పనిచేస్తున్నారని, పట్టణాలను శుభ్రంగా ఉంచి ప్రజలను రోగాల బారిన పడకుండా కాపాడుతున్నారని అన్నారు. శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం అభివృద్ధి అయిన నేటి కాలంలో మున్సిపల్ కార్మికులు అపరిశుభ్రమైన ప్రాంతాలలో పని చేస్తూ రోగాల బారిన పడి అనేకమంది చనిపోతున్నారని అన్నారు. పర్మినెంట్ కార్మికులు కాంట్రాక్ట్ కార్మికులు ఒకే రకమైన పని చేస్తే వారి వేతనాలలో కూడా వ్యత్యాసం ఉండరాదని సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ ప్రభుత్వాలు అమలు చేయకపో వడం సరైంది కాదన్నారు. మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న కార్మికులు పొందుతున్న వేతనాలతో నేడు పెరిగిపోతున్న ధరలతో బోటా బోటీగా బతుకు బండి లాగిస్తున్నారన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయకుండా సఫాయి అన్న నీకు సలాం అంటే కడుపు నిండదన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా అమలు చేయాలని, సకాలంలో వేతనాలు చెల్లించాలని, కార్మికులందరికీ రక్షణ పరికరాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి ఇల్లందు మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు నాయిని కృష్ణ, మున్సిపల్ రాష్ట్ర నాయకులు, సిహెచ్ కుమార్, భూలక్ష్మి, బోయపోతుల వెంకటేశ్వర్లు, డి వీరస్వామి, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి..



ఇల్లెందు, జనవరి 30, ప్రభాతవార్త: పట్టణంలో ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమ్ బజార్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతిపితగా మహాత్మా గాంధీ చూపించిన అహింసా మార్గంలో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దేశాభివృద్ధిలో మహాత్మా గాంధీ సూచనలను అనుసరిస్తూ యువత అడుగులు వేయాలని అన్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ ధమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, కొక్కు నాగేశ్వరరావు, జాఫర్, ఆర్యవైశ్య మహాసభ పట్టణ, మండల అధ్యక్షుల అర్వపల్లి రాధాకృష్ణ, ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, వాసవి క్లబ్ పట్టణ అధ్యక్షుడు బోనగిరి రవి కిరణ్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి యేలుగూరి నరేష్ కుమార్, మాజీ ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, యువజన సంఘం అధ్యక్షుడు అను బాబు, కందే రమేష్, మైలవరపు బసవయ్య, గోరంట్ల విజయ్, సైఫా రాజు, పుల్లూరు సతీష్ కుమార్, ఉపేంద్రనాథ్, వాసు, లగడపాటి సత్యనారాయణ, వ్యామసాని జనార్ధన్, తాటిపల్లి సుబ్బారావు తదితరులు ఉన్నారు.

## క్యాంప్ ఆఫీస్ లో ఘనంగా గాంధీ వర్ధంతి..

ఇల్లందు, జనవరి 30, ప్రభాతవార్త: పట్టణంలోని ఎమ్మెల్యే కోరం కనకయ్య క్యాంపు కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి మాట్లాడారు. స్వాతంత్ర్య పోరాటంలో గాంధీ అనుసరించిన విధానమే ఈనాటికీ ప్రపంచానికి ఆదర్శప్రాయంగా నిలిచిందన్నారు. శాంతి, సహనంతోనే అనేక సమస్యలు పరిష్కారం అవుతాయని, గాంధీ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండల రాము, సురేందర్, బోళ్ళ సూర్యం, మూతి కృష్ణ, జాఫర్, తాటి బిక్షం, సైదులు ఉన్నారు.

## అభివృద్ధి పనుల కాంట్రాక్టులను స్థానికులకే ఇవ్వాలి

గుండాల, ప్రభాతవార్త: ఏజెన్సీ ప్రాంతమైన గుండాలలో చేపట్టే అభివృద్ధి పనులకు కాంట్రాక్టులను స్థానికులకు ఇవ్వాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు వి. సి .దొర, రాష్ట్ర కార్యదర్శి విష్ణు, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గుండాల మండల కేంద్రం లో ఆదివాసీ సంక్షేమ పరిషత్ సమావేశం మండల అధ్యక్షులు పూనెం రమణ బాబు అధ్యక్షతన నిర్వహించారు. మండలంలో ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ పథకం క్రింద సి సి రోడ్లు మంజూరు చాలా సంతోషం అన్నారు. ఈ అభివృద్ధి పనులను స్థానిక వ్యక్తులకు కాంట్రాక్టు ఆర్థికంగా బలోపేతం చేయాలని పేర్కొన్నారు.గ్రామ సబల ద్వారా కాంట్రాక్టు లు ఇవ్వాలి లేని పక్షంలో గుండాల మండల ప్రజలను అవమానించిన విధంగా ఉంటుందన్నారు. చాలా మంది నిరుద్యోగులు ఉత్సాహ వంతులు ఉన్నారని వారిని ప్రోత్సహించాలి అని కోరారు.ఈ కార్యక్రమం లో మండల నాయకులు సుదర్శన్. సుధాకర్. సందీప్. మహేష్. వెంకటేష్. నాగరాజు. వసంత్. వేణు. తదితరులు పాల్గొన్నారు

# నేర్చిన ప్రతివిషయం ఆచరణలో పెట్టాలి

**బయోఫ్లాక్ విధానంతో అధికలాభాలు సాధించాలి**
**చేపలసాగులో అధునాతన విధానం బయోఫ్లాక్**
**నైపుణ్యాభివృద్ధి శిక్షణ ముగింపు కార్యక్రమంలో**
**రైతులతో సీనియర్ శాస్త్రవేత్త ఎం శ్యాంప్రసాద్**





*కూసుమంచి, జనవరి 30 (ప్రభాతవార్త)*
: నైపుణ్యాభివృద్ధి శిక్షణ మత్స్యరైతులు సద్వినియోగం చేసుకుని అత్యధిక లాభాలు పొందాలని పాలేరు మత్స్యపరిశోధన స్థానం పాలేరు హెడ్ సైంటిస్ట్ ఎం శ్యాంప్రసాద్ అన్నారు. పీవీ నర్సింహారావు తెలంగాణ పశువైద్యవిశ్వవిద్యాలయం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో పాలేరులో రైతులకు నిర్వహిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం గురువారం ముగింపు కార్యక్రమంలో ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బయోఫ్లాక్ చేపల సాగువిధానంలో ఇక్కడ నేర్చుకున్న ప్రతి విషయం తెలంగాణ రైతులకు తెలియజేసి ఆచరణలో పెట్టాలని కోరారు. అనంతరం ముగింపు కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ మత్స్యవిద్యాలయం డీన్ అండ్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ టీ సుగుణ మాట్లాడుతూ బయోఫ్లాక్ మత్స్యసాగు విధానములో నీటి నాణ్యత ప్రమాణములు బయోఫ్లాక్ తయారీ, కార్బన్‌నైట్రోజన్ నిష్పత్తులను 10:1 / 15:1 రేషియోలో మెయింటెన్ చేయాలని, రైతులు తప్పకుండా పాలేరులో నేర్చిన పాఠం సద్వినియోగం అయ్యేలే పాటించాలని కోరారు. అదేవిధంగా మత్స్యరైతులు తరచుగా చేసే తమ తప్పొప్పులను సరిదిద్దుకుంటూ తమ జీవితాలలో ముందుకు సాగాలని కోరారు. అనంతరం మరో ముఖ్యఅతిథి సెంచరీస్ యూనివర్సిటీ స్కూల్‌ఆఫ్ ఫిషరీస్ హెడ్ డాక్టర్ జీ విద్యాసాగర్‌రెడ్డి మాట్లాడుతూ బయోఫ్లాక్ విధానమనే ఈ అధునాతన చేపలసాగు విధానంతో తెలంగాణ మత్స్యరైతులంతా లాభాలు ఆర్జించాలని తెలిపారు. నేషనల్ ఫిషరీస్ డిజిటల్ ఫాం గురించి అవగాహన కల్పించారు. శిక్షణ పొందిన రైతులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఖమ్మంజిల్లాలోని చేగొమ్మలో క్షేత్రస్థాయిలో ఉన్న బయోఫ్లాక్ యూనిట్‌ను శిక్షణకు హాజరైన రైతులు సందర్శించి సందేహాలను నివృత్తిచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు బీ రవీందర్, పీ శాంతన్న, శిగా నాగరాజు, తాటికొండ భార్గవి (ప్రొఫెషనల్స్) రైతులు పాల్గొన్నారు.

## హీరో న్యూడెస్టినీ వాహనం ప్రారంభించిన కమిషనర్

*మధిరరూరల్, జనవరి 30, (ప్రభాతవార్త):*
మధిర పట్టణంలోని శ్రీసంధ్య మోటార్స్ హీరో షోరూమ్‌లో న్యూడెస్టినీ 125 ద్విచక్రవాహనాన్ని గురువారం మునిసిపల్ కమిషనర్ సంపత్ ఆవిష్కరించారు. న్యూడెస్టినీ 125ద్విచక్రవాహనంలో స్మార్ట్ ఫీచర్స్, బ్లూటూత్, మొబైల్ ఛార్జింగ్, ఫ్రంట్ ఎలిస్కోఫిక్ సస్పెన్షన్, ఎల్ఈడీ ప్రొజెక్టర్ హెడ్ లాంప్ అండ్ ఎన్ హెస్సుడు లుక్‌తో ఆకర్షణీయమైన కలర్స్‌తో అందుబాటులో ఉంచామని షోరూమ్ అధినేత లక్కిరెడ్డి సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ సిబ్బంది, షోరూమ్ సిబ్బంది, కస్టమర్లు పాల్గొన్నారు.

## విజయలక్ష్మికి కాంగ్రెస్ నాయకుల నివాళి

*మధిరరూరల్, జనవరి 30, (ప్రభాతవార్త):*
మండల పరిధిలోని ఇల్లూరు గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు కోట వెంకటరత్నం సతీమణి విజయలక్ష్మీ ఇటీవల మృతిచెందగా గురువారం ఆమె దశదినకర్మలు జరిగాయి. ఆమె చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, కాంగ్రెస్ నాయకులు నిడమానూరి వంశీ, దుంప వెంకటేశ్వర్‌రెడ్డి, కర్నాటి రామారావు, అద్దంకి రవికుమార్, ఆదూరి శ్రీనివాస్, బొల్లెద్దు రాజేంద్ర, అల్లాడి గోపాలరావు, పత్తేపురపు సంగయ్య, కోట రామారావు, అద్దంకి పూర్ణయ్య, కోట జయరాజు, ఇనపనూరి కుమార్, కోట వెంకటేశ్వర్లు, కోట డేవిడ్ పాల్గొన్నారు.

## పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి



*కూసుమంచి, జనవరి 30 (ప్రభాతవార్త) :*
ఉపాధిహామీలో పనిచేస్తున్న ఉద్యోగులకు పెండింగ్ జీతాలు వెంటనే అందించాలని కూసుమంచి ఏపీవో ఆధ్వర్యంలో ఉద్యోగులు ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో వారు సమస్యలతో కూడిన వినతిపత్రం అందించి మాట్లాడారు. గడిచిన రెండు నెలలుగా తమకు జీతాలు రాక నానా అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న నాలుగు పథకాలలో ముఖ్యమైన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించి సెలవు దినాలతో సంబంధంలేకుండా పనిచేశామని, అయినా తమపై కనికరం చూపడంలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రతినెల 1వతేదీన జీతంపడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంపీడీవోగా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి ఉద్యోగులు పాల్గొన్నారు.

## సీడీసీ చైర్మన్‌ను సన్మానించిన జర్నలిస్టులు



*కూసుమంచి, జనవరి 30 (ప్రభాతవార్త) :*
చెరుకు అభివృద్ధి మండలి (సీడీసీ) చైర్మన్‌గా నియామకమైన యరబోలు సూర్యనారాయణరెడ్డి (వైఎస్ఆర్)ని జర్నలిస్టుల బృందం ఘనంగా సన్మానించారు. గురువారం కూసుమంచి మండలం ఈశ్వరమాధారంలోని వైఎస్ఆర్ నివాసంలో వారు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. సీడీసీ చైర్మన్‌గా ఎంపికైన సందర్భంగా వారు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు మట్టే దేవేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి సూర్యనారాయణ రెడ్డి చేసిన సేవలను గుర్తించి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సీడీసీ చైర్మన్‌గా నియమించడం అభినందనీయమన్నారు. పార్టీల కతీతంగా నిత్యం ప్రజల్లో ఉండే వైఎస్ఆర్ భవిష్యత్తులో మరెన్నో ఉన్నతశిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఇరుగు శ్రీను, గోవింద వెంకట్, కొమ్ము ప్రభాకర్ ఉన్నారు.

## సీడీసీ చైర్మన్ యర్రబోలుకు ఘన సన్మానం

*కూసుమంచి, జనవరి 30 (ప్రభాతవార్త) :*
సీడీసీ చైర్మన్‌గా నియమించబడ్డ యర్రబోలు సూర్యనారాయణరెడ్డి నియమించబడటం అభినందనీయమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం క్యాంపు కార్యాలయంలో వైఎస్ఆర్‌కు నాయకుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకోసం సూర్యనారాయణరెడ్డి సేవలు గుర్తించిన పార్టీ ఆయనకు సీడీసీ చైర్మన్‌గా నియమించిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడేవారికి పదవులు వాటంతట అవే వస్తాయని తెలిపారు. కష్టే ఫలి.. ఊరికే అనలేదని, ఎందుకంటే కష్టపడేవారికి వారి సేవలను పార్టీ ఎప్పటికీ గుర్తుంచుకుని కాస్త ఆలస్యం జరిగినా న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా సీడీసీ చైర్మన్‌గా నియమించబడిన సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతను అప్పగించిన మంత్రి పొంగులేటికి కృతజ్ఞతను తెలుపుకుంటున్నట్లు తెలిపారు. తనపై ఇంతటి గురుతర బాధ్యత ఉంచిన పార్టీ నియమనిబంధనలకు లోబడి రైతులందరికీ న్యాయం చేసేందుకు తనవంతుగా కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండీ హఫీజుద్దీన్, యడవల్లి రాంరెడ్డి, పెంద్ర అంజయ్య, ఎండీ ఖలీం, కేశవరెడ్డి, మొక్క ఉపేందర్, మీరా, సైదులు, అంజిరెడ్డి, బెజవాడ శ్రీకాంత్, చిన్నం సంగయ్య, అంతోటి వెంకన్న, మాలె రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## మహాత్మా గాంధీ కి వినతి పత్రం



*దమ్మపేట,ఏజెన్సీ,జనవరి 30 ప్రభాతవార్త*
:కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని దమ్మపేట ఎంపీడీవో కార్యాలయంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు స్థానిక నాయకులతో కలిసి వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా మెచ్చ నాగేశ్వరరావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగ కాంతరావు సూచనలతో కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలు చేయాలని మహాత్మా గాంధీ విగ్రహానికి స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి హామీలు అమలు చేయాలని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చామన్నారు. 100 రోజుల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తానని కల్ల బుల్లి మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ 420 రోజులు గడిచిన ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని లేనిపక్షంలో హామీలు అమలు చేసేంతవరకు ప్రజలతో కలిసి పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా మాజీ అధ్యక్షులు రావు జోగేశ్వరరావు, నియోజకవర్గ నాయకులు ధార యుగంధర్, మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి దొడ్డ రమేష్, అబ్దుల్ జిన్న, పాకనాటి శ్రీను, యార్లగడ్డ శ్రీను, గోపి, కొండ్రు ముచ్చు నాగరాజు తదితరు లు పాల్గొన్నారు.

## డాక్టరేట్ సాధించిన డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్



*మధిరరూరల్, జనవరి 30, (ప్రభాతవార్త):*
మధిర ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ మందడి రవీంద్రారెడ్డి డాక్టరేట్ సాధించారు. మధిరలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్‌గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న చరిత్ర విభాగపు అసిస్టెంట్ ప్రొఫెసర్ మందడి రవీంద్రారెడ్డికి డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటిస్తూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ విభాగం ప్రకటన విడుదల చేసింది. ఆయిల్ సీడ్స్ కల్టివేషన్ ఇన్ హైదరాబాద్ స్టేట్ యాన్ ఎనలిటికల్ స్టడీ ఫ్రమ్ 1911-1948సీఈ అనే అంశంపై పరిశోధనా సిద్ధాంత గ్రంథాన్ని సార్వత్రిక విశ్వవిద్యాలయం చరిత్ర విభాగం సోషల్ సైన్సెస్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.దయాకర్ పర్యవేక్షణలో రవీంద్రారెడ్డి సమర్పించినందుకుగానూ డాక్టరేట్ డిగ్రీని ప్రకటించారు. గురువారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో డాక్టరేట్ సాధించిన రవీంద్రారెడ్డిని అధ్యాపకులు, సిబ్బంది శాలువా, బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి.అరుణ, అధ్యాపకులు డాక్టర్ ఎస్.ఇందిర, డాక్టర్ పి.సుజాత, షేక్.అఫ్రోజ్, డాక్టర్ సుబ్బరాజు, పణీంద్రకుమార్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# 24 పాఠశాలల్లో మన ఊరి మనబడి పనులు పూర్తి

### బిల్లులకు మాజీ సర్పంచుల నిరీక్షణ నిధులు విడుదల లో ప్రభుత్వం తీవ్ర జాప్యం సుమారు కోటి రూపాయల పెండింగ్ బిల్లులు

కారేపల్లి జనవరి 30 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని లక్ష్యం మంచిదే కానీ పనులు పూర్తిచేసి నెలలు దాటుతున్న బిల్లులు చెల్లింపుల్లో జరుగుతున్న తీవ్ర జాప్యం పలువురు మాజీ సర్పంచులకు ఆర్థికపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు పలువురు పనులు ప్రారంభించినప్పుడు సర్పంచులుగా కొనసాగిన వారు నేడు మాజీ లయ్యారు దీంతో చేసిన పనులకు బిల్లులు చెల్లింపులు ఎన్ని నెలలు పడుతుందోనని ఆందోళన చెందుతున్నారు సింగరేణి మండలం లో మన ఊరు మనబడి కార్యక్రమానికి సంబంధించి పాఠశాలల్లో పనులు పూర్తి చేయాలని జిల్లా అధికారులు ఆదేశించిన మేరకు సంబంధిత కాంట్రాక్టర్లు అప్పులు చేసి పనులు పూర్తి చేశారు అయితే నిధుల విడుదలలో తీవ్ర జాప్యం జరుగుతుండడంతో పూర్తయిన పనులకు పైకము వడ్డీలకు తీసుకువచ్చి పూర్తి చేస్తే బిల్లుల చెల్లింపులో ఎందుకు జాప్యం జరుగుతుందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ నెలాఖరులోపు బిల్లులు చెల్లించకపోతే పాఠశాలలకు తాళాలు వేసి



ఆందోళన చేపట్టాల్సిన పరిస్థితి నెలకొంటుందని తెలిపారు దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి సింగరేణి మండలంలో మన ఊరి మనబడి కార్యక్రమం కింద మండలంలో 42 పాఠశాలల్లో 24 ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన పనులు పూర్తయ్యాయి ప్రస్తుతం కొన్ని పాఠశాలల్లో పనులు నిర్వహిస్తున్నారు కాగా చేసిన పనులకు సంబంధించి సుమారు కోటి రూపాయలకు పైగా ప్రభుత్వం బిల్లులు చెల్లించాల్సి ఉంటుంది. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగాప్రభుత్వ పాఠశాలల రక్షణకు ప్రహరీల, నిర్మాణం తాగునీటి సౌకర్యం, వంట గదులు, ఫ్లోరింగ్, విద్యుత్ సౌకర్యం, మూత్రశాలలు, ఫర్నీచర్, మధ్యాహ్న భోజనం చేసేందుకు డైనింగ్హాల్స్ నిర్మాణం, మౌలిక వసతుల కల్పనకు సర్కార్ నిధులు మంజూరు చేసింది. జాతీయ ఉపాధిహామీ పథకం నిధులను ఈ పనులకు కేటాయించారు. పేరుపల్లి రెండు ప్రాథమిక పాఠశాలలో పనులు పూర్తి చేసిన మాజీ సర్పంచ్ అజ్మీర నాగేశ్వరరావుకు 13 లక్షల రూపాయలకు పైగా పెండింగ్ బిల్లులు రావలసి



ఉంది ఇప్పటివరకు కేవలం మూడు లక్షల 4000 రూపాయలకు వచ్చినట్లు తెలిపారు అదేవిధంగా సూర్య తండ మాజీ సర్పంచ జర్పుల శాంతి హచ్కు 8 లక్షలకు పైగా భాగ్యనగర్ తండా సర్పంచి ఇస్లావత్ సుజాత బన్సీలాల్ సుమారు 12 లక్షల పైగా పూర్తి చేసిన పనులకు బిల్లులు చెల్లించాల్సి ఉంటుంది ఇకపోతే కొన్ని పాఠశాలలకు బిల్లుల చెల్లింపుల్లో జాప్యం జరుగుతుండడంతో అసంపూర్తి పనులు జరిగాయి ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి పూర్తయిన పనులకు బకాయిలు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది . దీనికి సంబంధించి మండల విద్యాశాఖ అధికారి జయరాజును వివరణ అడగ్గా 24 పాఠశాలల్లో మన ఊరు మన బడి కింద ప్రారంభించిన పనులు పూర్తయ్యాయని పెండింగ్ బిల్లులు రావాల్సి ఉంటుందన్నారు. పూర్తిచేసిన పనులకు సంబంధించి జిల్లా అధికారులకు నివేదిక ఇచ్చామన్నారు. ప్రభుత్వము నుండి నిధులు విడుదల కాగానే పెండింగ్ బిల్లులు చెల్లిస్తామన్నారు.

# వైరాలో మెజిస్ట్రేట్ కోర్టు ఏర్పాటు చేయాలని హైకోర్టు జడ్జికి వినతి

వైరా, జనవరి30,ప్రభాతవార్త:

వైరా, కొణిజర్ల, తల్లాడ, ఏన్కూరు, చింతకాని మండలాల ప్రజలు ప్రస్తుతం కోర్టు కేసుల నిమిత్తం మధిర, సత్తుపల్లి, ఖమ్మం వెళ్లాల్సి వస్తుంది. బలహీన వర్గాలు, మహిళలు, సీనియర్ సిటిజన్లకు న్యాయం పొందడంలో ఆర్థికపరంగా రవాణాపరంగా అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని వైరా నియోజకవర్గ కేంద్రం అయిన వైరాలో మేజిస్ట్రేట్ కోర్టు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, కోర్టులు లేకపోవడం వలన కక్షిదారులు, న్యాయవాదులు ఇబ్బందులు పడాల్సిన వస్తుందని, కోర్టు విచారణలకు ఇబ్బందులు పడాల్సిన వస్తుందని, కోర్టు విచారణలకు హాజరుకావడం చాలా కష్టంగా మారిందని, అందువలన వైరా మండల కేంద్రంలో కోర్టు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. 2009లో వైరా నియోజకవర్గంగా మారినప్పటికి వైరా నుండి దాదాపు 35-45 కిలోమీటర్ల దూరంలో ఉన్న మధిరలో కోర్టుకు లేదా సత్తుపల్లి కోర్టుకి వెళ్లాల్సి వస్తుందని అదే వైరాలో కోర్టు ఏర్పాటు చేసేనత ప్రయోజనకరంగా ఉంటుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రమైన వైరాలో మేజిస్ట్రేట్ కోర్టు సముదాయం ఏర్పాటు చేయాలని అభ్యర్థిస్తూ ఖమ్మం జిల్లా కోర్టు రెండో సీనియర్ సివిల్ కోర్టు ప్రారంభం కోసం విచ్చేసిన తెలంగాణ హైకోర్టు జడ్జి ఖమ్మం జిల్లా పోర్టు పోలియో అడ్మినిస్ట్రేటివ్ జడ్జి సాయి సుధకి వినతిపత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నేరెళ్ళ శ్రీనివాసరావు, ప్రధాన



కార్యదర్శి చింతనిప్పు వెంకట్, పలువురు ఎగ్జిక్యూటివ్ మెంబర్లు వైరా ప్రాంతానికి చెందిన న్యాయవాదులు సంపసాల వరదరాజు, బండారు నరేష్‌బాబు, లగడపాటి కృష్ణమోహన్, లగడపాటి నెహ్రూ, చెరుకూరి సుబ్రమణ్యం, ఇజ్జగాని శ్రీనివాసరావు, కుమారి ఫణిహారం, లిఖిత తదితర ప్రముఖులు న్యాయవాదులు వినతిపత్రం సమర్పించిన వారిలో ఉన్నారు.

## తల్లాడలో గాంధీ వర్ధంతి వేడుకలు



తల్లాడ, జనవరి 30, ప్రభాతవార్త

జాతిపిత మహాత్మాగాంధి వర్ధంతి సందర్భంగా గురువారం తల్లాడ జట్పిఎస్ఎస్ ఉన్నత పాఠశాల నందు తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధి విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కటికి కిరణ్‌కుమార్, వారాల అజయ్, షేక్ జమాల్, బుజ్జిబాబు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతి పిత గాంధీ వర్ధంతి వేడుకలు

పెనుబల్లి, జనవరి 30, ప్రభాతవార్త



జాతి పిత మహాత్మాగాంధి వర్ధంతి వేడుకలను పెనుబల్లి మండల వ్యాప్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధి చిత్రపటాలకు పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు అందించిన మన జాతి పిత మహాత్మాగాంధి సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని లంకాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గాంధి వర్ధంతి సందర్భంగా గాంధి చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్స్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలిచిన మహాత్మా గాంధీ

కారేపల్లి జనవరి 30 ప్రభాతవార్త



భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలిచిన మహాత్మా గాంధీ సమాజంలో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ నేతలు అన్నారు. కారేపల్లి లో గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగాంధీజీ చూపిన బాటలో నడస్తూ అయన ఆశయాలను నేటితరం కొనసాగించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. దేశం కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన ఆణిముత్యం గాంధీ అని అన్నారు. సత్యం, అహింసా సిద్ధాంతాల ద్వారా ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించిన మహనీయుడని కొనియాడారు. గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యం సాధించడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జాతి వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప యోధుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీనియర్ నాయకులు పాటి నర్సయ్య మాజీ ఎంపిటిసి గడ్డం వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ బద్రి నాయక్ బండారు నాగేశ్వరరావు, సట్టు వీరభద్రం, చాంద్ బాషా గమిడి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

## కడవరకు కమ్యూనిస్టుగా కుంజా వెంకన్న




కారేపల్లి జనవరి 30 ప్రభాతవార్త

ప్రజానాట్యమండలి కళాకారుడుగా ఎర్రబోడు శాఖ సభ్యుడిగా జీవన పర్యంతం ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కళాకారుడిగా కమ్యూనిస్టు పార్టీ సభ్యుడిగా పనిచేసిన కుంజా వెంకన్న ధన్యజీవి అని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దుగ్గి కృష్ణ కొనియాడారు. ఎర్ర బోడు శాఖ సభ్యుడు కుంజా వెంకన్న సంస్మరణ సభ గురువారం నిర్వహించారు. కమ్యూనిస్టులు అంటే ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం తమకున్న శక్తిని యుక్తిని ప్రాణాలను సమాజం కోసమే ధారపోస్తారని అన్నారు. పార్టీలో కడవరకు పనిచేశారని అనారోగ్య ఆర్థిక సమస్యలు ఎర్రజెండా మోయడం అంత సులభం కాదని తెలిపారు. పాలకవర్గాల నిర్బంధాలను సైతం లెక్కచేయకుండా పోడు సమస్యలపై పోరాడారని ప్రజా కళాకారుడిగా పార్టీ అభివృద్ధి కోసం నిత్యం పనిచేశారని పేర్కొన్నారు. వెంకన్న మృతి పార్టీకి తీరని లోటని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న మతోన్మాద ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి చైతన్యపరిచి పోరాడటమే కార్యకర్తలు ఇచ్చే నిజమైన నివాళి పిలుపునిచ్చారు. కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కే నరేంద్ర పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు వజ్రామారావు మండల కమిటీ సభ్యులు పండగ కొండయ్య, యనమనగండ్ల రవి, వల్లభనేని మురళి,రేగళ్ల మంగయ్య పార్టీ సీనియర్ నాయకులు కరపడి సీతారాములు మన్యం బ్రహ్మయ్య, పూజట్ల గోవిందరావు, దమ్మాలపాడు ప్రభాకర్, మాజీ సర్పంచ్ కురసం సత్యనారాయణ, కుందనపల్లి పవన్,సురభి నరేష్, అయినాల వెంకటేశ్వర్లు, కురసం శ్రీను, కుటుంబ సభ్యులు కుంజా సర్వీస్ రామకృష్ణ శైలజ తదితరులు పాల్గొన్నారు.

# వేంసూరులో గాంధీ వర్ధంతి వేడుకలు



**వేంసూర్,జనవరి 30 ప్రభాతవార్త.**

వేంసూర్ మండలం లోని మర్లపాడు గ్రామంలో 30వ తారీకు గురువారం రోజున సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా.రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు.గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుచ్చకాయల.సోమిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర్ల చంద్రశేఖర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ ఫైజుద్దీన్,మాజీ సర్పంచ్ రేగళ్ల పావని,శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచులు మేడ వెంకటేశ్వరరావు,పల్లెవాడ నరసింహారావు,నాయుడు ధనలక్ష్మి,బాపూజీ,గరికపాటి శ్రీను,కణమతి రెడ్డి,వెంకటేశ్వర రెడ్డి,మట్టా యూత్ యువసేన అధ్యక్షులు ఫక్రుద్దీన్,చంటి,మల్లెల్లి నరసింహారావు,నర్సా రెడ్డి,బింగి గాంధీ,మాజీ జెడ్పిటిసి సభ్యులు బొమ్మన పోయిన వెంకటేశ్వరరావు,భూక్య నాగులు,కుర్నెల్లి అశోక్,తోట కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పిఎఫ్ ఈఎస్ఐ ను సక్రమంగా అమలు చేయాలి

**సత్తుపల్లి జనవరి 30 ప్రభాత వా ర్త**



మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ లను సక్రమంగా అమలు చేయాలని తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (గిగీది। అనుబంధం) ఆధ్వర్యంలో సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో ధర్నా చేసి గురువారంమేనేజర్ శ్రీనివాస్ కి వినతి పత్రి ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (గిగీది।) జిల్లా నాయకులు అమర్లపూడి శరత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే 60 వేలమంది మున్సిపల్ కార్మికులు 17 కార్పొరేషన్లు 129 మున్సిపాలిటీలలో పనిచేస్తున్నారని వేతనాలకు సంబంధించి 2021 పిఆర్సి నివేదిక జీవో 60 ప్రకారం వేతనాలు అందుతున్నాయి కానీ ఈ మూడు సంవత్సరాలలో ధరల పెరుగుతున్న కార్మికుల జీతాలు మాత్రం పెరగటం లేదని దీనితో కార్మికుల తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని శరత్ ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఒక రకమైన పనికి ఎక్కువ తక్కువ జీతాలు ఇస్తున్నారని, 2016 సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని ఈ తీర్పు ప్రకారం పర్మినెంట్ కార్మికులకు ఇస్తున్న మాదిరిగా జీతాలు ఇవ్వాలని సమాన పనికి సమాన వేతనాలు అమలు చేసి వారిని ఆదుకొని మున్సిపల్ వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించాలని వారు అన్నారు. పిఎఫ్ ఈఎస్ఐ లో ఏడున్నర లక్షల వరకు బెనిఫిట్ కు అర్హులు అలాగే 10 సంవత్సరాలు పిఎఫ్ సభ్యులైన వ్యక్తికి 58 సంవత్సరాలు తర్వాత పెన్షన్ మరియు పిఎఫ్ సభ్యులు మరణిస్తే భార్య భర్త మరియు 25 సంవత్సరాలు వచ్చేవరకు ఇద్దరు పిల్లలకు పెన్షన్ అందుతాయి కానీ పిఎఫ్ సక్రమంగా చెల్లించకపోవడం వలన పిఎఫ్ సభ్యులకు నష్టం జరుగుతుందని కనుక పిఎఫ్ ప్రతినెల సక్రమంగా చెల్లించేటట్లు కేవైసీ పెండింగ్ ఉంటే సరిచేసి కార్మికులకు న్యాయం చేయగలరని శరత్ అధికారులను కోరారు. వేతనాలు చెల్లింపు చట్టం ప్రకారం ప్రతినెల 10వ తేదీ లోపు వేతనాలు చెల్లించి ఆలస్యంగా వేతనాలు ఇవ్వటం చట్ట వ్యతిరేకమని చట్టం ప్రకారం 10 రేట్లు నష్టపరిహారం కార్మికులకు ఇవ్వాల్సి వస్తుందని కనుక ప్రతి నెల 10వ తేది లోపు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం అలాగే మున్సిపల్ కార్మికులకు అపరిశుభ్రమైన పనులలో మునిగి తేలుతున్నారు కార్మికులకు రక్షణ పరికరాలు సబ్బులు నూనెలో ప్రతినెల సక్రమం అందించాలని శరత్ కోరారు.ఈ కార్యక్రమంలో పూచి రవి టి పుల్లారావు కాంతమ్మ నాగమ్మ అర్జున్ రావు సాంబ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మేనేజర్ ని సన్మానించిన సింగరేణి ఉద్యోగులు

**సత్తుపల్లి జనవరి 29 ప్రభాత వార్త**

సింగరేణి ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్(7856/2001) కొత్తగూడెం ఏరియా వర్కింగ్ ప్రెసిడెంట్ ధారా భీమయ్య మరియు జె.వి.ఆర్.ఓ.సి.పి ఎస్టీ సంఘం పిట్ కార్యదర్శి భాస్కర్ లాల్ ఆధ్వర్యంలో మణుగూరు నుండి సత్తుపల్లి జె.వి.ఆర్. ఓ.సి.పి కు గని మేనేజర్గా బదిలీపై వచ్చిన బెజ్జంకి రాజేశ్వరరావు ని బుధవారంఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా గని మేనేజర్ బెజ్జంకి రాజేశ్వరరావు మాట్లాడుతూ, ఉద్యోగుల సంక్షేమం కోసం అసోసియేషన్ చేస్తున్న కృషిని ప్రశంసించారు. కార్మికుల సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకురాగలిగితే వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు వీరభద్రు, మోతిలాల్, వినయ్ కుమార్, రాజారామ్, రమేష్, కిరణ్, సురేష్ దాస్, సక్రు, తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

## హైపర్ మార్కెట్కు జరిమానా విధించిన కమిషనర్

**సత్తుపల్లి జనవరి 29 ప్రభాతవార్త**




సత్తుపల్లి పట్టణంలోని ప్రముఖ హైపర్ సూపర్ మార్కెట్ ముందు చెత్తాచెదారం వేయటంతో మున్సిపల్ కమిషనర్ రవిబాబు 2000 రూపాయలు జరిమానా విధించారు. పట్టణంలోనే లలిత కుమార్ ఆస్పటల్ వీధిలో కమిషనర్ రవిబాబు బుధవారం ఉదయం పరిశీలనకు వెళ్ళిన సమయంలో మార్కెట్ ముందు చెత్తాచెదారం కనపడటంతో కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేసి ఆ మార్కెట్ యాజమాన్యంను మందలించి 2000 రూపాయలు జరిమానా విధించారు. పట్టణంలోని వీధులన్నీ పరిశుభ్రంగా ఉంచాలని ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించి రోడ్లపై చెత్తాచెదారం వేసినట్లయితే అట్టి వారిపై జరిమానాలు విధించే చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిషనర్ రవిబాబు హెచ్చరించారు.

## పదవి విరమణ చేసిన అంగన్వాడీ టీచర్



**సత్తుపల్లి జనవరి 29 ప్రభాత వా ర్త**

సత్తుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని కిష్టారం సర్కిల్ పరిధిలో అంగన్వాడి టీచర్ గా పనిచేస్తున్న టి పున్నమ్మ బుధవారం పదవి విరమణచేశారు. ఈ సందర్భంగా కిష్టారం సర్కిల్ పరిధిలో జరిగిన సమావేశంలో పలువురు టీచర్లు తో ప్రాజెక్టు అధికారి ఎన్ కనకదుర్గ హాజరై పున్నమును ఘనంగా సన్మానించారు. అంగన్వాడి టీచర్ గా బాధ్యతాయుతంగా సేవల అందించిమంచి పేరు తెచ్చుకున్నారని పున్నమ్మ ను ఈ సందర్భంగా పిఓ కనకదుర్గ కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు మహాలక్ష్మి రజిని గంగాజలం సుజాత లతో పాటు కార్యాలయ ఉద్యోగి వెంకటేశ్వర్లు టీచర్లు రాణి నాగమణి తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

## ఆలయ నిర్మాణానికి రిటైర్ ఇంజనీరు రూ58,116 లు విరాళం

**సత్తుపల్లి జనవరి 30 ప్రభాతవార్త**



సత్తుపల్లి పట్టణంలోని ద్వారకాపురి కాలనీ ఏడవ వీధిలో నూతనంగా నిర్మిస్తున్న లక్ష్మి ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి ఖమ్మం వాస్తవ్యులు రిటైర్డ్ ఇంజినీర్ వడ్డేపల్లి సదానందం శ్రీమతి సదాలక్ష్మి కుమారులు సదా శ్రీధర్ శ్రీమతి శ్వేత లు నిర్మాణం జరుగుతున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయానికి గురువారం వచ్చి నిర్మాణం చూసి ధర్మకర్తలుగా 58,116 రూ.లు కమిటీ బాధ్యులకు విరాళంగా అందించారు. వీరులోగడ 11,116 రూ.లు సమర్పించారు. వారిని వారి కుటుంబాన్ని వెంకటేశ్వర స్వామి చల్లగా చూడాలని కోరుకుంటూ ... దేవాలయ నిర్మాణ బాధ్యులు ద్రోణంరాజు మల్లికార్జున శర్మ ప్రతిష్ట కమిటీ చైర్మన్ శ్రీ వందనపు సత్యనారాయణ గ్యాస్ శాశ్వత అధ్యక్షులు రాగాల చంద్రారెడ్డి ట్రస్ట్ చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్ ట్రస్ట్ కోశాధికారి రాగాల రమేష్ రెడ్డి వారిని శేష వస్త్రంతో సత్కరించి కృతజ్ఞతలు తెలియపరిచారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో గాంధీ వర్ధంతి వేడుకలు





**కల్లూరు, జనవరి 30, ప్రభాతవార్త**

కల్లూరు వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి చందర్రావు ఆధ్వర్యంలో గాంధి వర్ధంతి సందర్భంగా గాంధి విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చలవాది నగేష్, టౌన్ అధ్యక్షులు అనుముల శ్రీనివాసరావు, ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు సంకా రాంబాబు, కోశాధికారి సముద్రాల పుల్లారావు, రాయల నాగేశ్వరరావు, మిట్టపల్లి రాఘవరావు, మిట్టపల్లి వెంకటేశ్వరరావు, దోసపాటి శ్రీనివాసరావు, సిద్దంశెట్టి మధుసూధన్రావు తదితరులు పాల్గొన్నారు.

## రేపు బహిరంగ వేలం పాట ఆహ్వానం

**కల్లూరు, జనవరి 30, ప్రభాతవార్త**

కల్లూరు పట్టణంలోని పుల్లయ్య బంజర రోడ్లో గల శ్రీ కాశ్మీర మహదేవ క్షేత్రం (అప్పయ్యస్వామి) నందు ఫిబ్రవరి 25వ తేదీ నుండి 27వ తేదీ వరకు నిర్వహించబోయే శ్రీ మహాశివరాత్రి జాతరను పురస్కరించుకుని ఫిబ్రవరి 01వ తేదీ శనివారం ఉదయం గం. 11 లకు బహిరంగ వేలం ప్రకటన నిర్వహిస్తున్నట్లు శివాలయ మేనేజర్ ఎస్వీడి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. లడ్డూ ప్రసాదం పాటకు ధరావత్తు రూ. 10,000లు చెల్లించాలని, మిఠాయి షాప్కు రూ. 10,000, కొబ్బరికాయ పాటకు రూ. 10,000, కొబ్బరిచిప్పలు ప్రోగు చేసుకునే హక్కు పాటకు రూ. 3,000లు చెల్లించాలని ఇవన్నీ 25వ తేదీ నుండి 27వ తేదీ వరకు మాత్రమే నని, ఈ వేలం పాటలో పాల్గొనదలచిన వారు పైన చూపిన ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనాలని, వేలం పాట కాల పరిమితి ది. 25.2.2025 నుండి ది. 27.2.2025 అనగా మూడు రోజులు మాత్రమేనని వారు తెలిపారు.

## నల్ల దోమ నివారణకై ఫాగింగ్

**కల్లూరు, జనవరి 30, ప్రభాతవార్త**



కల్లూరు మేజర్ గ్రామపంచాయితీలో స్పెషల్ ఆఫీసర్ ఆదేశాల మేరకు నల్ల దోమ నివారణకై గ్రామ పంచాయితీ ఈఓ నందిశెట్టి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు గురువారం రాత్రి ఫాగింగ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఫాగింగ్ కార్యక్రమం చేపట్టడం పట్ల గ్రామ ప్రజలు పంచాయితీ సిబ్బందిని అభినందించారు.

## శివరామయ్య శాస్త్ర చిత్రపటానికి నివాళి

**కూసుమంచి, జనవరి 29 (ప్రభాతవార్త) :**

ఇటీవల కాలంలో కూసుమంచి మండల కేంద్రంలో అకాల మరణం చెందిన పురోహితుడు శివరామయ్య శాస్త్రి కుటుంబ సభ్యులను ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి బుధవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ముందుగా శివరామయ్య శాస్త్రి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులైన రిటైర్డ్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ దేవులపల్లి ఆంజనేయ శర్మ, కూసుమంచి శివాలయ అర్చకులు శేషగిరి శర్మ,నమస్తే తెలంగాణ విలేకరి రమణ లను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. కార్యక్రమంలో ఏసీపీతోపాటు కూసుమంచి సర్కిల్ సిఐ సంజీవ్, కూసుమంచి,నేలకొండపల్లి ఎస్ఐ లు నాగరాజు,సంతోష్ లు పాల్గొన్నారు.

# 1 నుంచి 3 వరకు శ్రీభక్తరామదాసు జయంతి ఉత్సవాలు







నేలకొండపల్లి, జనవరి 30 ప్రభాతవార్త:

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం నిర్మాత, ప్రముఖ వాగ్గేయకారుడు, పరమ భక్తాగ్రేసరుడైన శ్రీభక్తరామదాసు జన్మస్థలమైన నేలకొండపల్లి లోని భక్తరామదాసు ధ్యాన మందిరం నందు ఫిబ్రవరి 1తేదీ నుంచి 3వ తేదీ వరకు మూడు రోజుల పాటు తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ, జిల్లా కలక్టర్, జిల్లా పాలనా యంత్రాగం, భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం, స్థానిక భక్తరామదాసు విద్వత్ కళాపీఠం సంయుక్త

ఆధ్వర్యంలో శ్రీభక్తరామదాసు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు భక్తరామదాసు విద్వత్ కళాపీఠం అధ్యక్షుడు సాధు రాధాకృష్ణమూర్తి వెల్లడించారు. ఈ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు స్థానిక భక్తరామదాసు ఆడిటోరియంలో ఏర్పాట్లు చేస్తున్నారు. గురువారం నేలకొండపల్లి లోని భక్తరామదాసు ధ్యాన మందిరం నందు స్థానిక విలేకరులతో భక్తరామదాసు విద్వత్ కళాపీఠం అధ్యక్షుడు సాధు రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ ఫిబ్రవరి 1వ తేదీన ఉదయం గంటలు 7-15నిమిషాలకు శ్రీభక్తరామదాసు ధ్యాన మందిరం నందు గోపూజ, శ్రీసీతారామచంద్రస్వామి, శ్రీభక్తరామదాసు దేవతామూర్తుల విగ్రహాలకు అభిషేకములు, పూజాదికములు, ఉదయం గంటలు 8-30 నిమిషాలకు నగర సంకీర్తన, ఉదయం 9గంటలకు శ్రీభక్తరామదాసు కాంస్య విగ్రహంకు పురుష సూక్త విధానంతో భద్రాచలం దేవస్థానం వేదపండి తులతో అభిషేకములు, పూజలు, ఉదయం 10గంటలకు శ్రీభక్తరామ దాసు జయంతి ఉత్సవముల ప్రారంభోత్సవసభ జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ సభకు ముఖ్య అతిధిగా రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, గౌరవ అతిధులుగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, జౌళిశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, ఎక్సైజ్‌శాఖా మంత్రి జూపెల్లి కృష్ణారావు, ఆత్మీయ అతిధులుగా రాజ్యసభ సభ్యులు బండి పార్ధసారధిరెడ్డి, రవిచంద్ర, రేణుకాచౌదరి, పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి, ఎమ్మెల్సీలు తాతా మధుసూదన్, చింతపండు నవీన్ (తీన్మార్ మల్లన్న,) రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కలక్టర్ ముజమ్మిల్‌ఖాన్, రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, భద్రాది శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయం కార్యనిర్వాహణాధికారి రమాదేవి హాజరౌతారని ఆయన చెప్పారు. అనంతరం, ఉదయం గంటలు 10-30 నిమిషాలకు శ్రీభక్తరామదాసు కీర్తనల గోష్టిగానం, సంగీతాభిమానుల చేత రామదాసు కీర్తనల గానం, భజనలు, సంగీత, నృత్య కార్యక్రమాలు జరుగుతాయని ఆయన చెప్పారు. అలాగే, 2వ తేదీన సంగీత కార్యక్రమం, సంగీత సభ, రామదాసు కీర్తనల గానం, భజనలు, హనుమాన్ చాలీసా సామూహిక పారాయణం, వీణా వాదనము, సంగీత,నృత్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. అంతేకాక, 3వ తేదీన సంగీత కార్యక్రమాలు, భజనలు, రామదాసు కీర్తనల గానం జరుగుతుందని ఆయన తెలిపారు. సాయంకాలం జరిగే భక్తరామదాసు జయంతి ఉత్సవాల ముగింపు సభకు ముఖ్యఅతిధిగా జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ హాజరౌతారేని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమాలలో సంగీతాభిమానులు, ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భక్తరామదాసు ధ్యాన మందిరం అర్చకులు సౌమిత్రి రమేష్, శ్రీభక్తరామదాసు విద్వత్ కళాపీఠం సభ్యులు పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, నంచర్ల దేవీప్రసాదు తదితరులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## దివ్యాంగులు వ్యాపార రంగంలో రాణించాలి



నేలకొండపల్లి, జనవరి 30 ప్రభాతవార్త:

దివ్యాంగులు వ్యాపార రంగంలో రాణించాల్సిన అవసరం ఎంతో ఉందని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. కొదుమూరి ఫ్యామ్లీ సేవా సంస్థ ఆర్దిక సహకారంతో ఎనేబుల్ ఇండియా ఎస్ఆర్డీఎస్, టిడిజేఏసి వారి ఆధ్వర్యంలో గురువారం

నేలకొండపల్లి నందు దివ్యాంగురాలు ఏర్పాటు చేసుకున్న కిరాణ దుకాణంను ఆయన ప్రారంభించారు. కొదుమూరి సేవా సంస్థ దివ్యాంగులను ఆదుకోవడం సంతోషకరమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్‌ప్రసిడెంట్ రేగూరి హనుమంతరావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్, శ్రీవాసవి భవన్ అధ్యక్షుడు మాటూరి సుబ్రహ్మణం, మాజీ ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, టిడిజేఏసి చైర్మన్ పివి చలమయ్య, ఏఎంసి డైరక్టర్ రవి, దివ్యాంగుల సంఘం ప్రతినిధులు గడిపూడి భాస్కరరావు, బాకి రామకృష్ణ, నవాబ్, ఆకం లక్ష్మీ, హుస్సేన్, నాగేశ్వరరావు, నాగరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుష్టువ్యాధి నివారణే ధ్యేయంగా పని చేయాలి



నేలకొండపల్లి, జనవరి 30 ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరు కుష్టువ్యాధి నివారణే ధ్యేయంగా పని చేయాలని పిహెచ్‌సి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్ వెల్లడించారు. గ్రామాలలోని ప్రజలకు కుష్టువ్యాధి పట్ల తగిన అవగాహన కల్పించాలని చెప్పారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్యం కేంద్రం నందు గల మహాత్మాగాంధీ విగ్రహంకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కుష్టువ్యాధి నివారణ కోసం ఆయన వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు. గ్రామాలలో ఎవ్వరికైనా రాగి వర్ణంతో మొద్దుబారిన మచ్చలు ఉంటే వెంటనే వైద్యాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన చెప్పారు. కుష్టువ్యాధి నివారణ కోసం అన్ని రకాల పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇవ్వనున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ బి.అర్జున్‌గౌతమ్, సిహెచ్‌వో శాంతిరాణి, హెచ్‌ఇవోలు బి.వీరన్న, చంద్రశేఖర్, లెప్రెసీ నోడల్ ఆఫీసర్ జాల ఏడుకొండలు, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంచి నీరు ఇప్పించండి మహోప్రభో...

### -ఖాళీ బిందెలతో బాధితుల నిరసన ఆందోళన



నేలకొండపల్లి, జనవరి 30 ప్రభాతవార్త:

గత రెండేళ్ళుగా త్రాగునీరు సరఫరా జరగక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, తమకు త్రాగేందుకు నీరు ఇప్పించండి మహాప్రభో అంటూ తిరుమలాపురంతండా గ్రామంకు చెందిన త్రాగునీరు దొరకని బాధితులైన మహిళలు, పురుషులు ఖాళీ బిందెలతో గురువారం ఆగ్రామ పంచాయతీ కార్యాలయం ముందు పెద్దఎత్తున నిరసన ఆందోళన నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్ పంచాయతీ కార్యాలయం వద్దకు రాగానే మహిళలు చుట్టుముట్టి గట్టిగా నిలదీసారు. అరుపులు, కేకలతో ఆప్రాంతం మారు మ్రోగిపోయింది. త్రాగేందుకు నీటి కోసం ఊరంతా తిరిగి వెతికి తెచ్చుకోవాల్సి పరిస్థితి వస్తోందని వారు ఆంధోళన వ్యక్తం చేసారు. గ్రామంలో కొందరు గ్రామ పంచాయతీ వాటర్ ట్యాంక్ నుంచి మోటార్‌ల ద్వారా నీళ్ళ ట్యాంక్‌లకు ఎక్కిస్తున్నారని, మరి కొందరు పెద్ద పెద్ద పైపులు వేసుకుని నీటిని తరలిస్తున్నారని వారు ఆరోపించారు. దీని వలన తమ నివాస ప్రాంతంకు త్రాగునీరు రావడం లేదని వారు ఆవేదన చెందారు. అక్రమంగా ఏర్పాటు చేసిన పెద్ద పెద్ద నీటి పైపులను, మోటార్‌లను వెంటనే తొలగించాలని వారు డిమాండ్ చేసారు. తాము ఎన్నో పర్యాయాలు అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకునేవారే కరువైనారని వారు చెప్పారు. ఇప్పటికైనా జిల్లా

ఉన్నతాధికారులు స్పందించి తమకు త్రాగేందుకు నీరు సరఫరా చేయాలని వారు గట్టిగా డిమాండ్ చేసారు. దీంతో ఆగ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్ అప్పటికప్పుడు మండల స్థాయి అధికారులతో మాట్లాడి సమస్యను వివరించి చెప్పారు. రెండు రోజులలో త్రాగునీరు సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని, అక్రమంగా ఏర్పాటు చేసిన నీటి పైపులను, మోటార్‌లను తొలగిస్తామని గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్ హామీ ఇవ్వడంతో బాధితులు ఆంధోళన విరమించారు. ఈ ఆంధోళనా కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకుడు కమదనపు ప్రవీణ్, తిరుమలాపురం తండాకు చెందిన తేజావత్ అరుణ, బాణోత్ నీలిమ, రమావత్ సక్కుబాయి, గుగులోత్ సుజాత, బాణోత్ చంద్రకళ, రమావత్ దేవ, భూక్య భద్రు, భూక్య సురేష్, భూక్య ఉపేందర్‌లతో పాటు మరొక 50మంది బాధితులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలపై బీఆర్ఎస్ పార్టీ నిరసన



పెనుబల్లి, జనవరి 30, ప్రభాతవార్త

అధికారం దక్కించుకునేందుకు కాంగ్రెస్ పార్టీ 420 హామీలను ప్రజలకు ఇస్తామని చెప్పి నేటికి ఏ ఒక్క హామీను కూడా నెరవేర్చకపోవడం పట్ల గురువారం మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు వివిం. బంజర్ రింగ్ సెంటర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం తప్పుడు వాగ్దానాలను నెరవేర్చాలని, ప్రజలకు వెంటనే హామీలను నెరవేర్చాలని కోరుతూ రింగ్ సెంటర్‌లోని గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కనగాల వెంకట్రావు, బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు లక్కినేని వినీల్‌బాబు, మందడపు అశోక్‌కుమార్,

కొప్పుల గోవిందరావు, టివి. రామారావు, వంగా గిరిజాపతి, కనగాల సురేష్‌బాబు, తాళ్ళూరి శేఖర్‌రావు, చలపతిరావు, ఏటుకూరి చిన్నబాబు, మొగిలిపువ్వు వెంకటేశ్వరరావు, పొట్లపల్లి ప్రసాద్, గౌస్‌పాషా, మరకాల చంటి, మరకాల వెంకటి, తావూ నాయక్, దొడ్డపనేని రవి, పొట్లపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎస్ఈయూ క్యాలెండర్ ఆవిష్కరణ

కూసుమంచి, జనవరి 30 (ప్రభాతవార్త) :

కూసుమంచి మండలంలోని మండలస్థాయి అధికారులందరికీ టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా శాఖ అధ్వర్యంలో క్యాలెండర్ అందజేసినట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్ తెలిపారు. గురువారం కూసుమంచి తహసీల్దార్ కరుణశ్రీ, ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, సబ్ రిజిస్ట్రార్ ఎం పద్మ, ఎంఈవో రాయల వీరస్వామికు క్యాలెండర్ అందజేశారు. ఇటీవల కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన యూపీఎస్ విధానం అనేది సీపీఎస్ ఉద్యోగులకు ఉరిలాంటిదన్నారు. పాత పెన్షన్ విధానంలో ఉద్యోగి పదవీవిరమణ చేసిన అనంతరం ఉద్యోగి జీపీఎఫ్‌లో దాచుకున్న డబ్బులు వందశాతం తిరిగి ఇచ్చేస్తారని, సీపీఎస్ విధానంలో అరవైశాతం ఇస్తారని, కానీ యూపీఎస్ విధానంలో మొత్తం సొమ్మును ప్రభుత్వమే తీసుకుంటూ మొండిచేయి చూపిస్తుందని ఆరోపించారు. దీనిలో భాగంగా కేంద్ర ఆర్థికశాఖ జారీ చేసిన యూపీఎస్ గెజిట్ నోటిఫికేషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల అధికారులు మాట్లాడుతూ ఉద్యోగికి పెన్షన్ కల్పించడమనేది ప్రభుత్వాల బాధ్యత అని, ఉద్యోగికి పెన్షన్ అనేది డిమాండ్‌గా మార్చడం బాధాకరమన్నారు. సీపీఎస్ ఉద్యోగులకు పాతపెన్షన్ పునరుద్ధరణ చేయాలనే ఆకాంక్షను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం బంగారయ్య, మండల బాధ్యులు మదనాచారి, నాగేంద్రబాబు, సందీప్, జీ మధు తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణలు గుర్తించి నివేదిక అందించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**నీటి వనరుల ఆక్రమణ, భూసేకరణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

*ఖమ్మం బ్యూరో జనవరి 30, ప్రభాతవార్త :*

ఫిబ్రవరి 12 లోపు నీటి వనరుల ఆక్రమణలు గుర్తించి నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నీటి వనరుల ఆక్రమణ, భూసేకరణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి



సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ..మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి ప్రతి 45 మీటర్లకు ఒక విభాగంగా పరిగణించి వాల్ నిర్మించడానికి ఒక బే యూనిట్ అంటారని, మొత్తం 17 కిలో మీటర్ల స్ట్రెచ్ లో 345 పైగా బే యూనిట్ లుగా నిర్మించాల్సి ఉంటుందని, వీటిలో 8.5 కిలో మీటర్ వరకు ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని, మిగిలిన పట్టా భూమి సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి ముందు అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములలో పనులు జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. వాల్ నిర్మాణానికి అవసరమైన పట్టా భూముల సేకరణకు పట్టాదారు వారీగా మ్యాపింగ్ చేసి వివరాలు అందించాలని కలెక్టర్ తెలిపారు. పట్టాదారులతో ఎప్పటికప్పుడు చర్చలు జరుపుతూ భూ సేకరణ వేగవంతంగా జరిగేలా చూడాలని, రాబోయే 15 రోజులలో ఈ ప్రక్రియ పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులకు కలెక్టర్ సూచించారు. భూమి అప్పగించే కొద్ది భూ సార పరీక్షలు చేసి వాల్ నిర్మాణ పనులు చేపట్టాలని, అవసరమైతే అదనపు బృందాలను రంగంలోకి దింపి పనులు యుద్ధ ప్రాతిపదికన చేసి జూలై వరకు రెటైనింగ్ వాల్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని నీటి వనరుల వద్ద ఆక్రమణకు గురైన భూముల వివరాలను రెవెన్యూ మ్యాప్, నీటిపారుదల మ్యాప్, టౌన్ ప్లానింగ్ రికార్డులను పరిశీలించి సమన్వయంతో గుర్తించి ఫిబ్రవరి 12 లోపు వివరాలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, ఇరిగేషన్, రెవిన్యూ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హలో బీసీ.... చలో వరంగల్

**ఫిబ్రవరి 2న జరిగే బీసీ బహిరంగ సభను జయప్రదం చేయండి**

**బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు మహంకాళి**

*బూర్గంపహాడ్ ,జనవరి 30,ప్రభాతవార్త:*



బీసీలమైన మనం తరతరాలుగా రాజకీయంగా ఆర్థికంగా, సామాజికంగా తీవ్ర అణిచివేతకు గురి అవుతున్నామని బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు మహంకాళి రామారావు అన్నారు . బుధవారం సారపాక లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హలో బీసీ చలో వరంగల్ సభకు జిల్లా వ్యాప్తంగా బీసీలందరూ కదలి రావాలని పిలుపునిచ్చారు .మన బీసీలు తమ సత్తా చాటే దిశగా అడుగులు వేస్తున్నారని జనాభాలో సగ భాగం పైనా ఉన్న అన్ని రంగాలల్లోను తీవ్ర అన్యాయానికి గురవుతున్నామని పేర్కొన్నారు.రాజకీయ యుద్ధభేరి మోగించేందుకు సిద్ధమవుతున్నాం అని హలో బీసీ... చలో వరంగల్ కార్యక్రమం ఫిబ్రవరి 2 వ తారీఖున ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు లక్షలాది మందితో బీసీ రాజకీయ యుద్ధభేరి కార్యక్రమాన్ని తీన్మార్ మల్లన్న, ఆర్ కృష్ణయ్య,ఆధ్వర్యంలో నిర్వహించే సభకు లక్షలాదిగా తరలి రావాలని కోరారు. కులాలు, రాజకీయాలకు అతీతంగా అనేక కుల సంఘాలు, పార్టీ నేతలు, నాయకులు, యువత, కలిసికట్టుగా బీసీలు తరలిరావాలంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బెజ్జంకి కనకాచారి, సెక్రటరీ చీమల పాటి కోటేశ్వరరావు, పినపాక నియోజకవర్గం ఇంచార్జ్ నిదానపల్లి బాలకృష్ణ, బూర్గంపహాడ్ మండల అధ్యక్షులు దాసరి సాంబ,మండల ప్రధాన కార్యదర్శి మేకల నర్సింహారావు, ఉపాధ్యక్షులు చిప్పా రాజు బీసీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రమోషన్ పై బదిలీ అయిన డిటి బాలకృష్ణ

*పినపాక ప్రభాతవార్త, జనవరి 30.*



మండల రెవెన్యూ శాఖ కార్యాలయంలో గత మూడు సంవత్సరాలు రెవిన్యూ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహించిన బాలకృష్ణ రెవిన్యూ శాఖలో ఇటీవల విడుదలైన ప్రమోషన్ జాబితాలో డిప్యూటీ తాసిల్దార్ గా ప్రమోషన్ పొంది భద్రాచలం ఆర్డీవో కార్యాలయానికి బదిలీ అయ్యారు. గడిచిన మూడు సంవత్సరాలలో మండలంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ గా బాలకృష్ణ ఉత్తమ సేవలు అందించారని పలువురు ప్రముఖులు కొనియాడారు. వివాదరహితునిగా పనిచేసే ప్రజలకు అందుబాటులో ఉండి తన విధులు నిర్వహించారు. డిప్యూటీ తాసిల్దార్ గా ప్రమోషన్ పొందినందుకు మండల రెవెన్యూ కార్యాలయ సిబ్బంది బాలకృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు.

## నిర్దేశిత సమయంలోగా టిజి ఐపాస్ దరఖాస్తులను పరిష్కరించాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**టీప్రైడ్ ద్వారా 10 యూనిట్ల ఏర్పాటుకు 33 లక్షల 39 వేల పెట్టుబడి సబ్సిడీ**

**జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటీ జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించిన అదనపు కలెక్టర్**

*ఖమ్మం, జనవరి 30, ప్రభాత వార్త :*



జిల్లాలో పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి కల్పించేందుకు టిజి ఐపాస్ క్రింద వచ్చిన దరఖాస్తులపై నిర్దేశిత సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించి పరిశ్రమల స్థాపన, టిజి ఐపాస్, టి ప్రైడ్ పై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో పరిశ్రమల అనుమతుల దరఖాస్తులను నిర్దేశిత సమయంలోగా పరిష్కరించాలని అన్నారు. జిల్లాలో టీజి ఐపాస్ విధానం అమలవుతున్న తీరును అదనపు కలెక్టర్ ఆరా తీశారు. జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపనకు సంబంధించి వచ్చిన 22 ప్రతిపాదనలలో 15 ప్రతిపాదనలకు వివిధ శాఖల వారు జారీ చేసిన అనుమతులను, తిరస్కరించిన 3 ప్రతిపాదనలను అదనపు కలెక్టర్ సమీక్షించారు. పెండింగ్ లో ఉన్న 4 ప్రతిపాదనలు సైతం తక్షణమే సమీక్షించి నిర్ణయం తీసుకోవాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో టీ ప్రైడ్ పథకం క్రింద నూతనంగా ఏర్పాటు చేసిన 10 ఎస్సీ, ఎస్టీ యూనిట్లకు 33 లక్షల 39 వేల 282 రూపాయల పెట్టుబడి సబ్సిడీని మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జి.ఎం. పరిశ్రమల శాఖ టి. సీతారాం, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస రెడ్డి, జిల్లా హార్టికల్చర్ అధికారి మధుసూదన్, నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్, రైస్ మిల్లుల అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర్ రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల నిండుగా రామయ్య కళ్యాణం

*: భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త:*

భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానం లో గురువారం స్వామి వారి నిత్య కల్యాణం కన్నుల నిండుగా జరిగింది. ఆలయ అర్చకులు ముందుగా ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం ఆరాధన, సేవకాలం, నిత్య బలిహరణ తదితర పూజాది కార్యక్రమాలు యధా విధిగా నిర్వహించారు. అనంతరం బేడా మండపం లో కొలువుతీరిన లక్ష్మణ సమేత శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఉత్సవమూర్తులకి లకు నిత్య కళ్యాణం వైభవంగా నిర్వహించారు. తదుపరి మూల విరాట్ లని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కళ్యాణం చేయించుకున్న భక్తులకు వైదిక పెద్దలు శేష వస్త్రాలను కళ్యాణం లడ్డూలను ప్రసాదాలను అందజేశారు.

# సిగ్గు సిగ్గు

**-పాత్రికేయ రంగానికే కలంకం**

**-ప్రెస్క్లబ్ అధ్యక్షుడి ముసుగులో గంజాయి స్మగ్లింగ్**

**-కన్నెర్ర చేసిన జర్నలిస్టు సంఘాలు**

**-ప్రెస్క్లబ్ నుంచి బహిష్కరించిన సభ్యులు**

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*




జర్నలిజం అంటే ఒక నిబద్ధత, ఒక హుందాతనం, ఒక నిక్కచ్చి, కుటుంబాలను సైతం పక్కన పెట్టి సమయపాలన లేకుండా అలుపెరగని పోరాటం చేసే శ్రమజీవులు అంటూ ప్రజలు కొనియాడుతుంటారు. అదేవిధంగా జర్నలిజం అంటే సమాభివృద్ధికి నాలుగవ స్తంభంలా అభివర్ణిస్తారు. అటువంటి రంగాన్ని కొందరు అక్రమార్కులు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం ఎంచుకుని అడ్డదార్లు తొక్కుతూ తమ పత్రికలు, జర్నలిస్టుల పరువును పణంగా పెడుతున్నారనడానికి నిలువెత్తు నిదర్శనం ఈ చేదు ఘటన. ఇరువురు ప్రబుద్ధులు జర్నలిజాన్ని అడ్డం పెట్టుకుని అక్రమాలకు తెరలేపారు. ఇరువురిలో ఒక సభ్యుడు పేరుపొందిన ప్రెస్క్లబ్కు అధ్యక్షుడిగా సైతం ఎదిగాడు. కానీ అతని వంకర బుద్ధి మారకపోవడంతో మొత్తం పాత్రికేయ లోకమే సిగ్గు పడేలా చేశారు. వివరాలలోకి వెళితే ... బూర్గంపహాడ్ మండలంలో ప్రముఖ ప్రెస్క్లబ్కు అధ్యక్షుడి హోదాలో ఉన్న ఒక వ్యక్తి గురువారం ఉదయం కారులో గంజాయి తరలిస్తూ హైద్రాబాద్లోని నార్కోటిక్స్ శాఖ అధికారులకు భద్రాచలం పట్టణంలోని గోదావరి బ్రిడ్జి వద్ద గల అంతరాష్ట్ర చెక్పోస్టు వద్ద పట్టుబడ్డ సంఘటన మండలంలో కలకలం రేపింది. ఈ మేరకు ఆ శాఖ అధికారుల తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. గురువారం ఉదయం భద్రాచలంలోని అంతరాష్ట్ర చెక్పోస్టు వద్ద వాహన తనిఖీలు నిర్వహించగా ఏపీ 37బీయూ 5216 అనే నెంబర్ గల హుండాయ్ గ్రాండ్ ఐటెం ఆస్తా కారు అనుమానాస్పదంగా కనిపించగా, తనిఖీ చేశారు. అందులో గంజాయి ఉండటాన్ని గమనించి వాహనాన్ని, అందులోని ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన గంజాయి 81.950 కేజీల ఉందని నిర్ధారించారు. కారులో ఉన్న వ్యక్తులను విచారించగా ఛత్తీస్ఘడ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లాకు చెందిన మడవి నంద, భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని బూర్గంపహాడ్ మండలం సోంపల్లి గ్రామానికి చెందిన పండగ వెంకటేశ్వర్లు (వృత్తి : తెలంగాణ కేసరి పత్రిక రిపోర్టర్), బూర్గంపహాడ్ మండలం సోంపల్లి గ్రామానికి చెందిన పండుగ రాములు (వృత్తి : సూర్య పత్రిక రిపోర్టర్)లుగా విచారణలో తేలిందని వెల్లడించారు. పట్టుబడిన గంజాయి విలువ రూ. 20,25,000లు ఉంటుందని నిర్ధారించారు. పట్టుబడిన గంజాయిని, వ్యక్తులను తదుపరి విచారణ నిమిత్తం భద్రాచలం పట్టణ పోలీసు స్టేషన్లో అప్పగించడం జరిగిందని నార్కోటిక్స్ అధికారులు తెలియజేశారు. ఈ ఘటనతో బూర్గంపహాడ్ మండలానికి చెందిన జర్నలిస్టులే కాకుండా భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని జర్నలిస్టులందరూ విస్మయానికి గురయ్యారు. ఎలాంటి రంగంలో ఉండి ఎలాంటి పనులు చేస్తున్నారని నిప్పులు చెరిగారు. ఇటువంటి వారికి సరైన బుద్ధి చెప్పాలని పోలీసు శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా నిందితులు ఉన్న ప్రెస్క్లబ్ నుంచి ప్రెస్సభ్యులు బహిష్కరించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి సద్బుద్ధిని ప్రసాదించండి

**- 420 హామీలపై బీఆర్ఎస్ నేతల నిరసన**

**- గాంధీజి విగ్రహానికి వినతి పత్రం**





పాల్వంచ టౌన్, - ప్రభాతవార్త:

6 గ్యారంటీలు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 420 రోజులు గడచినా వారు ఇచ్చిన హామీలను అమలు చేయడంలేదని, వారు ఇచ్చిన హామీలను అమలు చేసే మంచి బుద్ధిని మహాత్మాగాంధీ ప్రసాదించాలని కోరుతున్నామని బీఆర్ఎస్ నేతలు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. పట్టణంలోని గాంధీజి విగ్రహానికి వినతి పత్రాన్ని అందించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో అలవిగాని హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని, డిక్లరేషన్ల పేరుతో, హామీల పేరుతో, 6 గ్యారంటీల పేరుతో 420 బూటకపు హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి.. 420 రోజులైనా హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఎన్నికల్లో విజయం సాధించి, అధికారంలోకి వచ్చిన రోజు నుండే హామీలపై రకరకాల సాకులతో కాలం వెళ్లదీస్తూ, కొన్ని పథకాలకు ఏవేవో కొర్రీలు పెట్టి లబ్ధిదారులను తగ్గించే ప్రక్రియ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి తో పాటు కాంగ్రెస్ నేతలంతా అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు. 2021 లోనే మా బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మీ బట్టి విక్రమార్క పాల్గొన్నారని, అది మీకు గుర్తు లేదా అన్నారు. కేసీఆర్ మానవతా దృక్పథంతో ఆలోచించి. ప్రతి నిరుపేదకు రేషన్ కార్డులు రావాలనే ఆలోచనతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ఆదాయ పరిమితిని సడలించారని, మేనిఫెస్టోలో మేము పెట్టక పోయినప్పటికీ రేషన్ కార్డు ద్వారా కుటుంబంలోని ఒక్కో వ్యక్తికి ఇచ్చే బియ్యంను 4 కేజీల నుంచి 6 కేజీలకు పెంచడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చి 420 రోజులు దాటుతున్న నాలుగో వంతు ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని, మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 2 లక్షలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామని, కెసిఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన నోటిఫికెషన్స్ ని, కోట్ల ప్రజా ధనంతో సభలు పెట్టి తామే ఇచ్చినట్టు అబద్దాలు పలికి ఇప్పటి వరకు వారికీ జాయినింగ్ ఆర్డర్స్ కూడా ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్, బి ఆర్ యస్ వి పాల్వంచ అధ్యక్షుడు జూపల్లి దుర్గాప్రసాద్, బిఆర్ఎస్ నాయకులు కొత్తచెరువు హర్షవర్ధన్, మారుమూళ్ళ కిరణ్, కొట్టే రాఘవేంద్ర, పూజాల ప్రసాద్, తోట లోహిత్ సాయి పటేల్, కాలేరు అ ఖిల్ మహర్షి, రంజిత్, ప్రసాద్, మైవాలి పండు, రాకేష్, శ్రీను, రామారావు, చందు తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణ తల్లి మృతికి కొత్వాల సంతాపం



పాల్వంచ టౌన్, జనవరి 30 - ప్రభాతవార్త:

టీ న్యూస్ విలేకరి తోట రామకృష్ణ తల్లి మృతి పట్ల రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సంతాపం తెలిపారు. పాల్వంచ శ్రీనివాస కాలనీ కి చెందిన టీ న్యూస్ విలేకరి తోట రామకృష్ణ మాతృమూర్తి రఘునందమ్మ మరణించగా గురువారం ఆయన నివాసంలో మృతదేహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఈ ఆయన వెంట నాయకులు కందుకూరి రాము, దారా చిరంజీవి, చల్లగుండ్ల వీరభద్రం, విలేకరి కొప్పుల రవీందర్, చావా రవి, తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలి

**- సింగరేణి సీఎండీ బలరాం**



కొత్తగూడెం టౌన్, జనవరి 30 - ప్రభాతవార్త:

మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించిన మహనీయులందరి త్యాగాలను నిరంతరం స్మరించుకోవాలని, వారు కలలు గన్న అభివృద్ధి చెందిన భారత దేశం లక్ష్యాల సాధనకు పునరంకితం కావాలని అన్నారు. అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గురువారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఎందరో స్వాతంత్ర్య సమర యోధులు విభిన్న పంథాలో పోరాటాలను కొనసాగించి దేశానికి స్వేచ్ఛను ప్రసాదించేందుకు కృషి చేశారన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని అమరవీరుల దినోత్సవంగా జరుపుకుంటున్నామని, మనం ఈ రోజు స్వేచ్ఛగా జీవించడం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన యోధులందరినీ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (పర్సనల్, పిఅండ్‌పి) జి.వెంకటేశ్వర రెడ్డి, జీఎం(కో ఆర్డినేషన్) ఎస్డి.ఎం.సుభానీ, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్ జనక్ ప్రసాద్, జీఎం లలిత్ కుమార్, సింగరేణి అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కొల్లు పద్మ దంపతులకు సన్మానం



లక్ష్మీదేవిపల్లి, జనవరి 30 - ప్రభాతవార్త:

బీసీ సంక్షేమ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా అధ్యక్షురాలు కొల్లు పద్మ దంపతులను బీసీ నాయకులు, మాజీ ఎంపీటీసీలు పాండురంగాపురం గ్రామానికి గౌరవంగా ఆహ్వానించి ఎంతో ఆప్యాయంగా శాలువాలతో సత్కరించి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒక మహిళ అయినా కానీ మగవారి కంటే కూడ ఎక్కువగా ఎంతో కష్టపడి ఎన్నో అవార్డులను సాదించి 25 సంవత్సరాల నుండి రాజకీయంగా ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ప్రజల మన్ననలతో ఎంపీటీసీ గా ఎన్నో సార్లు గెలిచి సాయం అని వచ్చిన వారికి తనకు తోచినంతలో ఎంతో కొంత సాయం చేస్తూ ప్రతి ఒక్క నాయకుడితో షబాస్ అనిపించుకొన్న టైగర్ మహిళా శిరోమణి, ఎన్నో అవార్డులను సొంతం చేసుకున్న అవార్డు గ్రహీత మా ఆడబిడ్డ దంపతులను మేము సన్మానం చేయడం మాకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ యాదవ్ సంఘ అధ్యక్షుడు మార్గం అంకయ్య యాదవ్, సంఘ నాయకుడు జక్కుల బ్రహ్మయ్య, జక్కుల వెంకటనారాయణ, పోతురాజు, పవన్ ,జగదీష్, గురవయ్య ,ప్రశాంత్ ,బావ్ సింగ్, వాసు, వరుణ్ తదితరులు పాల్గొన్నారు

## నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైన ఉపాధి హామీ ఉద్యోగులు



కామేపల్లి, జనవరి 30 ప్రభాతవార్త:

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులు గురువారం నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైయ్యారు. గత 3నెలల నుంచి వేతనాలను ప్రభుత్వం చెల్లించకపోవడంతో రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు నిరసన కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులు హాజరు కావడం జరిగింది. తక్షణమే ప్రభుత్వం వేతనాలు విడుదల చేసి చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే ప్రతి నెల 1న వేతనాలను చెల్లించాలని కోరారు. న్యాయమైన సమస్యలను పరిష్కరించి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఈ మేరకు ఎంపిడివో జి.రవీందర్. ఎంపివో పి.ప్రభాకర్‌రెడ్డికి లిఖితపూర్వకంగా విన్నవించారు. దీంతో వారు స్పందించి సమస్యను జిల్లా అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో అద్దంకి శ్రీరాణి, ఈసీ దామాల వెంకటేశ్వర్లు, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివవాస్, టెక్నికల్ అసిస్టెంట్‌లు భాస్కర్, బావుసింగ్, సుప్రియ, ఫీల్డ్ అసిస్టెంట్లు మాన్‌సింగ్, అజ్మీర రమేష్ నాయక్, పడిగ ముత్తిలింగం, మంజుల, కమల, కోటేశ్వరరావు, రాంబాబు, చంద్యా, శ్రీను, కృష్ణ, డి.వెంకటనర్సయ్య, పర్శియా, మేట్‌లు పాల్గొన్నారు.

## కామేపల్లిలో మహాత్మాగాంధీ వర్ధంతి



కామేపల్లి, జనవరి 30 ప్రభాతవార్త:

కామేపల్లిలో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాపూజీ సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొడ్డ వేణు, మహిళా అధ్యక్షురాలు బాదావత్ అనురాధ, మాజీ సర్పంచ్‌లుఅజ్మీర రాందాస్ నాయక్, అజ్మీర అర్జున్, కొర్ర ద్వాలి, కాంగ్రెస్ నాయకులు బండి నర్సింహారావు, గ్రామ శాఖ అధ్యక్షులు భూక్యా సీతారాములు, అజ్మీర శివ నాయక్, భూక్యా సుమన్ నాయక్, ఎన్నమాల సుశీల, యన్నమాల డానియల్, కాళంగి చలమయ్య, శ్రీహరి, కేసగాని నాగయ్య, ఆదెర్ల లక్ష్మీనారాయణ, పుచ్చకాయల ప్రభాకర్, గంట కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం

రుద్రంపూర్, జనవరి 30 - ప్రభాతవార్త:

రుద్రంపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ప్రత్యేక ఉచిత వైద్య శిబిరమును హెడ్మాస్టర్ బాలాజీ ఏరియా జీఎం శాలెంరాజుతో కలిసి విద్యార్థులు అనారోగ్యం ద్వారా గైర్హాజరవుతున్నారని తమ పాఠశాల నందు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. సానుకూలంగా స్పందించిన జిఎం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి. సుజాతతో మాట్లాడి ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు జిఎం మాట్లాడుతూ... విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వారి యొక్క అనారోగ్య రుగ్మతలను వైద్యులకు చెప్పి వాటి నివారణకు తగిన సూచనలను, సలహాలను వైద్యుల ద్వారా తెలుసుకోవాలని అలాగే వాటికి సంబంధించిన మెడిసిన్ కూడా వైద్యులు అందించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. వైద్యులు విద్యార్థులకు రక్త పరీక్ష (బ్లడ్ టెస్ట్), దృష్టి పరీక్ష , ఫిజికల్ ఎగ్జామినేషన్ (హైట్, వెయిట్, బి.ఎం.ఐ) టెస్టులు నిర్వహించారు. స్కిన్ స్పెషలిస్ట్ తో స్కిన్ టెస్ట్ ను చేశారు. అలాగే వారికి తగు ఆరోగ్యం సూచనలను, సలహాలను సంబంధిత స్పెషలిస్ట్ డాక్టర్లతో తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిజిఎం(పర్సనల్) బి.శివ కేశవరావు, రుద్రంపూర్ డిస్పెన్సరీ మెడికల్ సూపరిడెంట్ ఎం. పరశురాములు, డెమోటాలజిస్ట్ డాక్టర్ శ్రీకాంత్, హెల్త్ ఆఫీసర్ డి.లలిత, సీనియర్ పిఓ మజ్జి మురళి, ఎండి రజాక్, కొత్తగూడెం సింగరేణి నర్సింగ్ స్కూల్ ప్రిన్సిపల్ రేణుక, నర్సింగ్ స్టూడెంట్స్, మెడికల్ సిబ్బంధి మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అల్లిపల్లిలో అవగాహన సదస్సు



**దమ్మపేట, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని అల్లిపల్లి గ్రామంలో ఆలపాటి రామచంద్రప్రసాద్ పామాయిల్ తోటల ఉద్యానశాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో పామాయిల్ అంతర్ పంటలు, ఎరువుల యాజమాన్యం, సబ్సిడీ వివరాలు, చీడపీడల నివారణ గురించి శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి



**అశ్వారావుపేట రూరల్, జనవరి 30 ప్రభాతవార్త**
జాతిపిత మహాత్మగాంధీ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లో గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు మొగళ్ళపు చెన్నకేశవరావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె పాషా, సత్యవరపు బాలగంగాధర్, తగరం రాజేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## టీబీ వ్యాధిపై అవగాహన కార్యక్రమం

**జూలూరుపాడు, జనవరి 30 - ప్రభాతవార్త:**



మండల పరిధిలోని వినోబా నగర్ వెంగన్నపాలెం గ్రామాలలో గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ వెంకటేశ్వర్లు టీబీ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన టీబీ వ్యాధి లక్షణాలను ఒకరి నుండి మరొకరికి టీవీ వ్యాధి వ్యాప్తి చెందే విధానాన్ని వివరించారు టీబీ వ్యాధి సోకిన వారు మందులు వాడే విధానంపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ రామకృష్ణ హెల్త్ సూపర్వైజర్ రత్నకుమార్, టీవీ సూపర్వైజర్ రఫెల్, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి

**జూలూరుపాడు, జనవరి 30 - ప్రభాతవార్త:**
జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని గురువారం స్థానిక కాంగ్రెస్



పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ అహింస మార్గం సత్యాగ్రహ దీక్ష ల ద్వారా భారత స్వాతంత్ర సంగ్రామాన్ని విస్తృత ప్రజా ఆందోళనగా మలచి ప్రపంచానికి సరికొత్త పోరాటాన్ని చూపిన మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని కొనియాడారు కార్యక్రమాలు రామిశెట్టి నాగేశ్వరరావు వేల్పుల నరసింహారావు మోదుగు రామకృష్ణ పోతురాజు నాగరాజు నాగరాజు కొలిపాక వెంకటేశ్వర్లు మాడుగుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పేటలో మహాత్మగాంధీ వర్ధంతి



**అశ్వారావుపేట రూరల్, జనవరి 30 ప్రభాతవార్త**
జాతిపిత మహాత్మ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని మండల కేంద్రం అశ్వారావుపేట ఆర్యవైశ్య సంఘం, వాసవిక్లబ్‌ల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో పట్టణ పరిధిలోని గాంధీబొమ్మ సెంటర్‌లో గాంధీవిగ్రహానికి ఆర్యవైశ్య సంఘం, వాసవిక్లబ్‌ల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సా వ్రతంత్ర్య ఉద్యమంలో మహాత్ముని చేసిన సేవలు మరువలేని వని శాంతియుతమార్గంలో స్వాతంత్ర్య పోరాటం చేశారని అన్నారు. దేశం మొత్తం ఆయన వెనుక నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యమహాసభ జిల్లా మాజీ అధ్యక్షులు శీమకుర్తి వెంకటేశ్వరావు, ముత్తా సుమాకర్, సత్యవరపు బాలగంగాధర్, ఎస్ మోహన్ గంగాధర్, దేవరాజ్, సుబ్బారావు, లోక్‌నాథ్ గుప్త, సత్యవరపు సంపూర్ణ, యుఎస్ ప్రకాషరావు తదితరులు పాల్గొన్నారు.

## పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



**అశ్వారావుపేట రూరల్, జనవరి 30 ప్రభాతవార్త**
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నేటికి 420 రోజులు పూర్తయిందని ఇచ్చిన 420హామీల అమలులో మాత్రం ప్రభుత్వం పూర్తిగా విపలమైందని బిఆర్‌ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఈమేరకు గురువారం రాష్ట్ర కమిటి పిలుపు మేరకు పథకాల అమలులో రాష్ట్రముఖ్యమంత్రికి మంచి బుద్ధి ఇవ్వాలని కోరుతూ గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఉంచారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతు రుణమాఫీ అని చెప్పి కేవలం 40శాతం రైతులకే మాఫీచేశారన్నారు. రైతుబంధు పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి రైతులను నట్టేట ముంచారన్నారు. రైతుభరోసా పేరుతో పదే పదే దరఖాస్తులు తీసుకుంటూ కాలయాపన చేస్తూ జనవరి 26న రైతుల ఖాతాల్లో టింగ్ టింగ్ మని పడతాయని చెప్పి ఇప్పుడు మాటమార్చారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతుభరోసా, రూ.4వేల పింఛన్, ఏడాదికి 2లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, విద్యార్థినిలకు స్కూటీలు, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుఎస్ ప్రకాషరావు, వెంకన్నబాబు, జల్లిపల్లి శ్రీరామమూర్తి, సత్యవరపు సంపూర్ణ, వగ్గెల పూజ, మందపాటి మోహన్‌రెడ్డి, శీమకుర్తి వెంకటేశ్వరావు, బజారయ్య, వెంకటేశ్వరావు, రమేష్, రఘురాం, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె



**దమ్మపేట, జనవరి 30 ప్రభాతవార్త:**
అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ గురువారం దమ్మపేట మండలంలో పర్యటించారు. ముందుగా మండలంలోని గండుగులపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే జారె పలువురి వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించి వారి సమస్యలను తెలుసుకొన్నారు. అనంతరం మండల కేంద్రం దమ్మపేటలో జరుగుతున్న సెంట్రల్ లైటింగ్ పనులను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అక్కడ నుండి చిన్నగొల్లగూడెంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన చిన్ని వెంకటేశ్వరరావు యొక్క దశదిన కార్యక్రమం జరగ్గా ఆ కార్యక్రమంలో పాల్గొన్న జారె వెంకటేశ్వరావు చిత్రపటానికి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ముచ్చర్ల రామాలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు



**కామేపల్లి, జనవరి 30 ప్రభాతవార్త:**
కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలోని రామాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మికతను ప్రతి ఒక్కరు అలవర్చుకొని ఉన్నతంగా జీవించాలని వేద పండితులు సూచించారు. సాంప్రదాయబద్దంగా, భక్తిశ్రద్దలతో నిర్వహించిన భజన, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ఖమ్మం టీటీడీ కో ఆర్డినేటర్ రామకృష్ణారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పెద్దలను కలిసిన కాంగ్రెస్ నాయకుల బృందం



**కామేపల్లి, జనవరి 30 ప్రభాతవార్త:**
హైదరాబాద్ గాంధీ భవన్‌లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, బంజరా హిల్స్ మినిష్టర్స్ కాలనీలో రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డితో పాటు ఇల్లందు నియోజకవర్గం పరిధిలోని మండలాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పూలబోకే అందించి శాలువాలతో



సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నియోజకవర్గంలోని అన్ని గ్రామ పంచాయితీలలో త్వరలో జరగనున్న స్దానిక ఎన్నికలకు సంసిద్దులు కావాలని, కష్టపడి పనిచేయాలని, గత ఎమ్మెల్యే, ఎంపీ ఎలక్షన్‌లలో ఏ విధంగా కష్టపడి పని చేశారో... ఆ విధంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు టౌన్ అధ్యక్షులు దొడ్డ డానియల్, ఇల్లందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులిసైదులు, గార్ల మండల పార్టీ అధ్యక్షులు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా పథకంకు ధరఖాస్తు చేసుకొనుటకు నేడే చివరి తేదీ

**కామేపల్లి,జనవరి 30 ప్రభాతవార్త:**
రైతు భరోసా పథకం (వ్యవసాయ పెట్టుబడి సహాయ పథకం.. యాసంగి 2024-25)కు ధరఖాస్తు చేసుకొనుటకు శుక్రవారం చివరిరోజు అని కామేపల్లి మండల వ్యవసాయాధికారి బి.తారాదేవి గురువారం తెలిపారు.1 జనవరి 2025వరకు కొత్తగా వచ్చిన పట్టాదారు పాస్ పుస్తకం గల రైతులు ధరఖాస్తు చేసుకొనుటకు అర్హులన్నారు.అర్హులైన రైతులు ధరఖాస్తు ఫారంకు పట్టాదారు పాస్ పుస్తకం లేక డిజిటల్ సంతకం అయిన జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ సేవింగ్ ఖాతా జిరాక్స్ జతపరచి పూర్తిగా నింపబడిన ధరఖాస్తు ఫారంను మీ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణాధికారులకు సమర్పించాలని కోరారు.1 జనవరి 2025 నాటికి భూభారతి (ధరణి) పోర్టల్‌లో డిజిటల్ సంతకమైన రైతులు కూడా అర్హులే అన్నారు.గతంలో రైతుబంధు పొందిన రైతులు మళ్ళీ ధరఖాస్తు చేయవలసిన అవసరం లేదన్నారు.

## టీఎన్జీవో స్టాండింగ్ కౌన్సిల్ సమావేశం



***కొత్తగూడెం టౌన్, జనవరి 30 - ప్రభాతవార్త:*** స్థానిక కొత్తగూడెం క్లబ్‌లో టీఎన్‌జీవో ఆధ్వర్యంలో భద్రాద్రి జిల్లా స్టాండింగ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఉద్యోగుల జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, జేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి మారం



హగదీశ్వర్ మాట్లాడుతూ... భద్రాద్రి జిల్లా అయినప్పటికీ ఇరిగేషన్ శాఖలో ఏజెన్సీ అలావెన్స్ నిలిపి వేసినట్లు, వెంటనే పునరుద్దరణ చేయాలని కోరినారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉన్నందున కోడ్ అనంతరం గౌరవ ముఖ్య మంత్రితో సమావేశం అవుతున్నట్లు, సమస్యలు పరిస్కారం కాకపోతే జేఏసీ ఆధ్వర్యంలో కార్యాచరణ ప్రారంభిస్థామని తెలిపారు. ఈ సమావేశంలో జేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ... ప్రస్తుతం అన్నిశాఖలలో ఉన్న ఖాళీలను డీపీసీ ద్వారా ప్రమోషన్ కల్పించాలని, ఉద్యోగుల సమస్యలకు ప్రభుత్వం పరిస్కారం చూపని యెడల జేఏసీ పక్షాన రాజీలేని పోరాటం చేస్తామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శి అమరానేని రామారావు, సాయి భార్గవ చైతన్య, టీఎన్‌జీవో రాష్ట్ర సహా అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, జేఏసీ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, జేఏసీ జిల్లా అధ్యక్షులు వెంకట పుల్లయ్య, కార్యదర్శి మహేష్, ట్రెసా జిల్లా కార్యదర్శి పుల్లయ్య, ఎంపీవో రాష్ట్ర అధ్యక్షులు శేషంజన్, ఖమ్మం జిల్లా టీఎన్‌జీవో అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస్, కార్యదర్శి బుల్లెట్ శ్రీనివాస్, ఖమ్మం జిల్లా టీజీవో అధ్యక్షులు, కార్యదర్శి కష్టాల సత్యనారాయణ, వేలాద్రి, 4 వ తరగతి ఉద్యోగ అధ్యక్షులు పాషా, డ్రైవర్ సంఘం అధ్యక్షులు వనమా శ్రీనివాస్, టీఎన్‌జీవో సభ్యులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సేవలు మరింతగా విస్తృతపరచాలి - సీనియర్ లయన్, కొత్తగూడెం క్లబ్ కార్యదర్శి కోనేరు పూర్ణచందర్రావు



***కొత్తగూడెం టౌన్, జనవరి 30 - ప్రభాతవార్త:*** లయన్స్ క్లబ్ సేవలు మరింతగా విస్త్రతపర్చాలని సీనియర్ లయన్, కొత్తగూడెం క్లబ్ కార్యదర్శి కోనేరు పూర్ణచందర్‌రావు అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం జనరల్ బాడీ సమావేశం గురువారం కొత్తగూడెం క్లబ్ లో క్లబ్ అధ్యక్షుడు షేక్ దస్తగిరి అధ్యక్షతన జరిగింది.లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం జనరల్ బాడీ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ... రానున్న రోజుల్లో లయన్స్ క్లబ్ సేవలు విసతృపరచాలని ముఖ్యంగా లయన్స క్లబ్ ఆఫ్ కొత్తగూడెం సభ్యులు తీర్మానం చేసుకున్నారు.అనంతరం నూతనంగా కొత్తగూడెం క్లబ్ కార్యదర్శిగా ఎన్నికైన లయన్ కోనేరు పూర్ణచంద్రరావుని లయన్స క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు షేక్ దస్తగిరి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం సమస్త సభ్యులు మాట్లాడుతూ... గతంలో లాగానే కొత్తగూడెం క్లబ్లో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలని ముఖ్యంగా విద్యార్థులకు ఉపయోగపడే విధంగా కవిత పోటీలు ,రచనలు, బాలోత్సవ్ కార్యక్రమాన్ని తిరిగి నిర్వహించాలన్నారు.ఈ సమావేశంలో జోన్ చైర్మన్ మన్నెం జవహర్ రెడ్డి , యం వి చౌదరి, కార్యదర్శి లగడపాటి రమేష్, కోశాధికారి చెరుకు శ్రీనివాస్, పల్లపోతు వాసు, మొరిశెట్టి మొహన్ రావు , ఆముదాల వేంకట నర్సయ్య, కలవల చంద్రశేఖర్, కూర శ్రీధర్ , కోనేరు నాగేశ్వరరావు , శ్రీధర్ రావు , దామోదర దాస్ , బిక్కులాల్ తదితరులు పాల్గొన్నారు

## మొక్కలు నాటి మహాత్ముడికి నివాళులు



***కొత్తగూడెం టౌన్, జనవరి 30 - ప్రభాతవార్త:*** చుంచుపల్లి మండలం హౌసింగ్ బోర్డ్ కాలనీ కు చెందిన మూడు జయరాం నాయక్ తనయుడు విశ్వామిత్ర చౌహాన్ వాక్ ఫర్ ట్రీస్ అనే కాన్సెప్ట్‌తో గత రెండు సంవత్సరాలుగా ప్రతిరోజు క్రమం తప్పకుండా తన సొంత ఖర్చులతో మొక్కలను కొనుగోలు చేసి నాటుతున్నారు. ఇప్పటికే విశ్వామిత్ర చౌహాన్ జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రముఖులతో అధికారులతో మొక్కలను నాటించి వారితో ప్రతి ఒక్కరు మొక్కలు నాటే విధంగా కృషి చేయాలని సందేశాలను అందిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నాడు. అందులో భాగంగా మహాత్ముని వర్ధంతి సందర్భంగా కొత్తగూడెం టాస్క్ ఫోర్స్ కార్యాలయ ఆవరణంలో సిఐ రమాకాంత్‌తో కలిసి మహాత్ముని స్మరిస్తూ ఎర్రచందనం మొక్కలను నాటి ఘనమైన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గాంధీ సిద్ధాంతాలను ప్రతి ఒక్కరు అనుసరించాలని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ప్రముఖుల వర్ధంతి జయంతిల సందర్భంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటిన వారిలో ఎస్సై ప్రవీణ్, సిబ్బంది పాల్గొన్నారు.

---

## మహా కుంభమేళాలో మండల వాసులు



***జూలూరుపాడు, జనవరి 30 - ప్రభాతవార్త:*** జూలూరుపాడు ప్రభాతవార్త: ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయోగ రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళా కార్యక్రమానికి మండలవాసులు తరలి వెళ్లారు జూలూరుపాడుకు చెందిన పలువురు భక్తులు బుధ గురువారాలలో ప్రయోగ రాజ్ ఘాట్లో కుంభమేళ కార్యక్రమంలో పాల్గొని కుంభ స్నానాన్ని ఆచరించారు 144 సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహా కుంభమేళా ఫిబ్రవరి 26వ తారీకు వరకు జరగనుంది ఎంతో పవిత్రమైనదిగా భావించే కుంభమేళా కార్యక్రమానికి మండలం నుండి భక్తులు తరలి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు కుంభమేళా లో పాల్గొన్న వారిలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పెండ్యాల ప్రసాదరావు విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు తిప్పర్తి శివ మంగమూడి నాగేశ్వరరావు పెండ్యాల శాంతా రామ్ మిట్టపల్లి నవీన్ కుమార్ శేషయ్య అనమళ్ళ అశోక్ బీజేపీ నాయకులు చిలుకూరి రమేష్ మాదినేని సతీష్ కుమార్ ఎల్లంకి నరేష్ తదితరులు ఉన్నారు.

## ఘన నివాళి

*అశ్వాపురం, ప్రభాతవార్త, జనవరి 30.*



మండలపరిధిలోని మొండికుంట గ్రామం లో కామ్రేడ్ కొల్లు శ్రీనివాస్ రెడ్డి విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించిన సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య. ఈ సందర్భంగా అయోధ్య మాట్లాడుతూ దోపిడీ రహిత సమాజ నిర్మాణమే అమరజీవి కామ్రేడ్ కొల్లు శ్రీనివాసరెడ్డి లక్ష్యం అని అన్నారు. అనంతరం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్ అధ్యక్షతన జరిగిన 10వ వర్ధంతి సభలో ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు బలమైన ప్రజా పోరాటాలకు నిలువుటద్దం నిర్మించి, అనతి కాలంలో మృత్యువడి చేరారు అని శ్రీనివాస్ రెడ్డి ఆశయ సాధనలో కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా నాయకులు మున్నా లక్ష్మి కుమారి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, సీనియర్ నాయకుడు కందాల వెంకటరెడ్డి సిపిఐ మండల సహాయ కార్యదర్శిలు కొండపర్తి ప్రసాద్, దంతాల జగదీష్, ఈనపల్లి పవన్ సాయి, అక్కినపల్లి నాగేంద్రబాబు, దండి నాగేష్, మొండికుంట బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సర్వ కృష్ణ, వీపురి శ్రీను, కుటుంబ సభ్యులు కొల్లు లింగారెడ్డి కొల్లు ఆశ, కొల్లు చంద్రశేఖర్ రెడ్డి వికాస్ రెడ్డి, కందాల సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలు

*అశ్వాపురం, ప్రభాతవార్త, జనవరి 30.*



బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కే టి రామారావు పిలుపు మేరకు భద్రాద్రి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశానుసారం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కోరుతూ జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి హామీల అమలు వినతి పత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కోడి అమరేందర్ మాట్లాడుతూ మొదటిసారిగా శాంతియుతంగా జాతిపిత బాటలోనే ప్రభుత్వానికి ఎన్నికల హామీలు అమలు చేయాలని మెమోరాండం ఇవ్వటం జరుగుతుందని, ఇప్పటికైనా ఈ ప్రభుత్వం చిత్త శుద్ధితో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని లేని పక్షంలో ప్రజలపక్షన ప్రభుత్వాన్ని ప్రజా క్షేత్రంలో నిలదీస్తామని ప్రభుత్వాన్నీ హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, సీనియర్ నాయకులు ఈదరా సత్యనారాయణ, కందుల కృష్ణార్జునరావు, వెన్న అశోక్ కుమార్, సూది రెడ్డి గోపిరెడ్డి, నేలపట్ల సత్యనారాయణ రెడ్డి, నక్కన బోయిన పాపారావు, మంచు రామ్మూర్తి, ముత్యాల నరసింహారావు, వెంకటేశ్వర్లు, శ్రీను, నజీర్ సోను, లోహిత్ యాదవ్, కాలవ శాంసన్, మేకల భాస్కర్, తదితరు నాయకులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే పాయం

*పినపాక ప్రభాత వార్త, జనవరి 30.*

ఎన్నికల సంఘం ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికల నియమావాలిని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తప్పకుండా పాటించాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలో గురువారం పర్యటించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఐలాపురం గ్రామంలో జరిగిన శుభకార్యంలో పాల్గొన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి పార్టీ కార్యకర్త అధికారులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వేతనాలు అందడం లేదని వినతి పత్రం

*పినపాక ప్రభాద వార్త, జనవరి 30.*



మండల పరిధిలో క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహిస్తున్న ఉపాధి హామీ సిబ్బంది సంబందించిన గత మూడు నెలలుగా జీతాలు అందకపోవడంతో ఎంపీడీఓ కార్యాలయంలో నిరసన తెలుపుతూ ఎంపీడీఓ రామకృష్ణ కి పెండింగ్ వేతనాలు ప్రభుత్వం చెల్లించాలని వినతి పత్రాన్ని అందజేశారు. తమ వేతనాల సమస్య ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎంపీడీవోను కోరినట్లు ఏపీవో వీరభద్ర స్వామి తెలిపారు. ఏపీవో మాట్లాడుతూ రెండు, మూడు నెలలుగా జీతాలు లేకపోవడంతో అప్పులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న జీతాలతోపాటు ఇకపై ప్రతి నెలా సమయానికి జీతాలు అందజేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో టీఏ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## యావత్ ప్రపంచానికి స్ఫూర్తి ప్రదాత జాతిపిత

*కరకగూడెం, ప్రభాత వార్త:*



మండల కేంద్రంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ స్మారకట్రస్ట్ కరకగూడెం మేనేజర్ నాగ బండి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జాతి పిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ . సందర్భంగా వారు మాట్లాడుతూ, అహింసా అనే ఆయుధంతో ఆంగ్లేయులను తరిమికొట్టిన సమరయోధుడు యావత్ ప్రపంచానికి స్ఫూర్తి ప్రదాత జాతిపిత మహాత్మా గాంధీ అని , ఆయన చూపిన శాంతియుత మార్గం ద్వారానే ఏదైనా సాధించవచ్చని నిరూపించిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీజీ అని కొనియాడారు. భారత స్వాతంత్ర్య పోరాటాన్ని, గాంధీజీని విడదీసి చూడలేం, అలాంటి మహాత్ముడి జీవితం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, విద్యార్థులు, గ్రామస్తులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు

### తాసిల్దార్ అద్దంకి నరేష్.

*పినపాక ప్రభాత వార్త, జనవరి 30.*

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఎవ్వరైనా ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించినట్లాయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా వారు మండల పరిషత్ కార్యాలయంలో సెక్రెటరీలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో తాసిల్దార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎటువంటి ఘర్షణ వాతావరణం లేకుండా చూడాలని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మర్చి 3 న కౌంటింగ్ అయిన తరువాత సైతం గ్రామాల్లో ఎటువంటి సమావేశాలు, సభలు, ర్యాలీలు ఏర్పాటు చేయరాదన్నారు. అలా ఏర్పాటు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులకు ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిఓ వెంకటేశ్వరరావు, ఆర్ఐ రమేష్, సెక్రటరీలు పాల్గొన్నారు.

## డిప్యూటి తహసీల్దార్ బాధ్యతలు చేపట్టిన కాంతయ్య

*కరకగూడెం, ప్రభాత వార్త:*



మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం డిప్యూటి తహసీల్దార్ నూతన బాధ్యతలను వట్టం కాంతయ్య చేపట్టారు. కాంతయ్య అశ్వాపురం మండల తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ విధులు నిర్వహిస్తు ప్రమోషన్పై కరకగూడెం మండల డిప్యూటి తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల ప్రజలకునిత్యం అందుబాటులో ఉంటు వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. నూతన బాధ్యతలు చేపట్టిన డిప్యూటి తహసీల్దార్ కాంతయ్యకు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## బాలుడికి చేయూత

*బూర్గంపహాడ్ ,జనవరి 30,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని ముసలమడుగు గ్రామంలో అనారోగ్యంతో ఉన్న పిల్లి సాయి కృష్ణ అనే బాలుడికి చేయూత ట్రస్టు ఆర్థిక సహాయం అందించి అండగా నిలబడ్డది. నిరుపేద కుటుంబమైన సాయి కృష్ణ తండ్రి ఆటో నాగరాజు డ్రైవర్, తల్లి నాగశ్రీ కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తరుణంలో ఒక్కసారిగా ఉప్పెనలాగా ఆ కుటుంబంలో ఉన్న బాలుడు సాయి కృష్ణ కి గుండె జబ్బు రావడంతో సర్జరీ చేయాలి అందుకుగాను సుమారు 10 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలపడంతో చేతిలో చిల్లి గవ్వలేక దిక్కు తోసని పరిస్థితుల్లో ఆరోగ్యశ్రీ నమ్ముకోవడంతో ఆరు లక్షలు ఆరోగ్యశ్రీకి మరో నాలుగు లక్షలు అదనంగా ఖర్చు కావడంతో ప్రతి రూపాయిని బయట వడ్డీకి తెచ్చి కొడుకుని బ్రతికించుకోవాలని తాపత్రంతో ఆ తల్లిదండ్రులు గుండె ఆపరేషన్ చేయించారు. ఆపరేషన్ అనంతరం అప్పుడప్పుడు గుండె పరీక్షలు చేయించడానికి వెళ్లడానికి చిల్లి గవ్వలేక దాతల కోసం ఎదురు చూస్తున్న తరుణంలో మొరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన చేయూత ట్రస్ట్ వారికి సమాచారం అందడంతో వెంటనే స్పందించిన ట్రస్ట్ వారు గురువారం ముసలమడుగులోని వారి నివాసానికి వెళ్లి సుమారు 5,000 రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఆపదలో ఉండి ఆదుకున్న చేయూత ట్రస్ట్ వారిని కుటుంబ సభ్యులతో పాటు పలువురు అభినందిస్తారు. ఈ సందర్భంగా చేయూత ట్రస్టు చైర్మన్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ ట్రస్టు కేవలం విద్య వైద్య అనే రెండు రంగాలను ఎంచుకొని నిరుపేద కుటుంబాలకి ఆర్థిక సాయం అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తుంది అన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టి నిరుపేదలకు అండగా నిలబడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కే.నాగిరెడ్డి, గౌరవ అధ్యక్షులు కే వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి జక్కిరెడ్డి మల్లారెడ్డి, కోశాధికారి పుట్టినరోజు, సహాయ కోశాధికారి గాది నర్సిరెడ్డి, సభ్యులు కామిరెడ్డి వెంకటరెడ్డి, తమ్మినేని శ్రీనివాసరావు, బెజ్జం వెంకట్రామిరెడ్డి, కామిరెడ్డి వెంకట నాగిరెడ్డి, కైపు చిన్ననాగిరెడ్డి, సెనగ మల్లేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు

## గాంధీజీ విగ్రహానికి వినతి పత్రం అందజేత

*కరకగూడెం, ప్రభాత వార్త:*

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు గురువారం జిల్లా లోని గాంధీ విగ్రహాలకు వినతి పత్రాలు అందజేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదేశానుసారం మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రావుల సోమయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి గురువారంతో 420 రోజులు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు పూర్తి చేయనందుకు నిరసనగా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

